Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 122 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 09-05-2025 పేజీలు :12 వెల : 2/-



## మా సహనాన్ని అలుసుగా తీసుకోవద్దు

- మా ఓపిక నశిస్తే పాక్‌కు తీవ్ర పరిణామాలు
- మన సేనలది గురి తప్పని పంజా నేషనల్
- క్వాలిటీ క్లాంక్లేవ్‌లో రక్షణశాఖ మంత్రి
- రాజ్‌నాథ్ సింగ్ ఆపరేషన్ సిందూర్
- ఆగలేదు ఇప్పటికే 100మంది టెర్రరిస్టులు
- హతం పాకిస్తాన్ దాడులకు పాల్పడితే
- సమర్ధంగా తిప్పికొడతాం అఖిలపక్షం
- సమావేశంలో ప్రకటించిన మోడీ ప్రభుత్వం
- త్రివిధ దళాలకు అభినందనలు

**న్యూఢిల్లీ :** భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక సందేశం పంపారు. భారత్ పై పార్ క్షిపణి, డ్రోన్ దాడులకు యత్నించడం, వా టిని సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టిన తరుణంలో గురువారంనాడు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని పరీక్షించొద్దని, అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సన్నద్ధం కావాలని హితవుపలికారు. నేషనల్ క్వాలిటీ కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ భారత్ ఎప్పుడూ సంయమనంతోనే

మిగతా 2లో

# యుద్ధ ఘోష..

భారతదేశంలోని అనేక ప్రదేశాలలో పాకిస్తాన్ పెద్ద దాడి చేయడానికి ప్రయత్నించింది. అయితే, భారత సైన్యం దానిని సకాలంలో తిప్పికొట్టింది. జమ్మూలోని విమానాశ్రయం, రైల్వే స్టేషన్‌తో పాటు, రాజస్థాన్‌లోని పఠాన్‌కోట్, జైసల్మేర్‌లలో పాకిస్తాన్ తన దుష్ట కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రయత్నించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ డ్రోన్స్, మిస్సైల్స్‌తో భారత్ పై దాడులకు దిగుతోంది. జమ్ము విమానాశ్రయం లక్ష్యంగా పాక్ డ్రోన్ దాడులకు తెగపడుతోంది. దీంతో వెంటనే అప్రమత్తమైన భారత సైన్యం పాక దాడులను తిప్పికొడుతోంది. ఇప్పటికే మూడు పాక్ డ్రోన్లను కూల్చివేసినట్లు తెలుస్తోంది. పాక్ దాడులకు పాల్పడుతుండటంతో జమ్మూకశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, హరియాణాలో హైఅలర్ట్ ప్రకటించారు. జమ్ములో సైరన్ మోగించి ప్రజలను అప్రమత్తం చేశారు.



మరోవైపు సరిహద్దు ప్రాంతాల్లో పాక్ సైన్యం విచక్షణారహితంగా కాల్పులు జరుపుతోంది. యుద్ధవాతారవణం నెలకొనడంతో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధికారులతో అత్యవసర భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీడీఎస్, త్రివిధ దళాధిపతులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ పాల్గొన్నారు. పాక్ దాడులకు పాల్పడుతుండటంతో ముంద జాగ్రత్తగా ఢిల్లీ-పంజాబ్ మ్యాచ్ ను రద్దు చేశారు. అయితే, పాకిస్తాన్ చర్యకు ప్రతిస్పందనగా, పాకిస్తాన్‌కు చెందిన 3 ఫైటర్ జెట్లను బారత్ కూల్చివేసింది. సహా మొత్తం 5 విమానాలు ఉన్నాయి.అంతకుముందు, పాకిస్తాన్ భారతదేశంలోని అనేక ప్రదేశాలపై దాడి చేయడానికి ప్రయత్నించింది. అయితే, భారతదేశం400 రక్షణ వ్యవస్థ దాని దుష్ట ఉద్దేశాలను భగ్నం చేసింది. పాకిస్తాన్ కు చెందిన యుద్ధ విమానాలతో పాటు 8 క్షిపణులు, 16 డ్రోన్లను భారత్ ధ్వంసం చేసినట్లు సమాచారం. అంతకుముందు, 15 భారతీయ నగరాలను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నం విఫలమైన కొన్ని గంటల తర్వాత పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్‌లోని అనేక ప్రాంతాలపై దాడి చేసింది. రాత్రి 9 గంటలకు కొద్దిసేపటి ముందు, జమ్మూలో పెద్ద పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. అప్పుడు, సైరన్లు మోగడం ప్రారంభించాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ కాలంలోని అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పరిస్థితి మరింత దిగజారడంతో,

మిగతా 2లో

- మిస్సైల్స్‌తో పాక్ ఎటాక్.. తిప్పికొడుతున్న భారత సైన్యం
- రెచ్చిపోయి చిత్తు అయిన పాకిస్థాన్..
- భారత్ దాడిలో 8 క్షిపణులు, 16 డ్రోన్లు ధ్వంసం!
- జమ్మూపై పాక్ క్షిపణి, డ్రోన్ల దాడి... సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత
- 15 భారత నగరాలపై పాక్ దాడి విఫలమైన కొద్ది గంటల్లోనే జమ్మూ కశ్మీర్‌పై దాడి
- జమ్మూలో భారీ పేలుళ్లుబీ క్షిపణులు, డ్రోన్లతో దాడి జరిగినట్లు అనుమానంబీ విద్యుత్ సరఫరా నిలిపివేత
- సాంబా, పూంచ్ తదితర సరిహద్దు సెక్టార్లలో పాక్ నుంచి తీవ్రస్థాయిలో షెల్లింగ్
- భారత వాయు రక్షణ వ్యవస్థలు పాక్ క్షిపణులు, డ్రోన్లను అడ్డగించినట్లు స్థానికుల కథనం
- పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం పెరిగిన ఉద్రిక్తతలు

## ఆరు నెలలు మావోల కాల్పుల విరమణ



2

- శాంతి చర్చలకు అన్ని పార్టీలు మద్దతిచ్చాయి మావోయిస్టుల సంచలన లేఖ కర్రెగుట్టల్లో పేలిన మందుపాతర ముగ్గురు
- గ్రేహౌండ్స్ పోలీసుల మృతి తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్ ఎనిమిది మంది మృతి మృతుల్లో కేంద్ర కమిటీ
- సభ్యుడు ఉల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న

## పునర్విభజన చట్టంలో అమరావతి పేరు.. చంద్రబాబు కేబినెట్ ఆమోదం



**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా రాజధాని అమరావతిగా తీర్మానం చేసింది కేబినెట్. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయించింది. ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై ఆమోదం తెలిపింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ

మిగతా 2లో



## హైదరాబాద్‌కు చేరుకున్న 109 దేశాల పోటీదారులు

72వ మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా ప్రపంచ నలుమూలల నుంచి ఇప్పటికే 109 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారు. మరికొంత మంది ప్రతినిధులు వివిధ దేశాల నుంచి మరో రెండు రోజుల్లో వస్తారని మిస్ వరల్డ్ నిర్వాహకులు తెలిపారు. వీరికి తోడు 28 మంది మిస్‌వరల్డ్ సంస్థ నుంచి నిర్వహణ ప్రతినిధులు, 17 మంది సహాయకులు వచ్చారు. భారతదేశానికి

మిగతా 2లో

## ఎల్జీ సంస్థ ఏర్పాటుకు నారా లోకేష్ భూమి పూజ




2లో



## త్రివిధ దళాలతో ప్రధాని భేటీ.. మరోసారి హై లెవెల్ మీటింగ్!

భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో ప్రధాని మోదీ మరోసారి రక్షణ మంత్రిత్వ శాఖతో హైలెవెల్ మీటింగ్ నిర్వహించారు. పాకిస్థాన్ నుంచి భారీ స్థాయిలో దాడులు జరిగినట్లు సమాచారం అందడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ ఘటనకు సంబంధించిన కీలక వివరాలను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివరించారు. ఈ సమాచారం అందిన వెంటనే, ప్రధానమంత్రి మోదీ తాజా పరిణామాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, పరిస్థితిని

మిగతా 2లో

## 'ఆపరేషన్ సిందూర్' వారికి సమాధానం

- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, సైన్యానికి సంఘీభావంగా ర్యాలీ
- సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు భారీ ర్యాలీ
- వీర జవాన్లకు 140 కోట్ల మంది భారతీయులు అండగా ఉంటారన్న సీఎం
- ఉగ్రవాద నిర్మూలనకు పూర్తి మద్దతు : సీఎం రేవంత్!




2లో

# యుద్ధం షురూ..

నగరంలోని అనేక ప్రాంతాల్లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోయాయి. దీంతో స్థానికులు తమ స్నేహితులు, బంధువులను సంప్రదించడానికి ప్రయత్నించారు. జమ్మూ కాశ్మీర్ సరిహద్దు ప్రాంతాలలో ఎక్కువ భాగం ఇప్పుడు అంధకారంలో ఉన్నాయి. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్, గురుదాస్‌పూర్‌లలో పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న మరొక రాష్ట్రమైన రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా బ్లాక్‌అవుట్ ప్రకటించారు.

జమ్మూ లక్ష్యంగా పాకిస్తాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడికి ప్రయత్నించిందని భారత రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే, ఎలాంటి నష్టం జరగలేదని 'ఎక్స్' వేదికగా తెలిపింది. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతి దాడులు జరుగుతున్నాయి. ఉరి సెక్టార్‌లో జనావాసాలు లక్ష్యంగా పాక్ దాడులు పాల్పడుతుండగా.. భారత్ కౌంటర్ అటాక్ ఇస్తోంది.

జమ్మూకశ్మీర్‌లోని ఉరి సెక్టార్‌లో జనావాసాలు లక్ష్యంగా పాక్ దాడులు పాల్పడుతోంది. యూరీలో యుద్ధ వాతావరణం నెలకొంది. బాంబుల మోతలతో యూరీ ప్రాంతం దద్దరిల్లుతోంది. యూరీలో కాల్పులకు తెగబడుతుఉన్న పాకిస్తాన్‌ను భారత సైన్యం తిప్పికొడుతోంది. కాల్పులతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బంకర్లలోకి పరుగులు పెడుతున్నారు. ప్రజలు బయటకు రావొద్దని అధికారులు హెచ్చరించారు.

%ఢిల్లీలోని ప్రధాన ప్రాంతలతో పాటు ముఖ్యమైన సంస్థల దగ్గర ఢిల్లీ పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ముఖ్యంగా ఢిల్లీలోని ప్రధాన ప్రదేశాలైన ఇండియా గేట్, కుతుబ్ మినార్, ఎర్రకోట దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశారు. దీనితో పాటు, ఢిల్లీ పోలీసులు ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు, దౌత్యకార్యాలయ దగ్గర కూడా భద్రతను పెంచారు.ఎనిమిది క్షిపణులతో పాకిస్థాన్ సైన్యం దాడులకు తెగబడింది. దాడులకు దిగిన 8 పాక్ క్షిపణులను కూల్చినట్లు రక్షణవర్గాల వెల్లడించాయి. పాకిస్థాన్ దాడులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది.జమ్మూకశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న కీలక సైనిక స్థావరాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసేందుకు యత్నించగా, భారత భద్రతా దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని భారత రక్షణ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గానీ సంభవించలేదని స్పష్టం చేసింది.జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లలోని సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులకు యత్నించినట్లు రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. శత్రువుల నుంచి ముప్పును పసిగట్టిన వెంటనే, భారత సైన్యం నిర్దేశిత కార్యాచరణ నిబంధనలకు అనుగుణంగా ప్రతిస్పందించిందని, కైనెటిక్ (భౌతిక) మరియు నాన్-కైనెటిక్ (అభౌతిక) సామర్థ్యాలను ఉపయోగించి ఈ ముప్పులను తక్షణమే నిర్వీర్యం చేసినట్లు అధికారులు వివరించారు.భద్రతా దళాల సత్వర ప్రతిచర్య వల్ల ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లలేదని, సైనిక ఆస్తులకు కూడా ఎటువంటి నష్టం కలగలేదని రక్షణ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి, ప్రజల భద్రతను నిర్ధారించడానికి భారతదేశం ఎల్లప్పుడూ పూర్తిగా సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. సరిహద్దుల్లో ఎలాంటి దుందుడుకు చర్యలనైనా ఎదుర్కొనేందుకు భారత సైన్యం సర్వసన్నద్ధంగా ఉందని ఈ ఘటన మరోసారి నిరూపించిందని రక్షణ వర్గాలు వ్యాఖ్యానించాయి.అంతర్జాతీయ సరిహద్దుల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు, అనుమానాస్పద కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు రక్షణ శాఖ తన ప్రకటన ద్వారా తెలియజేసింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేసింది.

పాక్ ప్రయోగించిన ఎనిమిది మిసైల్స్‌ను భారత సైన్యం వీరోచితంగా కూల్చేసింది. పాక్ దాడుల్లో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదు. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామని రక్షణశాఖ వెల్లడించింది. మరోవైపు పాక్ దాడులతో కౌంటర్ అటాక్ స్టార్ట్ చేసింది భారత్. పాకిస్తాన్‌లో లాహోర్, సియోల్‌కోట్‌తో పాటు ఇస్లామాబాద్, బహల్‌వాల్‌పూర్‌లోనూ దాడులు చేసింది.ం పాకిస్తాన్‌లోని లాహోర్, ముల్తాన్, సర్గోధా, ఫైసలాబాద్‌లలో వైమానిక రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసింది. అంతకుముందు, పాకిస్తాన్ భారతదేశంలోని అనేక ప్రదేశాలపై దాడులు చేయడానికి ప్రయత్నించింది. వాటిని భారతదేశ వైమానిక రక్షణ వ్యవస్థలు విఫలం చేశాయి. గురువారం రాత్రి పాకిస్తాన్ డ్రోన్లు, క్షిపణులతో భారతదేశ పశ్చిమ సరిహద్దుల్లోని వివిధ ప్రదేశాలను అటాక్ చేయడానికి ప్రయత్నించింది. కానీ అది విజయవంతం కాలేదని భారత సైనిక అధికారులు తెలిపారు.జమ్మూ, పఠాన్‌కోట్ , ఉధంపూర్‌లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడానికి పాకిస్తాన్ ప్రయత్నించిందని అధికారులు తెలిపారు. పాకిస్తాన్ డ్రోన్‌లను భారత సాయుధ దళాలు సమర్థవంతంగా నేలమట్టం చేశాయని.. వివరించారు.

బుధవారం రాత్రి కూడా అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూధియానా, అదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తర్‌లై, భుజ్‌లను లక్ష్యంగా చేసుకుని పాక్ సైన్యం దాడికి పాల్పడిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే భారత్ పాక్ కుటిల యత్నాలకు చెక్ పెట్టింది.మంగళవారం రాత్రి భారత సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె), పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు చేసిన తర్వాత పాకిస్తాన్ కౌంటర్ అటాక్ ప్రయత్నాలు చేసింది. కానీ భారత్ దాయాది దేశాన్ని నిలువరించింది.పాకిస్తాన్ ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూధియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తరలై, భుజ్ ప్రాంతాల్లో సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోని డ్రోన్లు, క్షిపణులను ప్రయత్నించింది" అని మంత్రిత్వ శాఖ తెలిపింది. "వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ (మానవరహిత విమాన వ్యవస్థ) గ్రిడ్, వాయు రక్షణ వ్యవస్థలు నేలమట్టం చేశాయని" అని ఒక ప్రకటనలో వెల్లడించింది.భారతదేశంలోని పదిహేను నగరాలపై ఉగ్రవాద దాడులకు పాకిస్థాన్ చేసిన ప్రయత్నం విఫలమైన కొద్ది గంటల వ్యవధిలోనే, జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాలపై పాకిస్థాన్ దాడులకు తెగబడింది. ఈ పరిణామంతో సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ముఖ్యంగా జమ్మూ నగరం క్షిపణులు, డ్రోన్ల దాడితో దద్దరిల్లింది.

శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో జమ్మూ నగరంలో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. అనంతరం అత్యవసర సైరన్లు మోగడంతో పాటు నగరం మొత్తం అంధకారంలోకి వెళ్లిపోయింది. పాకిస్థాన్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లను భారత వాయు రక్షణ వ్యవస్థలు ఆకాశంలోనే అడ్డగించినట్లు, ఆ సమయంలో కాంతి రేఖలు కనిపించాయని స్థానికులు సెల్‌ఫోన్లలో చిత్రీకరించిన వీడియోల ద్వారా తెలుస్తోంది. జమ్మూతో పాటు 300 కిలోమీటర్ల దూరంలోని కుప్వారా, పంజాబ్‌లోని పఠాన్‌కోట్, గురుదాస్‌పూర్ పట్టణాలలో కూడా విద్యుత్ సరఫరా నిలిపివేసి, బ్లాక్‌అవుట్ ప్రకటించారు. బారాముల్లాలోనూ పూర్తిస్థాయి బ్లాక్‌అవుట్ అమలులో ఉంది.అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సాంబా, అఖ్నూర్, రాజౌరి, రియాసి సెక్టార్లలో పాకిస్థాన్ సైన్యం ఇప్పటికే తీవ్రస్థాయిలో షెల్లింగ్‌కు పాల్పడుతోంది. జమ్మూ విమానాశ్రయంపై కూడా పలు దాడులు జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పెద్ద ఎత్తున డ్రోన్ దాడులు జరిగినట్లు సమాచారం. "జమ్మూలో పూర్తి బ్లాక్‌అవుట్. భారీ పేలుళ్లు, బాంబు దాడులు, షెల్లింగ్, లేదా క్షిపణి దాడులని అనుమానిస్తున్నాం. ఆందోళన చెందవద్దు... మాతా వైష్ణో దేవి మనతో ఉంది, అలాగే మన వీర భారత సాయుధ దళాలు కూడా ఉన్నాయి" అని జమ్మూ కశ్మీర్ మాజీ డీజీపీ శేష్ పాల్ వైద్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సరిహద్దు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

**ఉగ్రవాదుల మృతదేహాలకు పాక్ ఆర్మీ అంత్యక్రియలు: విక్రమ్ మిస్రీ**

భారత్ అతిక్రమణలకు దిగిందంటూ పాకిస్తాన్ తప్పుడు ఆరోపణలు చేస్తోందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు. పహల్గాం దాడితో పాక్ మొదటి తప్పు చేసిందని.. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఉన్న ఆధారాలను ఐక్యరాజ సమితికి అందిస్తామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత నెలకొన్న పరిస్థితులపై మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌లో ప్రార్థనా మందిరాలను మేం టార్గెట్ చేయలేదన్నారు. భారత్ చేసిన దాడులు ఎక్కడా రెచ్చగొట్టేలా లేవని.. నియంత్రణ, ఖచ్చితత్వంతో ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశామని.. మిలటరీ స్థావరాలపై మేం దాడి చేయలేదని చెప్పారు. కానీ, పూంఛ్‌లో సిక్కు పౌరులపై పాక్ విచక్షణారహితంగా కాల్పులు జరిపిందని.. దీంతో ముగ్గురు సిక్కు పౌరులు మృతి చెందారని తెలిపారు. 65 ఏళ్ల నుంచి భారత్‌ను పాక్ రెచ్చగొడుతున్నా సహనంగానే ఉన్నామని.. ఎంత రెచ్చగొట్టినా సింధు జలాల ఒప్పందాన్ని మేం ఉల్లంఘించలేదన్నారు.

ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులకు పాకిస్తానే కారణమన్నారు. ఉగ్రవాదుల అంత్యక్రియలను పాక్ ఆర్మీ అధికారికంగా నిర్వహించిందని చెప్పారు. అంతర్జాతీయ సమాజానికి పాక్ తప్పుడు సమాచారం ఇస్తోంది.. తప్పుడు సమాచారంతో మతం రంగు పూయాలని చూస్తోందన్నారు. టీఆర్ఎఫ్ పేరును రిజల్యూషన్‌లో పెడితే దాన్ని తొలగించాలని పాక్ పట్టుబట్టిందని.. టీఆర్ఎఫ్ అనేది లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అని చెప్పారు. పహల్గాం దాడులకు తామే బాధ్యులమని టీఆర్ఎఫ్ రెండుసార్లు ప్రకటించుకుందని. టీఆర్ఎఫ్‌ను ఐక్యరాజ సమితి నిషేధించాలని చూస్తే పాక్ అడ్డుకుందని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు.

## ఎల్జీ సంస్థ ఏర్పాటుకు నారా లోకేష్ భూమి పూజ

**రాయలసీమ :** ఏపీ ఆర్థిక చరిత్రలో ఎల్జీ సంస్థ ఏర్పాటు చరిత్రలలో నిలిచిపోయే అంశమని తెలిపారు మంత్రి నారా లోకేష్. ఎల్జీ తమ సంస్థలు ఏర్పాటు చేయడంతో ఇక్కడ ఎల్జీ సిటీ ఏర్పడనుందని అన్నారు. సత్యవేడు నియోజక వర్గం శ్రీ సిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఏర్పాటుకు ఈరోజు న భూమి పూజ చేశారు. రూ. 839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయడంతో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా రాష్ట్రంలో మరో అడుగు పడింది. రూ. 5,001 కోట్ల పెట్టుబడిలో భాగంగా 2 వేల ఉద్యోగావకాశాలను కల్పించనున్నారు. వేల కోట్ల పెట్టుబడులు పెట్టి 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించడమే కాక దేశంలో నే 70 శాతం ఏసీలు ఏపీ నుంచి సరఫరా అయ్యే సంస్థ ను ఏర్పాటు చేయడానికి విదేశాల నుంచీ కొరియా దేశ ప్రముఖులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో లోకేష్ మాట్లాడుతూ భవిష్యత్తు లో ఎల్ జి అనుబంధ విభాగాలు మరిన్ని ఏర్పాటు చేసి ఎల్ జి సిటీ ని ఏర్పాటు చేయాలన్న లోకేష్ విజ్ఞప్తికి వారు సానుకూలంగా స్పందించారు. గతంలో చంద్రబాబు కృషి తోనే తమ దేశానికి చెందిన కియా సంస్థ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు కావడాన్ని గుర్తుచేస్తూ మరిన్ని కొరియన్ సంస్థలు రాష్ట్రం లో పెట్టుబడులు పెడతాయని అన్నారు.

విదేశీ సంస్థల ప్రతినిధుల రాకపోకలకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో తిరుపతికి అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని చెప్పారు. పరిశ్రమలు తీసుకు రావటానికి మంత్రులు, కలెక్టర్లు మాత్రమే కాదని..ప్రతి నియోజక వర్గం మరో నియోజక వర్గంతో పోటీ పడాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఎల్జీ సంస్థ రూ.5000 కోట్లతో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అంతకుముందు జరిగిన భూమిపూజలో ఆశక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. కొరియా దేశానికి చెందిన ఎల్ జి సంస్థ పారిశ్రామిక వేత్తలు, ఇతర పెద్దలు కాళ్లకు షూలను ధరించి పూజా కార్యక్రమం వద్దకు వచ్చారు. అది గమనించిన మంత్రి నారా లోకేష్ సంప్రదాయాన్ని వివరించి అందరూ షూలు తొలగించి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఆ కంపెనీ ప్రతినిధులు కూడా హిందూ సంప్రదాయాన్ని గౌరవిస్తూ అంతా తమ షూలను విడిచిపెట్టి, లోకేష్ లాగే నేలపై కూర్చొని కొబ్బరికాయలు కొట్టి భూమి పూజను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. వారిని మంత్రి లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.

## త్రివిధ దళాలతో ప్రధాని భేటీ.. మరోసారి హై లెవెల్ మీటింగ్ !

నిశితంగా గమనిస్తున్నారని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అత్యున్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సీడీఎస్, త్రివిధ దళాధిపతులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు.ఢిల్లీలోని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో కీలక సమావేశం జరిగింది.

దీనికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా త్రివిధ దళాల అధిపతులు హాజరయ్యారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, సీడీఎస్ కూడా హాజరయ్యారు. అంతకుముందు, కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది, దీనిలో కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, సరిహద్దు భద్రతా దళం, అస్సాం రైఫిల్స్, జాతీయ భద్రతా గార్డుల డైరెక్టర్ జనరల్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ మరియు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

పాకిస్తాన్ గడ్డపై పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయని పహల్గామ్ దాడి మరోసారి రుజువు చేసింది. ఈ సంఘటన తర్వాత యావత్ దేశం ఆగ్రహం పెల్లుబుకుతోంది. పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ డిమాండ్ చేస్తున్నారు.

ఈ సంఘటనకు నిరసనగా జమ్మూ కాశ్మీర్ ప్రజలు కూడా వీధుల్లోకి వచ్చి ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రతిపక్షాలు సైతం మోదీ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే భారత్ టార్గెట్ ఫిక్స్ చేసేసింది. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనంటూ రగిలిపోతున్న భారత్.. ముందుగా ఓ హిట్‌లిస్ట్‌ని ప్రిపేర్ చేసి పెట్టుకున్నట్లు సమాచారం. ఆ జాబితాలో 14 మంది ఉగ్రవాదుల వివరాలను సేకరించింది భారత నిఘా సంస్థ. ముఖ్యంగా ఆ టెర్రరిస్టులకు లష్కరే తోయిబా, జైష్ ఏ మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయని తేల్చేసింది భారత ప్రభుత్వం.

ఆ 14 మందిలోనూ.. 8 మంది ఉగ్రవాదులు లష్కరే తోయిబా సంస్థ తరపున పనిచేస్తున్నారు. మరో ముగ్గురు జైష్ ఏ మహ్మద్ గ్రూప్‌కు చెందిన వారు. మిగిలిన ముగ్గురు హిజ్బుల్ ముజాహిదీన్ కోసం విధ్వంసం సృష్టిస్తుంటారు. ఇక ఉగ్రవాదులతోపాటు, వారి వెనుక ఉన్నవారి కోసం భారత్ వేట మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలోనే త్రివిధ దళాధిపతులతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశం అయ్యారు.

## 'ఆపరేషన్ సిందూర్' వారికి సమాధానం

**హైదరాబాద్ :** ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, సైన్యానికి సంఘీభావంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి నగరంలోని యువత పెద్ద ఎత్తున తరలి వచ్చింది. సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, భారత దేశ సార్వభౌమత్వంపై ఎవరైనా దాడి చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. తమ శాంత స్వభావాన్ని చేతకానితనంగా భావించవద్దని హెచ్చరించారు. భారత భూభాగంలో కాలు మోపి, తమ ఆడబిడ్డల నుదుటి సిందూరాన్ని తుడిచి వేయాలనుకుంటే 'ఆపరేషన్ సిందూర్' ఇందుకు సమాధానం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ వంటి వాటి ద్వారా మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి భారత వీర జవాన్లకు ఉందని అన్నారు. ఆ వీర జవాన్లకు 140 కోట్ల మంది భారతీయులు అండగా ఉంటారని అన్నారు.

భారత్ వైపు కన్నెత్తి చూస్తే మీకు నూకలు చెల్లినట్లేనని హెచ్చరించారు. బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి మహాత్మా గాంధీ అమరులయ్యారని, ఆయన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈ రోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నామని అన్నారు. భారత సాయుధ దళాలు చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో సైన్యానికి సంఘీభావంగా నేడు (గురువారం) హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. భారత సైన్యానికి సంఘీభావంగా రాష్ట్ర ప్రభుత్వం గురువారం సాయంత్రం 6 గంటలకు సెక్రటేరియట్ నుండి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించింది. కాగా, ఈ ర్యాలీలో సీఎం రేవంత్ తన భుజాన జాతీయ జెండా వేసుకొని పాల్గొనడం విశేషం. ఈ ర్యాలీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, సీనియర్ అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అలాగే, ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొని భారత సైనిక దళాలకు సంఘీభావం తెలిపారు. ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అక్కడి నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఉగ్రవాద దాడిలో అమరులైన సైనికులకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు నివాళులర్పించారు. అనంతరం ఒక నిమిషం మౌనం పాటించారు.

**ఆపరేషన్ సింధూర్‌తో గుణపాఠం..**

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్.. ఈ సమయంలో ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా నిలబడాలని కోరారు. మనమందరం ఒకే గొంతుకై, ఒకే స్వరంతో గళం వినిపిద్దామని సీఎం వ్యాఖ్యానించారు. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై సైన్యం చేసిన దాడులు మనల్ని గర్వపడేలా చేశాయని పేర్కొన్నారు. మన ఆడబిడ్డల నుదిటి సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు భారత సైన్యం ఆపరేషన్ సింధూర్‌తో గట్టి గుణపాఠం చెప్పిందన్నారు. మన శాంతి స్వరూపాన్ని చేతగానితనంగా భావించి%ౌ% దాడులకు పాల్పడితే, దాడి చేసిన వారికి భూమి మీద నూకలు ఉండవని స్పష్టం చేశారు. మన దేశ సమగ్రతను సవాలు చేసే వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని.. భారత్ తలుచుకుంటే%ౌ% ప్రపంచ పటం నుండి పాకిస్తాన్‌ను తుడిచిపెట్టగలదని సీఎం రేవంత్ హెచ్చరించారు.

ఎన్నికలు ఉన్నప్పుడు రాజకీయాలు వేరే విషయం.. కానీ ఉగ్రవాదంపై పోరాటంలో దేశం ఐక్యంగా ఉండాలన్నారు. రాహుల్ గాంధీ స్వయంగా ప్రధాని మోడీని కలిసి, "ఉగ్రవాదులపై చర్య తీసుకోండి, మీకు మా మద్దతు ఉంటుంది" అని అన్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. కాగా, భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## మా సహనాన్ని అలుసుగా తీసుకోవద్దు

వ్యవహరిస్తోందని, చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం వెతకడాన్ని విశ్వసిస్తామన్నారు.

అలాగని మా ఓపికను నశింపజేయాలనుకుంటే శత్రువు పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. దేశ సాయుధ బలగాలు అత్యంత నిర్థిష్ట , ఖచ్చితమైన రీతిలో టార్గెట్‌ను అనూహ్య రీతిలో ఛేదించాని ప్రశంసించారు. 'మనం గురి చూసి ఎంచుకున్న లక్షాన్ని దెబ్బతీశాం. క్రమంలో మన సేనల శక్తియుక్తులు శత్రువు అంచనాలకు అందని రీతిలో ఉన్నాయి. దెబ్బకు దెబ్బతీసి మనం మన సత్తా చాటుకున్నాం' ఆయన వ్యాఖ్యానించారు. పలు ఉగ్రవాద స్థావరాల ధ్వంసం, వంద మంది వరకూ టెర్రరిస్టుల హతం , కీలక ఆయుధ వ్యవస్థలు తుత్తునియలు ఇవన్నీ క్షణాల వ్యవధిలో చేసి , భారతీయ సైన్యం శక్తిని పొరుగుదేశానికి చవిచూపారని పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలకు పలు విధాలుగా ఊతం ఇస్తూ , విషసర్పాలకు తమ భూభాగంలో ఆశ్రయం కల్పించిన పాక్‌కు పహల్గాం దాడి తరువాత సైన్యం అత్యంత ఘాటైన రీతిలో సమాధానం ఇచ్చిందని రాజ్‌నాథ్ తెలిపారు.

## ఆరు నెలలు మావోల కాల్పుల విరమణ

**హైదరాబాద్ :** ఆరు నెలల పాటు కాల్పులు విరమించి, శాంతి చర్చల కు సిద్ధంగా ఉన్నట్లు మావోయిస్టు పార్టీ ప్రకటించింది.ఈ మేరకు ఆరు నెలల పాటు కా ల్పుల విరమణ ప్రకటిస్తూ మావోయిస్టు పా ర్టీ గురువారం సంచలన లేఖను విడుదల చే సింది. శాంతి చర్చలు జరపాలని బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ కోరారు అని, బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కూడా శాంతి చర్చల తీర్మా నం చేసిందని లేఖలో పేర్కొన్నారు. ఇతర రాజకీయ పార్టీలు శాంతి చర్చలు జరపాల ని కోరాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఎల్‌సి కవిత లాంటి వారు కూడా శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వా న్ని కో రాయని, ఈ పరిణామాన్ని హర్షిస్తున్నామని తెలిపారు.

## పునర్విభజన చట్టంలో అమరావతి పేరు.. చంద్రబాబు కేబినెట్ ఆమోదం

పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై చర్చించింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కేబినెట్ కోరింది. పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కోరింది. దీని వలన అమరావతికి చట్టబద్ధత కల్పించినట్టు అవుతుందని కేబినెట్ పేర్కొంది. ఏపీ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనను ఆమోదం తెలిపింది. ఏపీ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు ఓకే చెప్పింది. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌కు ఏపీ కేబినెట్ అభినందలు తెలియజేసింది. ప్రధాని, భారత సైన్యానికి అండగా ఉండాలని నిర్ణయించింది. అలాగే ఏపీ రాజధాని అమరావతిగా కేబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయించింది. క్యాపిటల్ అమరావతిని ఫ్రీ జోన్‌గా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న 109 దేశాల పోటీదారులు

ప్రాతినిథ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు, అథెన్నా క్రాస్బీ(అమెరికా), ఎమ్మా మోరిసన్(కెనడా), వాలేరియా కాన్యావో(వెనిజులా), వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. వారం రోజులుగా వస్తున్న అతిథులందరినీ తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు అనుగుణంగా స్వాగతం పలుకుతూ టూరిజం శాఖ వారికి వసతి సౌకర్యాలను కల్పించింది. విదేశీ ప్రతినిధులు బస చేస్తున్న ట్రైడెంట్ హోటల్ వద్ద పోలీసులు భారీ భద్రత కల్పించారు. కాగా పోటీల్లో పాల్గొనే కంటెస్టంట్లు రెండు రోజులు ముందుగానే రిహార్సల్స్‌లో పాల్గొనున్నారు. పోటీ దారులను వివిధ గ్రూపులుగా చేసి పాల్గొనబోయే కార్యక్రమాల గురించి వారికి ముందస్తుగా నిర్వాహకులు తెలియచేస్తున్నారు. వివిధ దేశాలకు చెందిన కంటెస్టంట్లు విభిన్న కార్యక్రమాలు, తెలంగాణలో ఉన్న చారిత్రక, పర్యాటక ప్రదేశాల సందర్శనలో పాల్గొంటారు. బ్రెస్ట్ క్యాన్సర్ నివారణపై మహిళలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను మిస్ట్ వరల్డ్ కంటెస్ట్‌లో భాగంగా చేపడుతున్నారు.

## హై అలర్ట్.. నగరంలో భద్రత కట్టుదిట్టం

**- మతపరమైన ప్రదేశాలపై ప్రత్యేక నిఘా - సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలి - సిబ్బందికి ఉన్నతాధికారుల ఆదేశాలు**



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో హై అలర్ట్ కొనసాగుతోంది. భారత్ పాక్ మధ్య పరిణామాల నేపథ్యంలో నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. కీలక స్థావరాలు, సైనిక కంటోన్మెంట్లు, ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిఘా పెంచారు. సిటీలో మతపరమైన అల్లర్లు తలెత్తకుండా ముందస్తుగా గతంలో ఇటువంటి అల్లర్లను ప్రోత్సహించిన వారిని గుర్తించి వారిపై కన్నేశారు. పాతబస్తీ, కంటోన్మెంట్, సైదాబాద్, మలక్‌పేట వంటి ప్రాంతాల్లో పోలీసు భద్రత కొనసాగుతోంది.సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వస్తున్నారు. నగరంలో సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని, కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో అనుకూలతను బట్టి ఆయాప్రాంతాల్లో స్థానికుల సహకారం తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. ఇప్పటివరకు పాకిస్థాన్ విషయంలో కొంత సానుకూలంగా స్పందించిన వారిని కూడా గుర్తించి వారిపై కూడా దృష్టిపెట్టినట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో నగరంలో శాంతిభద్రతలు కాపాడడంతో పాటు యుద్ధవాతావరణం తలెత్తితే ప్రజ లు తమను తాము రక్షించుకోవడం, పోలీసుల చర్యలపై ఎప్పటికప్పుడు జోనల్ ఆఫీసర్లతో సీపీ సమీక్ష నిర్వహిస్తున్నారు.

**ప్రార్థన మందిరాలపై ప్రత్యేక దృష్టి..** నగరంలోని ప్రార్థన మందిరాల వద్ద ఎలాంటి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా ముందస్తుగా అన్ని ప్రాంతాల పోలీసులను అలర్ట్ చేశారు. ముఖ్యంగా మతపరమైన ప్రదేశాల చుట్టూ నిఘా పెంచారు. స్థానిక, డివిజనల్, జోనల్ స్థాయిలోని నైట్ డ్యూటీ అధికారులు రాత్రివేళల్లో తమ ఏరియాల్లోని ముఖ్యమైన ప్రార్థన ఆలయాలను సందర్శించి తనిఖీలు చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు సమాచారం. ఎక్కడైనా ఏదైనా అనుమానాస్పద వస్తువు కనిపిస్తే వెంటనే తొలగించాలని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ముందస్తు జాగ్రత్తగా మతపరమైన స్థలానికి ఏదైనా నష్టం జరిగితే దానిని వెంటనే సరిదిద్ది అక్కడ ఎలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ విషయంలో లోకల్ అధికారులే కీలక పాత్ర పోషించాలని, ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో టచ్‌లో ఉండాలని, ముఖ్యమైన సమాచారం ఉంటే క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకొని సీపీ వరకు ఎవరికైనా వెంటనే తెలిపేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో మతపరమైన అల్లర్లకు కారణమైనవారు కానీ, అందుకు ప్రేరేపించినవారు, అందులో పాల్గొన్నవారు ఎవరున్నా వారిపై నిఘా పెట్టినట్లు ఓ పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. పోలీసులకు ప్రజలు సహకరించి వారి భాగస్వామ్యంతో ఎటువంటి పరిస్థితినైనా గట్టెక్కించగలమని ఆ అధికారి అభిప్రాయపడ్డారు.

సత్యమేవ జయతే



## అంగన్ వాడి లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం భారతి....





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. అంగన్ వాడి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి కనీస వేతనాలు 32వేలు ఇవ్వాలి అందనపు పనులు రద్దు చెయ్యాలి ఐసిడిఎస్ ను పరిరక్షించాలి కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు వ్యతిరేకించాలి ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చెయ్యండి జిల్లా ప్రాజెక్ట్ అధికారికి సమ్మె నోటీస్ ఇచ్చిన నాయకులు గురువారం వికారాబాద్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జిల్లా అధికారికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు %ఁ% హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం భారతీ, వికారాబాద్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు లక్ష్మి లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని గౌరవ వేతనం మాకొద్దు కనీస వేతనాలు 32వేలు ఇవ్వాలని, అదనపు పని భారం తగ్గించాలి. ప్రభుత్వ ఉద్యోగాలు గా గుర్తించాలి. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ, కార్మికులకు వ్యతిరేకంగా తీస్కొచినా కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ వాటికి వ్యతిరేకంగా ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు శ్యారా యాదమ్మ స్వరూప యాదమ్మ రేణుబై పెంటమ్మ సునంద స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్.నియోజకవర్గం లో వివిధ శు భ కార్యముల లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...గురువారం వికారాబాద్ నియోజకవర్గంలోని వివిధ శుభ కార్యములు విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న వికారాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వీరితో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ పాల్గొన్నారు.

మోమిన్ పేట్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గుప్తా గారి కుమారుడి వివాహనికి, మోమిన్ పేట్ మండలంలోని సయ్యద్ అలీపూర్ లో నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన, బంటారం మండలంలోని రొంపల్లి గ్రామ దేవతలు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు శాలువా కప్పి సన్మానించారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలను వేడుకున్నారు...

## రాష్ట్రంలో రైతుల బాధలు వినే నాథుడే లేడు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



సత్యమేవ జయతే - ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ : అకాల వడగండ్ల వాన వల్ల వరి పండించే రైతులు భారీగా నష్టపోయారని తెలిసి సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండలంలోని పలు గ్రామాల్లో రైతులను కసినట్లు బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. రైతులను కలిసి మాట్లాడుతుంటే వారి బాధ వర్ణనాతీతం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల బాధలు వినే నాథుడే లేడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందే నన్ను కోసినా రూపాయి లేదని తెలివిగా చేతులెత్తేసిండు. బీజేపీ పార్టీ రైతులకు అందనంత దూరంలో దాక్కుంది. ఫోన్ చేసి సమాచారం ఇచ్చినా కనీసం ఎమ్మెల్యే రైతులను పలకరించే పరిస్థితి లేదు. రైతులంతా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బాగుండేదని బాధపడుతున్నారు. తిరిగి తెలంగాణను కాపాడుకుంటమని శపథం చేస్తున్నారు. తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాలను పరిశీలించి వాలీబాల్స్ పంపిణీ...

### మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అయిత పరంజ్యోతి, కే రవీందర్ చారి...




వెల్దుర్తి జిల్లావ్యాప్తంగా వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అయిత పరంజ్యోతి కే రవీందర్ చారి లు హర్షం వ్యక్తం చేశారు గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు నేషనల్ రెఫరీ మహేందర్ గౌడ్ నిర్వహిస్తున్నటువంటి వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించి వాలీబాల్స్ వితరణ చేశారు ఈ సందర్భంగా జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఐయిత పరంజ్యోతి మాట్లాడుతూ... ముఖ్యంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి దామోదర్ రెడ్డి మార్మ్యాల ప్రాంతాలను గుర్తించి వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాలను కేటాయించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు విద్యార్థులు క్రీడాకారులు మొబైల్ ఫోన్స్ వాడకుండా క్రీడలపైన మక్కువ పెంచుకొని క్రీడా నైపుణ్యా మెలుకువలను సీనియర్ క్రీడాకారులచే నేర్చుకోవాలని సూచించారు చిన్నారులు వేసవి సెలవులు రావడంతో చెరువులు కుంటలలోకి సిమ్మింగ్ నేర్చుకోవడానికి వెళ్లి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు సిమ్మింగ్ నేర్చుకోవలనుకుంటే నిపుణుల పర్యవేక్షణలో నేర్చుకోవాలని సూచించారు మొబైల్స్ ఫోన్లకు బానిసలు కాకుండా చెడు వ్యసనాలకు వెళ్లకుండా క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు రానున్న తరానికి బావి భారత పౌరులుగా బాటలు వేసే విద్యార్థులుగా ఉన్నత చదువులతో పాటు క్రీడలు కూడా అంతే అవసరమని తెలిపారు శారీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలంటే క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా బాలుర కోచ్ సంగారెడ్డి జిల్లా సెక్రెటరీ ఏ కృష్ణ, కోశాధికారి జిన్నారం మైపాల్ రెడ్డి, ఉపాధ్యాయురాలు అర్చన, సీనియర్ క్రీడాకారులు హరీష్, చాకలి ఆంజనేయులు, సల్మాన్, అనిల్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకి ఇబ్బందులు కలుగకుండా జొన్నపంటని కొనుగోలు చేయాలి.

ఆదిలాబాద్ జిల్లా మే 08 ( సత్యమేవ జయతే న్యూస్):-

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో రైతులు తీసుకొచ్చిన జొన్న పంటను వరుస క్రమేణా గ్రామాల వారీగా కొనుగోలు చేసేవిదంగా పటిష్టమైన ప్రణాళిక పద్దతిలో కొనుగోలు చేయాలని రైతులు గగ్గోలు పెడుతున్న దృశ్యాన్ని స్పష్టంగా కనిపిస్తుందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న మార్కెట్ యార్డ్ ని పరిశీలించడం జరిగింది. ఆదిలాబాద్, మావలా, తలమడుగు మండలలోని జొన్నపంట సాగు విస్తీర్ణం 22 వేల 428ఎకరాలలో 7వేల 479 మంది రైతులు సాగుచేస్తున్నట్లు వ్యవసాయశాఖ ఇచ్చిన రిఫోర్ట్ ఆధారంగానే ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్ లో కొనుగోలు చేపట్టిన నాటి నుండి తేది 07-05-25 వరకు జొన్న పంటను తీసుకొచ్చిన రైతుల సంఖ్య 1440 మంది అయితే 48 వేల 302 క్వింటాల్లా వరకు జొన్న పంటను కొనుగోలు చేసారని అయన అన్నారు.రైతులకి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా %జూఖఎం% సీఈఓ లు దూర దృష్టి రైతులు తెచ్చిన జొన్నపంటని వెంట వెంటనే కొనుగోలు చేసే విదంగా ప్రయత్నం చేయాలని, మార్క్ఫెడ్ ఆధ్వర్యంలోని %జూఖఎం% ద్వారా కొనుగోలు చేస్తున్నా అధికారులు దూరదృష్టి పెట్టవలసిన అవసరం ఉందని అయన అన్నారు. వివిధ దూర గ్రామాల నుండి రైతులు తీసుకోచ్చిన జొన్న పంటకి రక్షణగా ముందు జాగ్రత్తతో పాల్తీన్ కవర్లను కప్పుకునే విదంగా మార్కెట్ కార్యాలయ సిబ్బంది ఇవ్వవలసిన అవసరం ఉంది ప్రస్తుతం అకాల వడగాండ్ల వర్షాలు పడే అవకాశాలు ఉండడం ద్వారా రైతులకి గన్ని బ్యాగులు ఇచ్చి మరియు తూకం ద్వారా కొనుగోలు చేపట్టే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.రైతులు తీసుకొచ్చిన జొన్నపంటకి రక్షణగా మార్కెట్ కార్యాలయ సిబ్బంది వాచ్మెన్స్, మరియు పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉండేవిదంగా చూడవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఇందులో పాల్గొన్న రైతులు నవీన్, ప్రవీణ్, చిన్ను రామకృష్ణ, రమేష్, స్వామి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.





## మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు





సత్యమేవజయతేబినారాయణఖేడ్ఆందోల్ నియోజకవర్గం లోని రేగోడ్ మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారిని గ్రామ పెద్దలు మరియు ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు అనంతరం జాతర సందర్భంగా నిర్వహించిన కుస్తీ పోటీలను వీక్షించి విజేతలకు బహుమతులను ఎమ్మెల్యే ప్రధానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వారితోపాటు దిగంబర్ రెడ్డి రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పోలీస్ కృష్ణ,పండరి పాటిల్,మాజీ ఎంపీటీసీ,నారాయణ జాదవ్, మరియు రేగోడు మండల మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గిరిగేట్ పల్లి గ్రామం లో భవాని మాత జాతర లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్







సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గిరిగెట్ పల్లి లో భవాని మాత జాతరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ భవాని మాత ఆశీస్సులతో అంతా మంచి జరగాలని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం గిరి గెట్ పల్లి లో బండి షిడే జరుపుకోవడం సంతోషగా ఉందని అయన అన్నారు.బండి షిడే ముందు ఉన్న బోనం కు నమస్కారం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సామ రామచంద్రారెడ్డి డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ రమేష్ రెడ్డేనాయక్ సామ ప్రభాకర్ రెడ్డి కొత్తగాడి నరసింహులు బజార్ శ్రీనివాస్ దండు బుచ్చయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పలు గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర..



సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : మండలంలోని ఓగులాపూర్, ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి, నవాబుపేట గ్రామాలలో హుస్నాబాద్ జేసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర గురువారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. నేటి యువత మత్తుకు బానిస కాకుండా ఉద్యోగ అవకాశాలలో రాణించాలన్నారు. మంచి గుర్తింపును సాధించి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని కోరారు.
డ్రగ్స్ ద్వారా వచ్చే అనర్థాలను జేఏసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య గ్రామాలలో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఖాజా మోహినుద్దీన్, జేఏసీ నాయకులు ఉప్పుల కుమార్, గాండ్ల పద్మ, తాళ్లపల్లి జగన్, తాళ్లపల్లి ప్రభాకర్, ఏపిఎం సంపత్, మాజీ జెడ్పిటిసి అందే స్వామి, ఐకెపి (సేర్ప్) సిసి దుబ్బాక వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు సుమంత్, నరేష్, సంపత్, శ్రీనివాస్ రెడ్డి తోపాటు, నాయకులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథరెడ్డి, కళాబృంద సభ్యుడు కందుకూరి శంకర్ బాబు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.పలు గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర.. పలు గ్రామాల్లో మహిళలు ర్యాలీలు
సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : మండలంలోని ఓగులాపూర్, ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి, నవాబుపేట గ్రామాలలో హుస్నాబాద్ జేసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర గురువారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. నేటి యువత మత్తుకు బానిస కాకుండా ఉద్యోగ అవకాశాలలో రాణించాలన్నారు. మంచి గుర్తింపును సాధించి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని కోరారు.డ్రగ్స్ ద్వారా వచ్చే అనర్థాలను జేఏసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య గ్రామాలలో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఖాజా మోహినుద్దీన్, జేఏసీ నాయకులు ఉప్పుల కుమార్, గాండ్ల పద్మ, తాళ్లపల్లి జగన్, తాళ్లపల్లి ప్రభాకర్, ఏపిఎం సంపత్, మాజీ జెడ్పిటిసి అందే స్వామి, ఐకెపి (సేర్ప్) సిసి దుబ్బాక వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు సుమంత్, నరేష్, సంపత్, శ్రీనివాస్ రెడ్డి తోపాటు, నాయకులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథరెడ్డి, కళాబృంద సభ్యుడు కందుకూరి శంకర్ బాబు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణ కోసం మే 20 న టోకెన్ సమ్మె.. సింగరేణి జేఏసీ

### కేంద్ర ప్రభుత్వం సింగరేణి కి కొత్త గనులు కేటాయించాలి

### - నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



- కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి
సత్యమేవ జయతే - గోదావరిఖని
గోదావరిఖని : సింగరేణి లో కొత్త గనుల కోసం, సంస్థ పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 20 న సింగరేణిలో జరగబోయే ఒక రోజు టోకెన్ సమ్మె చేపట్టినట్లు సింగరేణి జేయసీ నాయకులు తెలిపారు. ఈ సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కార్మికులకు సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు పిలుపునిచ్చారు.
గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు, టిబిజికేఎస్ సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్, దేవులపల్లి రాజేందర్, తుమ్మల రాజిరెడ్డి, మాదాసు రాంమూర్తి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి పరిశ్రమ యాజమాన్యాలకు అనుకూలంగా ఉంటూ, ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమ లలో పని చేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికులకు తీవ్ర నష్టం చేసే విధానాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన టోకెన్ సమ్మె కు పిలుపు నిచ్చాయని వారు పేర్కొన్నారు.
అందులో భాగంగా సింగరేణిలో ఈ టోకేన్ సమ్మె ను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కుల సాధన కొరకు సమ్మె చేస్తున్నామన్నారు. సింగరేణి మనుగడ సాధించాలంటే కొత్త గనులు రావాలని అందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని, ఈ సమ్మె విజయవంతం చేసికేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని వారు పేర్కొన్నారు.
ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్ ప్రకాష్, మడ్డి ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి, జీగురు రవిందర్, ఎం.ఎ. గౌస్, బి అన్నారావు, సయ్యద్ సోహేల్, సిఐటియు నాయకులు మెండె శ్రీనివాస్, నరహరి, సారయ్య, టిబిజికేఎస్ నాయకులు వడ్డెపెల్లి శంకర్, పి శ్రీనివాస్ తో పాటు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హాట్సాఫ్ సింధూర్.. పహల్గాం మృతులకు నివాళులర్పించిన ఈజీఎస్ కూలీలు



సత్యమేవ జయతే - ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి : పహల్గాం ఉగ్రదాడికి ప్రతిచర్యగా భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ కు మద్దతు పలుకుతూ హాట్సాఫ్ సింధూర్ అంటూ ఉపాధి హామీ కూలీలు తమ హర్షాన్ని ప్రకటించారు. ఎల్లారెడ్డి మండలం భిక్కనూరు గ్రామంలో పనికి వచ్చిన ఉపాధి హామీ కూలీలు పహల్గాం దాడిలో మరణించిన భారతీయుల మృతికి గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయకులైన యాత్రికులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడి చేయడం సిగ్గుచేటన్నారు.దీనికి ప్రతీకార చర్యగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల వారు హర్షం ప్రకటించారు. ఆపరేషన్ సింధూర్ కోట్లాది భారతీయులను ఆనందంలో ముంచివేసిందన్నారు. భారత్ జోలికి వస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గోనె శ్రీకాంత్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ భాగయ్య, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ చట్టాలపై మహిళా ఉద్యోగులకు అవగాహన



సత్యమేవ జయతే - కొత్తగూడెం
కొత్తగూడెం : కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మహిళా రక్షణ చట్టాలపై చుంచుపల్లి మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో గల జీవీ మాల్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి గురువారం షీ టీమ్ అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్ఐ రమాదేవి మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం షీ టీమ్ పనిచేస్తుందని తెలిపారు. ఎలాంటి సమయాల్లోనైనా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
మహిళలను ర్యాగింగ్ చేయడం, అనుసరించడం, కామెంట్ చేయడం, రాంగ్ కాల్స్, మేసేజ్‌లు చేయడం, సోషల్ మీడియాలో సైతం అభ్యంతరకరంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. మహిళలు ఏ విధంగానైనా ఇబ్బందులకు గురైతే షీ టీమ్‌ని నిర్భయంగా సంప్రదించవచ్చు అన్నారు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలిపారు. మహిళలు ఫిర్యాదు ఇవ్వాలనుకుంటే కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ నంబర్ 8712682131కి కాల్ చేసి తెలుపొచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీ మాల్ సూపర్ వైజర్ రమేశ్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, కానిస్టేబుల్ రాంబాబు, హెూంగార్డ్ రాజు పాల్గొన్నారు.

# పంట మార్పిడీతో అధిక దిగుబడులు సాధించవచ్చు



సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : పంట మార్పిడీ పాటించడం ద్వారా నేల సారాన్ని మెరుగుపరచడంతో పాటు పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని దింతో అధిక దిగుబడులు సాధించవచ్చుఅని ప్రాంతీయ వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్త డాక్టర్ రమ్య రాథోడ్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శాస్త్రవేత్త ఆర్ జయ ప్రకాష్ అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా గురువారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలన్నారు. పంటకు మోతాదుకు మించి ఎరువులు వాడవద్దని సూచించారు. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. పంటలకు పురుగు మందులు సైతం అవసరం మేరకే వాడాలన్నారు. విత్తనాలు ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు దుకాణంలో ఖచ్చితంగా రసీదు తీసుకోవాలన్నారు.
పంట మార్పిడీలో భాగంగా రైతులు పప్పు దినుసులు, నూనె గింజల పంట సాగుపై దృష్టి సారించాలన్నారు.
ఈ కార్యక్రమంలో కోటగిరి మండల వ్యవసాయ అధికారి రాజు, కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, ఏఈవోలు ఆస్మా బేగం,గౌస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల మృతదేహాలకు ఎంజీఎంలో శవ పరీక్షలు



సత్యమేవ జయతే - వరంగల్
వరంగల్ : తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులో జరిగిన ఎన్ కౌంటర్లో మృతి చెందిన ముగ్గురు పోలీసుల మృతదేహాలకు ఎంజీఎం మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో హెలికాప్టర్ ద్వారా మామునూరు ఏయిర్ పోర్టు వరకు తీసుకువచ్చి, ప్రత్యేక అంబులెన్స్ ద్వారా ఎంజీఎం మార్చురీకి తరలించారు. మృతుడు పవన్ కళ్యాణ్ మృతదేహానికి వెంకటాపురం తహసిల్దార్ లక్ష్మీరాజయ్య, వడ్ల శ్రీధర్ మృతదేహానికి వాజేడు తహసిల్దార్ శ్రీరాముల శ్రీనివాస్, సందీప్ మృతదేహానికి వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు.
అనంతరం మృతదేహాలకు ఎంజీఎం ఫోరెన్సిక్ వైద్యుల బృందం శవపరీక్షలు జరిపి మృతదేహాలను పోలీసులకు అప్పగించారు. పవన్ కళ్యాణ్ కు తల భాగంలో బుల్లెట్ తగలడం మూలంగా, వడ్ల శ్రీధర్ కు కడుపు, చాతి, గుండె బాగాలలో బుల్లెట్లు తగిలినట్లు, సందీప్‌కు మెడ భాగంలో రెండు బుల్లెట్లు తగిలినట్లు పంచనామాలో గుర్తించినట్లు సమాచారం. మూడు మృతదేహాలకు శవ పరీక్షలు నిర్వహించడానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టింది. పోస్టుమార్టం పూర్తయ్యిన వెంటనే స్థానిక మట్టెవాడ పోలీసులు మృతదేహాలను ప్రత్యేక అంబులెన్స్‌లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి తరలించారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు





సత్యమేవజయతేనారాయణఖేడ్నారాయణఖేడ్ మండల పరిధిలోని పిప్రి గ్రామ ఆప్తులు విట్టల్ నాయక్ కుమార్తె వివాహం మరియు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని శాస్త్రినగర్ ఆప్తులు మ్యాచ్కురి అంజయ్య కుమార్తె యొక్క వివాహం మరియు మున్సిపల్ పట్టణాప్తులు కృష్ణ గుప్త కుమార్తె మరియు మాధ్వర్ తాండ ఆప్తులు హట్య నాయక్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మరియు వారితో పాటు మాజీ సర్పంచ్ ఈశ్వర్, అశోక్ రావు పాటిల్, విజయ్ బుజ్జి, సర్దార్ నాయక్, సాయిరాం, విఠల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యం 2500 ఎకరాలు.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సత్యమేవ జయతే - పెద్దపల్లి
పెద్దపల్లి : జిల్లాలో 2025 -26 సంవత్సరానికి గానూ ఆయిల్ పామ్ సాగు లక్ష్యం 2500 ఎకరాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో హార్టికల్చర్ అధికారులతో గురువారం కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 1500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, సంబంధిత అంశాల పట్ల రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు విస్తరించేందుకు పక్కా ప్రణాళిక 4 రోజులలో తయారు చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తరలించాలని రైతుల ఆందోళన



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల
రాజన్న సిరిసిల్ల : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే తరలించాలని రైతులు డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో రైతులు గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆరుగాళ్ళ కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు కేంద్రంలో లారీల లేక కొనుగోలు జరగట్లేదని అధికారులు చెబుతున్నారని రైతులు వాపోయారు. లారీలను వెంటనే పంపించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఆశపెట్టి ఓట్లు దండుకున్నకాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కన్నీరు పెట్టిస్తుందని మండిపడ్డారు. రైతులు ఇన్ని కష్టాలు పడుతున్నా.. స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఎమ్మెల్యే దృష్టి సారించి రైతుల కష్టాలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిందం కుమార్, పోగుల రాకేష్, పెద్దకూర్మ మల్లేశం, కొండవేని మోహన్, మునిందర్ రెడ్డి, ఎగుర్ల రాజు, అంజయ్య, ఓదెలు, సాయిలు, రైతులు పాల్గొన్నారు.

### భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు దోహదం : సత్యనారాయణ




సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : అవకాశం ఉన్న ప్రతి స్టేట్ బ్యాంక్‌లోనూ ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని ఎస్‌బీఐ కొత్తగూడెం రీజినల్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. రుద్రంపూర్‌లోని ఎస్‌బీఐ బ్యాంక్ ఆవరణలో గురువారం ఇంకుడు గుంతకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నీటి వనరుల సంరక్షణ భావి తరాలకు శ్రీరామ రక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఈశ్వర్‌రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, హెచ్.ఆర్. మేనేజర్ రాములు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓంకార్ శత జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




సత్యమేవ జయతే - వరంగల్
వరంగల్ : సామాజిక ఉద్యమ నేత, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ శత జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఎంసీపీఐ ( యూ ) మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లబెల్లి మండల కార్యదర్శి దామా సాంబయ్య మాట్లాడుతూ అమరజీవి మద్ధికాయల ఓంకార్ తన జీవిత కాలమంతా బడుగు, బలహీన వర్గాల సామాజిక అభివృద్ధి కోసం నిత్యం పోరాటాలను కొనసాగించారని వెల్లడించారు. ఓంకార్ పోరాట ఫలితంగానే తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టిందని, బీసీలకు చట్ట సభలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ముందుకు రావడం ఓంకార్ పోరాటమేనని వెల్లడించారు. మే 12వ తేదీన మచ్చాపూర్ వద్ద ఏర్పాటుచేసిన ఓంకార్ స్మారక స్థూపం శత జయంతి ప్రారంభ సభ ఉంటుందని తెలిపారు. సభను విజయవంతం చేయడానికి విద్యార్థులు, యువకులు, సామాజిక ఉద్యమ కారులు, అభిమానులు వేలాదిగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఎద్దు ఆగయ్య, శ్రీకాంత్, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో సదరము/ ద్వారా. క్యాంపులు మే నెల షెడ్యూల్ ఈక్రింది విధముగా కలదు.

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..
1.ప్రభుత్వ జనరల్ హస్పిటల్ వికారాబాద్ నందు
తేది: 13.05.2025
తేది : 16.05.2025.
తేది: 21.05.2025
అంగ వైకల్యం ,
తేది 23.05.2025- చెవుడు మరియు మూగ.
తేది:27.05.2025-
అంధులు/తక్కువ చూపు గ ల వారు
తేది. 29.05.2025,
బుద్ధి మంద్యము/మానశిక వికలత్వము
గల సభ్యులకు సదరం/%ఖణ×ణ% ద్వారా క్యాంపులు నిర్వహించ బడును. కావున రెన్యువల్ కావలసిన వారు. డి ఆర్ డి ఏ లో 09.05.2025,మరియు 12.05.2025. న స్లాట్ బుక్ చేసుకొని / ప్రస్తుతం మీ సేవా లో స్లాట్ బుక్ చేసుకున్న వారు మెసేజ్ ప్రకారం పైన తెలిపిన తేదీలలో క్యాంపులకు సకాలంలో హాజరు కావాలి అన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే



సత్యమేవజయతేబినారాయణఖేడ్ఆందోల్ నియోజకవర్గం రేగోడు మండల కేంద్రంలోని కుమ్మరి నారాయణ మాజీ సర్పంచ్ మరియు రేషన్ డీలర్ అధ్యక్షుడు కుమ్మరి ప్రభాకర్ తల్లి నిన్న మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబర రావు పాటిల్, సి ఎస్ మాజీ చైర్మన్, శ్యామ్ రావు కులకర్ణి, చంద్రశేఖర్, మూచి మోహన్, వెంకటేష్, సత్యనారాయణ , పండరెడ్డి మాజీ ఎంపిటిసి, నారాయణ జాదవ్ తదితరులు పాల్గొన్నారు

## రైతులు వాణిజ్య పంటల సాగుపై దృష్టిని సారించాలి : ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నర్సింగరావు



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్
జోగులాంబ గద్వాల్ : రైతులు ఒకరికి చేయి చాచే విధంగా కాకుండా చేతితో ఒకరికి ఇచ్చే విధంగా రైతులు, రైతు కూలీలు ఆర్థికంగా ఎదగాలని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నరసింగరావు ఆకాంక్షించారు. మండలంలోని ఆరగిద్ద శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ పనులను మొక్కుబడిగా కాకుండా నిర్ణీత కొలతల్లో చేస్తే ఆశించిన స్థాయిలో కూలీ డబ్బులు అందుతాయని స్పష్టం చేశారు. మూస పంటలకు స్వస్తి చెప్పి వాణిజ్య పంటల సాగుపై దృష్టి పెట్టాలన్నారు. తద్వారా పెట్టుబడితో పాటు కాయకష్టం తగ్గి, రైతులు లాభాల బాటలో పయనించవచ్చని సూచించారు. ఉపాధి హామీ పథకంలో రకరకాల పనులు ఉన్నాయని, అవసరమయ్యే వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . అదనపు కలెక్టర్ మోటార్ సైకిల్‌పై పంట పొలాలలో కలియ తిరుగుతూ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. మండల మహిళా సమాఖ్య కార్యలంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమై మాట్లాడారు.ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్యను మరింత పెంచాలని కోరారు. కూలి డబ్బులు నిర్ణీత సమయంలో అందే విధంగా చూడాలన్నారు. ఉపాధి సిబ్బంది పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని పంచాయతీ కార్యదర్శులకు స్పష్టం చేశారు. ఆరగిద్దలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని హౌసింగ్ పీడీ కాశీనాథ్‌తో కలిసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య, ఏపీవో స్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ చట్టాలపై మహిళా ఉద్యోగులకు అవగాహన



సత్యమేవ జయతే - కొత్తగూడెం
కొత్తగూడెం : కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మహిళా రక్షణ చట్టాలపై చుంచుపల్లి మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో గల జీవీ మాల్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి గురువారం షీ టీమ్ అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్ఐ రమాదేవి మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం షీ టీమ్ పనిచేస్తుందని తెలిపారు. ఎలాంటి సమయాల్లోనైనా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళలను ర్యాగింగ్ చేయడం, అనుసరించడం, కామెంట్ చేయడం, రాంగ్ కాల్స్, మేసేజ్‌లు చేయడం, సోషల్ మీడియాలో సైతం అభ్యంతరకరంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. మహిళలు ఏ విధంగానైనా ఇబ్బందులకు గురైతే షీ టీమ్‌ని నిర్భయంగా సంప్రదించవచ్చు అన్నారు. బాధితుల వివరాలు గొప్యంగా ఉంచబడునని తెలిపారు. మహిళలు ఫిర్యాదు ఇవ్వాలనుకుంటే కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ నంబర్ 8712682131కి కాల్ చేసి తెలుపొచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీ మాల్ సూపర్ వైజర్ రమేశ్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, కానిస్టేబుల్ రాంబాబు, హెూంగార్డ్ రాజు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయాలి

సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్
జోగులాంబ గద్వాల్ : వరి కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు కూడా లేవని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అశోక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో వరి రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నా , సకాలంలో బస్తాలను ఇవ్వడంలేదని విమర్శించారు. సంచి బరువు పేరుతో ఒక బస్తాకు కిలో తరుగు తీస్తున్నారని ఆరోపించారు. కొద్దిగా పచ్చిగా ఉన్న నాలుగు, ఐదు కిలోల తరుగు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ధాన్యం నింపడానికి సంచులు ఇచ్చినా వాటిని తీసుకెళ్లేందుకు మూడు ,నాలుగు రోజుల సమయం పడుతుందని అన్నారు. అంతవరకు వర్షం వచ్చినా, ఏం జరిగినా రైతులే బాధ్యత వహించాలని చెబుతున్నారని అన్నారు.
రైతులకు వెంటనే ధాన్యం తడవకుండా కప్పేందుకు కవర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. షరతులు లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు చంద్రశేఖర్,హనుమంతు,రాములు,సుధాకర్,వెంకటేష్ పాల్గొన్నారు.



## లారీలు రావు.. సంచులు ఇవ్వరు : తీలేరులో రైతుల నిరసన

సత్యమేవ జయతే - మహబూబానగర్
మహబూబానగర్ : మరికల్ మండలంలోని తీలేరు సింగిల్ విండో పరిధిలో రైతులకు సరిపడా గన్నీ బ్యాగులు లేవని నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మల్లేష్, రైతు వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు ఇచ్చే చిట్టీలు ఉన్నా లారీలు రాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ గురువారం తీలేరు పీఏసీఎస్ ఎదుట ధర్నా నిర్వహించారు.
డబ్బులు ఇస్తేనే లారీలు వస్తున్నాయని, ఇప్పటికే వర్షం వల్ల ధాన్యం తడిస్తే ఆరబెట్టుకుని లారీల కోసం ఎదురుచూస్తున్నామని అన్నారు. రైతులకు సరిపడ గన్ని బ్యాగులు అందజేసి లారీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సహకార సంఘం చైర్మన్ రాజేందర్ గౌడ్, సీఈవో కృష్ణయ్య వివరణ కోరగా విండో పరిధిలో మూడు లక్షల గన్నీ బ్యాగులు వచ్చాయని , మరో లక్ష గన్నీ బ్యాగులు అవసరం ఉన్నాయని తెలిపారు.
త్వరలోనే వాటిని తెప్పిస్తామని తెలిపారు. లారీ కాంట్రాక్టర్లు సహకరించకపోవడం పట్ల రైతులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. ట్రాక్టర్ల ద్వారా రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నారని తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రానికి సహకార సంఘం ధాన్యాన్ని కేటాయించగా మిల్లర్లతో ప్రాధేయపడి ఇక్కడ ధాన్యం విక్రయించుకునేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ ధర్నాలో రైతులు వెంకట్రాంరెడ్డి, నాగరాజు, చంద్రమౌళి, గోపాల్, శివ, రాములు, వెంకట్ రాములు పాల్గొన్నారు.



## రావిచెరువు నీరు అక్రమ తరలింపు ఆపాలని తాసీల్దార్‌కు వినతి



సత్యమేవ జయతే - సూర్యాపేట
సూర్యాపేట : సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం మాచారం గ్రామ పరిధిలో గల రావిచెరువు నీరు అక్రమ తరలింపు ఆపాలని కోరుతూ చెరువుకింది రైతులు గురువారం తాసీల్దార్ లాలూనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కొందరు ధనిక రైతులు చెరువుకు మోటార్లు వేసి వారి సొంత వ్యవసాయ క్షేత్రాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. స్వార్ధ పూరితంగా నీటిని తరలించుకపోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నట్లు, దీంతో చెరువు కింద ఉన్న చిన్న, సన్నకారు బోర్లు ఎండిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మ్యాత్యకారులకు జీవన ఉపాధి లేకుండా పోయిందని, పశువులు నీటికి అల్లాడి ప్రాణాలు కోల్పోతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తూముల ఇంద్రసేనారావు, సుధాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రంగినేని లక్ష్మీకాంతారావు, రమేశ్, రంగినేని దామోదర్, వివేక్ పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీలో ఉత్తమ మండలంగా బీబీనగర్



సత్యమేవ జయతే - నల్లగొండ
నల్లగొండ : ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీలో 2024-2025 సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయిలో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఉత్తమ మండలం, ఉత్తమ ఏపీఎంగా బీబీనగర్ ఎంపికైనట్టు ఏపీఎం శ్రీనివాస్ గురువారం తెలిపారు. 2024-2025 వార్షిక సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన (100 శాతానికి 115 శాతం రుణాలు మంజూరు చేసి ) రూ.53 కోట్ల రుణాలకు గాను లబ్దిదారులకు రూ.63 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. రుణాల మంజూరు అనంతరం రుణాల చెల్లింపులో కూడా 0.05 శాతం ఎన్‌పీఏతో ముందు వరుసలో ఉన్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రగతిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతులమీదుగా అవార్డు అందుకున్నట్టు తెలిపారు. మండలానికి అవార్డు రావడానికి కృషి చేసిన సీసీ, వీఓఏ, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, బ్యాంక్ మేనేజర్లకు కృతజతలు తెలిపారు.




## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

సత్యమేవ జయతే - రామాయంపేట రామాయంపేట : రామాయంపేట మండలం ఆర్.వెంకటాపూర్ గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా గురువారం ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా తాము అన్ని పరీక్షలు చేయించామని, అలాగే ఉచితంగా మందులు అందించినట్లు రెడ్ క్రాస్ మెదక్ శాఖ బృందం తెలిపారు. ఒకప్పుడు జిల్లాలో అక్కడక్కడ శిబిరాలు నిర్వహించి పేదలకు సేవలు అందించే వారమని ఇప్పుడు ప్రతి గ్రామంలో కూడా రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. రెడ్ క్రాస్ ద్వారా ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెదక్ శాఖ చైర్మన్ డాక్టర్ లయన్ రాజశేఖర్‌రెడ్డి, కోశాదికారి డీజీ. శ్రీనివాస శర్మ, మేనేజ్మంట్ కమిటీ సభ్యులు దేమె యాదగిరి, దామోదర్‌రావు, మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్,సతీష్‌రావు, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలి.

### మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు.

సత్యమేవ జయతే, మెదక్ రావు. ఆర్గానిక్. ఫామింగ్, వ్యవసాయ పనిముట్లపై రైతులు మొగ్గు చూపాలి.జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిష) సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సూచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలని

మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు.

అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధ్యక్షతన కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ దిశ సమావేశానికి మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎఫ్బి ఎం డైరెక్టర్ సురేష్ బాబు తో కలిసి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యా, వైద్యం, వ్యవసాయం పరిశ్రమలు, పౌరసరఫరాల, ప్లానింగ్, సంక్షేమ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,గ్రామీణ అభివృద్ధి, శాఖల అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా ఎం.పీ సమీక్షించారు.ముందుగా గత దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నలు సమాధానాలు రూపంలో అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్రతి పథకానికి సంబంధించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన పెంపొందించి పథకాలు అందేలా చూడాలన్నారు.విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టి , ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రత్యేక క్లినిక్ చేయడానికి క్లీనింగ్ యంత్రాన్ని ప్రయోగాత్మకంగా మన జిల్లాకు మంజూరు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టి పూర్తిచేసిన పనులకు గాను కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు కాలేదని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎంపీ దృష్టికి తీసుకురాగా ఉన్నతాధికారులతో సంప్రదించి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ నిధుల నుండి మండలాల్లో ప్రతి మండలానికి 02 అంగన్వాడి సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సబ్ సెంటర్స్ 20 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన టెండర్ దశలో ఉన్న వాటికి 20 లక్షల వ్యయం సరిపోవటం లేదని అదనపు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ కి ఫ్యాకల్టీ.. ఇన్ఫ్రాస్ట్రక్చర్, లప్రో స్కోపీ కావాలని ఈ సమావేశంలో మెడికల్ సూపర్డెంట్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నర్సాపూర్ గుమ్మడిదల 4 లైన్ల రోడ్ 2025.26 లో శాంక్షన్ అవుతుందని తెలిపారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు జిల్లాలో పత్తి కొనుగోలు, సన్ఫ్లవర్ కొనుగోలు మార్కెటింగ్, సంబంధిత విషయాలు, వడ్ల కొనుగోలు నిర్వహణ రైతుల ఎకౌంట్లో 48 గంటల్లో డబ్బులు జమ విషయాలు వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల ద్వారా ఆరా తీశారు. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఆర్గానిక్ ఫామింగ్, వ్యవసాయ పనిముట్లు పై రైతులు మొగ్గు చూపేలా అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచార కల్పించాలని ఎంపీ రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు.మార్కెటింగ్ కమిటీలు, నాబార్డ్ గోదాము వివరాలపై సుదీర్ఘ వివరణ ఇవ్వాలని అన్నారు.జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డుల వివరాలు రేషన్ కార్డు లబ్ధిదారులకు పారదర్శకంగా సన్న బియ్యం సరఫరా, రైస్ మిల్లులో తనిఖీ వివరాలు పిడిఎస్ బియ్యం

అమ్ముకున్న విషయంలో కేసు నమోదు మిల్లులను సీజ్ చేయడం సంబంధిత విషయాలను సుదీర్ఘంగా చర్చించారు.

ప్రధానమంత్రి సిరీస్ పథకం అమలు

మంజూరైన నిధులు ,లైబ్రరీ, పిల్లలకు విజ్ఞాన విహారయాత్రలు వెచ్చించిన అంశాలను వాటిపై చర్చించారు.జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పీఎం విశ్వకర్మ పథకం సమర్థవంతంగా అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. నేషనల్ హైవే ద్వారా చేపట్టిన మెదక్ సిద్దిపేట రోడ్డు, స్టేజ్ వన్ ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంలో నేషనల్ హైవే, ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు గుమ్మడిదలహ నర్సాపూర్ మెదక్ నేషనల్ హైవే 765 డి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు జిల్లా సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో అంగన్వాడి సెంటర్స్ ద్వారా చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని బాల్య వివాహాలను నిర్మూలించడానికి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు సుకన్య సమృద్ధి యోజన పథకం 40 నందిని ఎన్రోల్మెంట్ చేయడం జరిగిందని, ఐసిడిఎస్

టీచర్ల ద్వారా పదవ తరగతిలో పాసైన విద్యార్థినీ విద్యార్థులను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు సంక్షేమ శాఖ అధికారి హైమావతి ఎంపీ గారికి వివరించగా అంగన్వాడీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బలోపేతం చేసే దిశగా ముందుకు పోవాలన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతోమోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలనిజిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 5,000 మంది పాపులేషన్ ఉన్న గ్రామపంచాయతీని గుర్తించి, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి

సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో పాటు, వీధిలైట్లు కూడా సోలార్ తో వెలిగే విధంగా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య వివరించగా

ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన అనేదిహభారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ పథకంహాఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15, 2024న ప్రారంభించారు. ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారని సమర్థ నిర్వహణకు తగ సూచనలు చేశారు. విద్యుత్ శాఖ ద్వారా ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్మెంట్ పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు .

ఇరిగేషన్ శాఖ ద్వారా ట్రిబుల్ ఆర్ పథకం అమలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా , భూగర్భ జల శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాల పరిస్థితి, గ్రౌండ్ వాటర్ తగ్గకుండా తీసుకోవాల్సిన చర్యలు, అన్ని ఇండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో మున్సిపాలిటీల పనితీరు శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తదితర విషయాలపై సమావేశాల ద్వారా చర్చించుకుని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని కేంద్ర అభివృద్ధి పథకాల కార్యక్రమాల పురోగతిపై చర్యలు తీసుకుంటామన్నారు.10 వ తరగతి లో మంచి రిజల్ట్ వచ్చిందని,బాల్యవివాహాలను, డ్రాప్ అవుట్లను అరికట్టేందుకు పదవ తరగతి పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# అడుగంటిన భూగర్భజలాలు.. ముంచుకొస్తున్న నీటి ఎద్దడి

సత్యమేవ జయతే - రంగారెడ్డి

రంగారెడ్డి : యాలాల మండల పరిధిలోని గ్రామాలలో నీటి సమస్య ఉధృతమౌతుంది. నెల రోజుల క్రితం వరకు భూగర్భ జలాలు అడుగంటాయి. దీంతో వేసిన పంటలను ఎలా రక్షించుకోవాలో తెలియక, చేసేదేమిలేక పశువులను మేపిన సంగతి మరవకముందే తాగునీటి సమస్యతో బిందెలతో కుస్తి పడుతూ ట్యాంకర్ల వద్ద యుద్ధ సన్నివేశాలను నేడు చూసే స్థితి వచ్చింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో గ్రామ గ్రామాణ మిషన్ భగీరథ నీటిని ప్రతి రోజు అందించేవారు. కానీ ఇప్పుడు దానికి పూర్తి విరుద్ధంగా ఇష్టారీతిన రోడ్డకు ఇరువైపులా అభివృద్ధి పేరుతో అధికారులు చేస్తున్న హడావిడి చర్యలతో మిషన్ భగీరథ పైప్‌లు ఎక్కడి కక్కడ పగిలిపోతున్నాయి. పగులగొట్టేటప్పుడు చూపుతున్న ఆతురత, ఆసక్తి వాటిని మరమ్మత్తులు చేయడంలో చూపకపోవడంతో గ్రామాలలో 4.5 రోజుల తరబడి మంచి నీరు అందడంలేదు. ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలు తీర్చలేని ప్రభుత్వం ఎందుకంటూ గ్రామాలలో ప్రజలు [illegible]

- ఒక గల్లీకి కూడా సరిపోతలేవు: మహమ్మద్ ఆరీఫ్

15, 20 రోజుల కొకసారి మిషన్ భగీరథ నీళ్లు బందయిపోతున్నయ్. ఇలా బందయినప్పుడు నాలుగైదు రోజులు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. బోర్లు పనిచేయడం లేదు. దాంతో ట్యాంకర్లతో నీటిని అందిస్తున్నాం. ట్యాంకర్ నీళ్లు ఒక వైపు అందిస్తే మరో వైపు నీళ్లు అందడం లేదు. ఒక గల్లీకి కూడా సరిపోతలేవు.

- అనుడే తప్ప ఏమి చేయలే

నాలుగు రోజుల నుంచి నీళ్లు వస్తలేవని గొల్ల లక్ష్మమ్మ అనే మహిళ చెప్పారు. చానా తిప్పలౌతుంది. మొదలే ఎండాకాలం. ఎట్లనో ఏమో%ా% ఏమి చేయాలో అర్థం కావడం లేదు. ఇట్ల తిప్పలు ఎప్పుడు పడలే. పైపులు పగిలినయి అంటుండ్రు. మంచిగ చేయించచ్చుగా.. ఎందుకు చేస్తలేరో తెలియడం లేదు. సార్లు వస్తరు. చేయిస్తమంటరు. పోతరు. అనుడే తప్ప ఏమి చేయలే.

- బోర్లల్ల నీళ్లు లేవు

ట్యాంకర్ల నీళ్లే మాకు గతి, నాలుగు రోజుల నుంచి నీళ్లు రావడం లేదని మ్యాదరి బాలప్ప అన్నారు. గల్లీకి ఒక ట్యాంకర్ వస్తే సరిపోవడండం లేదు. హరిజన్‌వాడ, ఎస్సీ కాలనీ, తెలుగు గడ్డ ప్రాంతాలలో నీటి ఎద్దడి అధికంగా ఉంది. ఎన్ని సార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదు. బోర్లల్ల నీళ్లు లేవు. భూగర్భ జలాల అడుగంటినయి.వెంటాడుతున్న నీటి కటకట ఇందిరమ్మ కాలనీ వాసులను ఉక్కిరి బిక్కిరి చేసింది. నల్లా నీళ్లు రాక ట్యాంకర్లతో నీళ్లు కొనలేక పడుతున్న ఆవేశం కట్టలు తెంచుకుంది. కదం తొక్కిన ఇందిరమ్మ కాలనీ వాసులు కాళీ బిందెలతో రోడ్డెక్కారు. 'ఈ పనికి మాలిన ప్రభుత్వం పాడుగాను' అంటూ నినాదాలు చేస్తూ తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ మండలం లాల్‌గడి మలక్‌పేట్ ప్రజలది దీన పరిస్థితి. గత 20 రోజులుగా మంచి (నల్లా) నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న కాలనీ వాసులు గురువారం కదం తొక్కారు.

ఖాళీ బిందెలతో గ్రామ పంచాయతీ ముందు నిరసన చేపట్టారు. ప్రభుత్వం, అధికారుల పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెతారు. ఏ గ్రామంలో లేని నీటి సమస్య లాల్ గడి మలక్‌పేట్‌లోనే ఎందుకు వస్తున్నదని పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డిని గ్రామస్తులు నిలదీశారు. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ గ్రామంలో నీటి సమస్య తలెత్తుతున్నదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల కాలనీకి నీటి సమస్య ఉందన్నారు. దాదాపు 20 రోజులగా నీళ్ల సమస్య ఉందనన్నారు.నీటి సమస్యను వివరిస్తే రోజుకో ట్యాంకర్ కాలనీ మొత్తానికి నీటిని పంపి చేతులు దులుపు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు, ట్యాక్సులు కట్టకపోతే నల్లా కనెక్షన్లు కట్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తారని, నెల రోజుల నుంచి నీరు సరిగా రావడం లేదని ఫిర్యాదు చేస్తే పట్టించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు నీటి సమస్య పరిష్కరించకుంటే ఎంతదూరమైన పోయి ధర్నా చేస్తామని హెచ్చరించారు. నిరసన విషయం తెలుకుని వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి రావాల్సిన నీళ్లు సరిగా రావడం లేదని, వచ్చిన నీళ్లనే సర్దుబాటు చేస్తున్నామని చెప్పారు.






## సేంద్రియ ఎరువుల తోనే భూస్వారం పెరుగుతుంది : డాక్టర్ శ్రీదేవి

సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : రైతులు వ్యవసాయ భూముల్లో రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులు వాడడంతో భూసారం పెరిగి పంటలు అధిక దిగుబడి వస్తుందని డాక్టర్ ఎస్ శ్రీదేవి అన్నారు. బుధవారం తొగుట మండలంలోని గుడికందుల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతులకు సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ శ్రీదేవి మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల వాడకం నేల సంరక్షణ చర్యలను రైతులు తీసుకోవాలని సూచించారు. పంటల మార్పిడి వల్ల పంటలకు తెగుళ్లు రాకుండా ఉంటాయని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రమాదేవి, ఉమారాణి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గాం ఘటనకు ప్రతికార చర్యే

## ఆపరేషన్ సింధూర్ : సట్టు తిరుమలేశ్



సత్యమేవ జయతే - నల్లగొండ

నల్లగొండ : పహాల్గాం ఘటనకు ప్రతికార చర్యే ఆపరేషన్ సింధూర్ అని బీఆర్ఎస్ రాజాపేట మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో ఆపరేషన్ సిందూర్‌కు సంఘీభావంగా బీఆర్ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదం అంతమొందించేందుకు ఉక్కుపాదం మోపాలన్నారు. జై భారత్ జై జవాన్, పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, చింతలపూడి వెంకటరామిరెడ్డి. చింతలపురి భాస్కర్ రెడ్డి, ఎర్రగోకుల జస్వంత్, భోగ హరినాథ్, సంధిలా భాస్కర్ గౌడ్, బెడిదే వీరేశం, యమ్మ భాస్కర్, సందెల వెంకటేశం, మోత్కుపల్లి బాలకృష్ణ, గంధ మల్ల సురేశ్, వరిమడ్ల సురేశ్ పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి :

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



సత్యమేవ జయతే - మల్కాజ్‌గిరి

మల్కాజ్‌గిరి : ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి పనులను చేపడుతున్నదని, వీటి అమలు విషయంలో ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో రాజీ లేదని గుర్తించి అధికారులు ముందుకు సాగాలన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని అల్వాల్‌లో అభివృద్ధి పనులపై స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఆయా విభాగాల అధికారులతో కలిసి గురువారం పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లోని ఆర్సీసీ బాక్స్ కల్వర్టు , పుట్‌బాల్ గ్రౌండ్ రోడ్డు క్రాసింగ్ నుండి బీహెచ్ఈఎల్ కాలనీ ఎగ్జిస్టింగ్ బాక్స్ డ్రైన్ లయోలా కాలేజీ రోడ్డు వరకు బాక్స్ డ్రైన్ జాయింట్ పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించి వెంటనే పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. వివిధ కాలువల నిర్మాణాలు, విద్యుత్ సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇంజనీరింగ్, జలమండలి విభాగాలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ శ్రీకాంత్, డీఈ రఘు, ఏఈ రవళి, జలమండలి జనర్ మేనేజర్ సునీల్, క్రిష్ణమాచారి, రమేష్, డీఈ సుబ్బారెడ్డి, ఏడీఈ రామాచారి, 33 కేవి డిఈ సపునీల్, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, లక్ష్మన్, శోభన్, పరమేష్, శ్రీనివాస్, అరుణ్, సురేష్, శరణ్ గిరి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీలను కాదు..పేదల బాధలను పట్టించుకోండి : సీఎంకు సీపీఐ నారాయణ సూచన



సత్యమేవ జయతే - రంగారెడ్డి

రంగారెడ్డి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందాల పోటీలో బిజీగా ఉన్నాడని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూరు సమీపంలోని రావినారాయణరెడ్డి కాలనీలో గతనెల కాలిపోయిన గుడిసెలను ఎమ్మెల్సీ సత్యం , సీపీఐ నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం విజయవాడకు చెందిన పాపులర్ షూ మార్ట్, పలువురి సహకారంతో బాధితులకు బ్లాంకెట్‌లు, టవళ్లు, బకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సీఎం అందాల పోటీల్లో బిజీగా ఉన్నాడు. బాగా డబ్బులు ఉండి, సగం డ్రెస్సులు వేసుకుని అందాల పోటీలకు వస్తుంటారు. మనం డబ్బులు లేకపోయినా నిండుగా బట్టలు వేసుకుంటాం. అందాల పోటీల నుంచి ఇటు చూసి పేదోళ్లు అనుభవిస్తున్న బాధలు కూడా చూడండని సీఎంకు సూచించారు. అందాల పోటీలకు కోట్లు ఖర్చు చేస్తున్నారు. వీటిలో 10శాతం ఖర్చుపెడితే గుడిసెలు వచ్చేస్తాయని పేర్కొన్నారు.

అందాల పోటీల్లో పాల్గొనేటోళ్లు అందాలు చూపించి వెళ్లిపోతరు. వాళ్లకు ఓట్లు ఉండవు. కానీ, ఇక్కడి పేదోళ్లకు ఓట్లు ఉంటయి. ఓటేసేటోళ్లను చూడయ్య అంటూ హితవు పలికారు. అయినోనికి ఆకుల్లో, కానోనికి కంచాల్లో పెడతామంటారు. అలా పెట్టడం సరికాదని సూచించారు. అందాల పోటీలు ప్రారంభమయ్యేలోపు గుడిసెలతోపాటు సర్వం కోల్పోయిన నిరుపేదలకు దుస్తులు, ఇతర వస్తువులు సాయం చేయాలని డిమాండ్ చేశారు. కష్టనష్టాలకు ఓర్చి గుడిసెల్లోనే జీవిస్తున్న నిరుపేదలకు సీపీఐ అండగా ఉంటుందన్నారు.

రావినారాయణరెడ్డి కాలనీలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ పక్కాగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్సీ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలిపోయిన గుడిసెల్లో ఎంతోమంది పేద విద్యార్థుల సర్టిఫికెట్లు కూడా బూడిదయ్యాయని, వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆందోజ్ రవీంద్రాచారి, పాలమాకుల జంగయ్య, ముత్యాల యాదిరెడ్డి, పానుగంటి పర్వతాలు, పబ్బతి లక్ష్మణ్, అజ్మీర్ హరిసింగ్‌నాయక్, నర్సింహ, యాదగిరి, నవనీత, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌పేటలో బంగారం షాపులో చోరీ.. ముగ్గురు అరెస్ట్



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బంగారం దుకాణంలో చోరీకి పాల్పడిన ముగ్గురుని పోలీసులు అరెస్టు చేశారు. డీఐ హాఫీజ్ ఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీ మొఘల్‌పురాకు చెందిన సయ్యద్ ఆరిఫ్ ఉద్దీన్ (40), షేక్ అహ్మద్ ఉద్దీన్(45), నసీమా బేగం(40), కయాం సుల్తానా(70) కలిసి ఈ నెల 5న అంబర్‌పేట తిరుమలనగర్‌లోని భవన్ లాల్ బంగారం షాపునకు వెళ్లారు. అధిక బరువు గల బంగారు గాజులు చూపించాలని కోరారు. ఒక ట్రేలో బంగారు గాజులు చూపిస్తుండగా షాపు యజమాని దృష్టి మళ్లించి రూ. 2 లక్షల విలువగల బంగారు గాజులు దొంగతనం చేసి దానికి బదులుగా రోల్డ్ గోల్డ్ బంగారు గాజులను అక్కడ ఉంచి ఉడాయించారు. ఇది గమనించిన యజమాని అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల పుటేజీలను పోలీసులు పరిశీలించారు. దొంగతనానికి పాల్పడ్డ నిందుతుల్లో ముగ్గురిని గురువారం అరెస్ట్ చేసి, చోరీకి గురైన బంగారు గాజులను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

# భారతదేశం క్షిపణులను పాకిస్తాన్ ఎందుకు ఆపలేకపోయింది?



భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి భారతదేశం ప్రతీకారం తీర్చుకుంది. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది అమాయక పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. అయితే, పాకిస్తాన్ భారతదేశ క్షిపణులను ఎందుకు ఆపలేకపోయిందో.. దాని బలహీనత ఏమిటో మీకు తెలుసుకుందాం.భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి భారతదేశం ప్రతీకారం తీర్చుకుంది. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది అమాయక పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. భారతదేశ త్రివిధ సైన్యాలు సంయుక్తంగా నిర్వహించిన మిషన్‌లో, పాకిస్తాన్ తోపాటు 9 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులతో దాడి చేసి ధ్వంసం చేశాయి. ఈ మొత్తం ఆపరేషన్‌కు 'ఆపరేషన్ సిందూర్' అని పేరు పెట్టారు. అయితే, పాకిస్తాన్ భారతదేశ క్షిపణులను ఎందుకు ఆపలేకపోయిందో.. దాని బలహీనత ఏమిటో మీకు తెలుసుకుందాం.ఇజ్రాయెల్ దేశానికి చెందిన ఐరన్ డోమ్, డేవిడ్ స్లింగ్ అని కూడా పిలువబడే విడ్స్ స్లింగ్ వంటి చాలా బలమైన వాయు రక్షణ వ్యవస్థలను కలిగి ఉన్న దేశాలు ప్రపంచంలో చాలా ఉన్నాయి. వీటిని అడ్వాన్స్‌డ్ మిస్సైల్ షీల్డ్ అని కూడా అంటారు. ఇజ్రాయెల్ వద్ద ఉన్న ఈ వైమానిక రక్షణ వ్యవస్థలు ఇరాన్, హౌతీ తిరుగుబాటుదారుల డ్రోన్ దాడులు, క్షిపణి దాడులను గగనతలంలో కూల్చి వేస్తాయి. యుద్ధ సమయంలో, ఏ దేశ భద్రతకైనా వాయు రక్షణ వ్యవస్థ అత్యంత ముఖ్యమైన కవచం. ఇది దేశంపై దాడి చేయడానికి వచ్చే రాకెట్లు, క్షిపణులు, డ్రోన్లు, ఫైటర్ జెట్‌లను అడ్డగించి, వాటిని గాలిలోనే నాశనం చేస్తుంది. ఆపరేషన్ సిందూర్‌లో భారతదేశం హామర్, స్కాల్ప్ క్షిపణులను ఉపయోగించింది .మీడియా కథనాల ప్రకారం, పాకిస్తాన్ స్వల్ప-శ్రేణి, మధ్యస్థ-శ్రేణి, దీర్ఘ-శ్రేణి ఉపరితలం నుండి ఉపరితల క్రూయిజ్, బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకునే గగనతల రక్షణ సామర్థ్యాలను కలిగి ఉంది. అయితే, గగనతలం నుండి ఉపరితల క్షిపణుల విషయానికి వస్తే, పాకిస్తాన్ వద్ద ఎటువంటి గగనతల రక్షణ వ్యవస్థ లేదు. భారతదేశం ఉపయోగించే స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణి గాలి నుండి ఉపరితలానికి ప్రయోగించే క్షిపణి. దీనిని ఫ్రాన్స్, బ్రిటన్ సుదూర క్రూయిజ్ క్షిపణి అయిన %% తయారు చేసింది. దీనితో పాటు, హామర్ క్షిపణి కూడా గాలి నుండి ఉపరితల క్షిపణి, దీనిని ఫ్రెంచ్ కంపెనీ మీడియం దాడి కోసం అభివృద్ధి చేసింది.పాకిస్తాన్ వద్ద చైనా %ను%-9 వైమానిక రక్షణ వ్యవస్థ మాత్రమే ఉంది. దీనిని భారతదేశం ఈరోజు అంటే మే 8న హార్పీ డ్రోన్ ఉపయోగించి ధ్వంసం చేసింది. అదే సమయంలో, భారతదేశం వద్ద రష్యాకు చెందిన ఆధునిక %వా%-400 వైమానిక రక్షణ వ్యవస్థ ఉంది. ఇది పాకిస్తాన్ కు చెందిన %ను%-9 వైమానిక రక్షణ వ్యవస్థ కంటే చాలా అధునాతనమైనది. అందుకే ఆపరేషన్ సింధూర్ ఎలాంటి అడ్డంకి లేకుండా విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చింది భారత సైన్యం.

# నూతన పోప్‌గా కార్డినల్ రాబర్ట్ ప్రివోస్ట్... అమెరికా నుంచి తొలి పోప్!

క్యాథలిక్ క్రైస్తవుల మత గురువుగా, నూతన పోప్ గా అమెరికాకు చెందిన కార్డినల్ రాబర్ట్ ఫ్రాన్సిస్ ప్రీవోస్ట్ ఎన్నికయ్యారు. ఆయన లియో-14 పేరుతో బాధ్యతలు స్వీకరించనున్నారు. సిస్టీన్ చాపెల్ పైనుంచి తెల్లటి పొగ వెలువడటంతో, కాన్‌క్లేవ్ రెండో రోజే నూతన పోప్ ఎన్నిక పూర్తయినట్లు సంకేతాలు వెలువడ్డాయి. 69 ఏళ్ల ప్రీవోస్ట్, చరిత్రలో పోప్‌గా ఎన్నికైన తొలి అమెరికన్ కావడం విశేషం.కాగో, ఇల్లినాయిస్‌కు చెందిన ప్రీవోస్ట్, ప్రపంచవ్యాప్త అనుభవమున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన తన వృత్తి జీవితంలో ఎక్కువ భాగం దక్షిణ అమెరికాలో మిషనరీగా గడిపారు. పెరూలో బిషప్‌గా కూడా సేవలందించారు. ఇటీవలి కాలం వరకు వాటికన్‌లో బిషప్‌ల నియామకాలకు సంబంధించిన కీలక కార్యాలయానికి ఆయన నాయకత్వం వహించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న 140 కోట్ల మంది క్యాథలిక్‌లకు ఆయన ఆధ్యాత్మిక మార్గదర్శిగా వ్యవహరించనున్నారు. పోప్ ఫ్రాన్సిస్ చేపట్టిన సంస్కరణలను లియో-14 కొనసాగిస్తారని భావిస్తున్నారు.దాదాపు దశాబ్దకాలం పాటు పెరూలోని ట్రుజిల్లోలో పనిచేసిన ప్రీవోస్ట్, ఆ తర్వాత 2014 నుంచి 2023 వరకు పెరూలోని మరో నగరమైన చక్లాయోకు బిషప్‌గా వ్యవహరించారు. ఆయనకు 2015 నుంచి పెరూ పౌరసత్వం కూడా ఉంది. "నేను ఇప్పటికీ నన్ను ఒక మిషనరీగానే భావిస్తాను. ప్రతి క్రైస్తవుడిలాగే, ఎక్కడున్నా సువార్తను ప్రకటించడమే నా కర్తవ్యం" అని బిషప్‌ల డికాస్టరీకి నాయకుడైన తర్వాత వాటికన్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.

పోప్‌గా ఎన్నికైన అనంతరం సెయింట్ పీటర్స్ బేసిలికా ప్రార్థనామందిరం బాల్కనీ నుంచి తొలిసారిగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన పోప్ లియో-14, "మీ అందరికీ శాంతి కలుగుగాక" అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "ఇది పునరుత్థానం చెందిన క్రీస్తు తొలి పలుకులు, దేవుని కోసం తన జీవితాన్ని అర్పించిన మంచి కాపరి మాటలివి. ఈ శాంతి సందేశం మన హృదయాల్లోకి, మన కుటుంబాల్లోకి ప్రవేశించాలని నేను ఆకాంక్షిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ సమయంలో బాల్కనీ కింద గుమికూడిన జనసందోహానికి అభివాదం చేస్తూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియలో 133 మంది ఓటు హక్కు కలిగిన కార్డినల్స్ పాల్గొన్నారు. వారిలో ఎవరైనా పోప్‌గా ఎన్నిక కావాలంటే మూడింట రెండొంతుల ఓట్లు సాధించాల్సి ఉంటుంది.

# చేతకాని తనంతో రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్న ప్రభుత్వం : ఎర్రబెల్లి దయాకర్‌రావు




సత్యమేవ జయతే - వరంగల్

వరంగల్ : రాష్ట్రాన్ని సమర్థవంతంగా పరిపాలించడం చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీయిస్తున్నదని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఐనవోలు, వర్ధన్నపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందనేవిధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని చెప్పడం వల్ల అనేక పరిశ్రమలు, పెట్టుబడిదారులు వెనకడుగు వేస్తున్నారని అన్నారు.

దీనివల్ల రానున్న రోజుల్లో నిజంగానే తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయే ప్రమాదం ఉందన్నారు. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన కూడా పదేళ్లపాటుగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా సమర్థవంతగా పనిచేయడం జరిగిందన్నారు. అనేక పరిశ్రమలు తెలంగాణకు వచ్చి పారిశ్రామిక ప్రగతి సాధించిందన్నారు. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత క్రమంగా రాష్ట్రం అనేక ఇబ్బందుల్లో పడిపోతున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహా మంత్రులు కేవలం దోచుకోవడం, దాచుకోవడంతోనే సరిపుచ్చుకుంటున్నారని అన్నారు.

రాష్ట్రంలో తిరిగి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. అలాగే ఉగ్రవాదంపై భారత సైన్యం చేస్తున్న యుద్ధానికి మద్దతుగా బీఆర్ఎస్ చేపట్టిన ర్యాలీలో మాజీ మంత్రి దయాకర్‌రావు జాతీయ జెండా పట్టుకొని పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని సమూలంగా తుదముట్టించేందుకు భారతసైన్యానికి దేశ ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తూ రాజకీయాలను పక్కన బెట్టాలని కోరారు.

# చాంద్రాయణగుట్టలో హైడ్రా కూల్చివేతలు.. అడ్డుకున్న స్థానికులు.. తీవ్ర ఉద్రిక్తత




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : హైదరాబాద్‌లో హైడ్రా మరోసారి కూల్చివేతలు ప్రారంభించింది. మంగళవారం గచ్చిబౌలి, గాజుల రామారంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో ఆక్రమణలను తొలగించిన హైడ్రా అధికారులు.. బుధవారం పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం బండ్లగూడలో కూల్చివేతలు చేపట్టారు. అక్బర్‌నగర్ ప్రాంతంలోని సర్వే నంబర్లు 303 నుంచి 306 వరకు ఉన్న ప్రభుత్వ భూమిలో 2 వేల గజాల మేర కబ్జాకు గురైన స్థలంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

తాజాగా చాంద్రాయణగుట్టలోని అక్బర్ నగర్‌లో ప్రభుత్వ స్థలంతోపాటు రోడ్లు, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి నిర్మించిన షాపులను హైడ్రా సిబ్బంది కూల్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వెనక్కి వెళ్లిపోవాలని, తమ ఏరియా జోలికి రావొద్దని పాతబస్తీ వాసులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. జేసీబీలు, హైడ్రా సిబ్బందిని అడ్డుకున్నారు. హైడ్రాకు, రంగనాథ్‌కు వ్యతిరేకంగా ఎంఐఎం కార్పొరేటర్లు నిరసన వ్యక్తంచేశారు. కొందరు జేసీబీకి ఎదురుగా నిలవగా, మరికొందరు జేసీబీ ఎక్కి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో కూల్చివేతలకు ఆటంకం తలెత్తింది. అయితే నిరసనకారులను పోలీసులు అరెస్టు చేసి అక్కడినుంచి తరలించారు.

# ఆపరేషన్ సిందూర్ కి ప్రేరణ అదేనా? హనుమంతుడితో సంబంధం ఉందా?




ప్రస్తుతం దేశంలో మాత్రమే కాదు ప్రపంచ వ్యాప్తంగా వినిపిస్తోన్న పేరు ఆపరేషన్ సిందూర్. దాయాది దేశం పాక్ లో ఉన్న ఉగ్రస్తావరాలపై దాడి చేసిన ఆపరేషన్ సింధూర్‌ను పరిశీలిస్తే.. దీనికి ప్రేరణ రామాయణ ఇతిహాసమైన శ్రీ రామ చరిత మానస్ నుంచి తీసుకోబడిందని స్పష్టంగా తెలుస్తుంది. భారత ప్రభుత్వం కూడా ఈ వాస్తవాన్ని అంగీకరించింది. భారత సైన్యం హనుమంతుడి సూత్రాలను అనుసరిస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా ఒక కార్యక్రమంలో అన్నారు. అయితే ఆపరేషన్ సిందూర్ కి రామ చరిత మానస్ కి ఉన్న లింక్ ఏమిటో తెలియజేసే ప్రయత్నం చేస్తున్నాం %ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద సంఘటనకు ప్రతీకారం తీర్చుకోవడానికి.. భారతదేశం మంగళవారం ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారనే వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాదు ఈ ఆపరేషన్ తర్వాత పాకిస్తాన్ ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోంది. అయితే భారత ఆర్మీ ఆపరేషన్ సింధూర్ అనే పేరుతో చర్యలు తీసుకుంది. అయితే నేటి తరానికి ఆపరేషన్ సిందూర్ అనే పేరు కొత్తది అయినప్పటికీ ఆ ఆపరేషన్ పేరు చాలా పాతదని తెలిస్తే ఎవరైనా ఆశ్చర్యపోవచ్చు. దాదాపు 10 లక్షల సంవత్సరాల క్రితం అంటే త్రేతా యుగంలో మొదటిసారిగా ఈ ఆపరేషన్ రామాయణ యుద్ధానికి ముందు అరే రామ-రావణ యుద్ధానికి ముందు జరిగింది.

మహర్షి వాల్మీకి రాసిన రామాయణం, గోస్వామి తులసీదాస్ రచించిన శ్రీ రామచరిత మానస్ ప్రకారం ఈ ఆపరేషన్‌ను మొదట రాముడి ప్రత్యేక దూత హనుమంతుడు నిర్వహించాడు. ఆ సమయంలో ఈ ఆపరేషన్ చాలా కష్టం. ఎందుకంటే లంకకు కాపలాగా రాడార్ వ్యవస్థ (లంకిణి) చాలా బలంగా ఉండేది. లంకిణి దృష్టి దాటిఒక దోమ కూడా తప్పించుకుని లంకలోకి అడుగు పెట్టలేకపోయేది. అటువంటి లంకిణి చాకచక్యంగా తప్పించుకుని హనుమంతుడు లంకలో తన లక్ష్యాన్ని చేరుకున్నాడు. ఇలా లంకలో చేరుకుని సీతమ్మ జాడ కనుగొనేందుకు హనుమంతుడికి 24 గంటల కన్నా తక్కువ సమయం పట్టింది. అదే విధంగా ఇప్పుడు భారత నిఘా సంస్థ పాక్ రాడార్ వ్యవస్థను తప్పించుకుని పాకిస్తాన్‌లోని తన లక్ష్యాలను ఇదే తరహాలో గుర్తించింది. భారతదేశం వెలుపల ఉన్న ప్రసిద్ధ శివాలయాలు.. ఎక్కడంటే..లంకలో అధర్మమైన ప్రదేశాలపై మాత్రమే హనుమంతుడు దాడిలంకలో చేరుకున్న హనుమంతుడు లంకలో ఎవరైతే అధర్మానికి సపోర్ట్ గా నిలబడ్డారో వారికి చెందిన వాటిని మాత్రమే నాశనం చేశాడని రామాయణంలో ఒక కథ ఉంది. న్యాయం మాట్లాడే విభీషణుడితో సహా అనేక మంది భవనాలకు హనుమంతుడు ఎటువంటి నష్టం కలిగించలేదు. ఈ విషయాలను గోస్వామి తులసీదాస్ శ్రీరామ చరిత మానస్‌లో, మహర్షి వాల్మీకి రామాయణంలో పేర్కొన్నారు. తులసీదాస్ రచించిన శ్రీ రామ చరిత మానస్‌లో రావణుడు దూతగా వచ్చిన హనుమంతుడిని పట్టుకుని బంధించినప్పుడు 'నన్ను చంపేవారిని నేను చంపుతాను' అని హనుమంతుడు సమాధానం ఇచ్చినట్లు పేర్కొన్నాడు.ధునాతన సాంకేతిక పరిజ్ఞానం వాడకం విషయానికొస్తే అప్పట్లో కూడా హనుమంతుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినట్లు శ్రీ రామచరిత మానస్‌లో ఒక కథ ఉంది, రాక్షసులు హనుమంతుడి తోకకు వస్త్రం చుట్టినప్పుడు. హనుమంతుడు తన దైవం అయిన శ్రీరాముడితో మానసికంగా శ్రీరాముడితో మాట్లాడి.. ఇప్పుడు ఏమి చేయాలి అంటూ మార్గదర్శకత్వం కోరాడని .. అప్పుడు శ్రీ రాముడు అతనికి లంకను దహనం చేసేందుకు అనుమతి ఇచ్చాడని ఓ కథ. ఇపుడు మనం ఉపయోగిస్తున్న మొబైల్ ఫోన్ ఒకే ఒక్క తరంగంతో పనిచేస్తుంది. అయితే అప్పట్లోనే హనుమాన్ దగ్గర 49 తరంగదైర్ఘ్యాలు కలిగిన ఉపగ్రహం ద్వారా శ్రీ రాముడుతో సంభాషణ చేసినట్లు తులసీదాస్ రాశారు. సీతమ్మ జాడ తెలుసుకునే సమయంలో హనుమంతుడు హరి ప్రేరణతో.. నలభై తొమ్మిది మంది మరుత్తులు తరలివెళ్లారు. ఈ ఆపరేషన్ సిందూర్ పూర్తి చేయడానికి భారత సైన్యానికి 25 నిమిషాలు పట్టింది. అయితే రాముడి అనుమతి పొందిన తర్వాత హనుమంతుడు రాఫెల్ కంటే చాలా రెట్లు వేగంగా వివిధ రకాల వనరులను ఉపయోగించి కేవలం కొన్ని క్షణాల్లోనే మొత్తం లంకను తగలబెట్టాడు. ఈ వాస్తవాలను భారత ప్రభుత్వం బహిరంగంగా అంగీకరించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా ఒక సభలో ప్రసంగిస్తూ ఈ ఆపరేషన్ సిందూర్ హనుమంతుడి సూత్రాలను అనుసరించి జరిగిందని అన్నారు. అయితే ఈ రెండు ఆపరేషన్ల సమయంలో ఖచ్చితంగా తేడా ఉంది. చాతుర్మాస్యం తర్వాత శరదృతువు కాలంలో హనుమంతుడు ఈ ఆపరేషన్ చేసాడు. అయితే భారత సైన్యం వేసవి కాలంలో ఈ ఆపరేషన్ సిందూర్ ని నిర్వహించింది.నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే..

# నిమ్మ పూత దశలో పాటించవలసిన మెళకువలు.!





భారతదేశంలో పండ్ల తోటల సాగులో మామిడి, అరటి తరువాత నిమ్మజాతి పంటలు మూడవ స్థానంలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మ తోటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతున్నాయి. ఈ తోటల్లో మొక్కలకు నీటిని ఎప్పుడు పడితే అప్పుడు అందించడం వల్ల సరైన సమయంలో చెట్లు పూతకు రావడం లేదు అంతేకాకుండా పూతదశలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పండ్లు సరైన రంగు లేకుండా పక్వానికి రాకుండా అవుతుంది.

కాబట్టి రైతులు అధిక దిగుబడిని సాధించడానికి పూత దశలో కొన్ని ముఖ్యమైన యాజమాన్య పద్ధతులను చేపట్టాలి.

సహజంగా నిమ్మజాతి మొక్కలు సంవత్సరం పొడువున పూతను అందిస్తాయి. కానీ అల చేయటం వలన రైతులకు సరైన దిగుబడులు అందవు. కావున ఒక సీజన్ లో మాత్రమే అధిక దిగుబడులను పొందుట కొరకు మొక్కలో ఒత్తిడి పెంచి పూతను తీసుకురావాల్సిన అవసరం వుంది. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మజాతి మొక్కలు మూడు కాలాల్లో పూతకు వస్తాయి. జనవరి – ఫిబ్రవరి (అంబె బహార్ ) జూన్ (మ్రిగ్ బహార్) మరియు అక్టోబర్ (హస్త బహార్) లో పూతకు వస్తాయి. పూత బాగా రావడానికి బహార్ ట్రీట్ మెంట్ రైతులకు ఉపయోగపడుతుంది. కావున జనవరి– ఫిబ్రవరి లో ఎక్కువ పూత కోసం నవంబర్– డిసెంబర్ మాసంలో మొక్కలను నీటి ఎద్దడికి గురి చేయాలి. ఇందుకుగాను నీటి తడులను తగ్గించి డిసెంబర్ మాసంలో పూర్తిగా నీటిని ఆపివేయటం వలన ఆకులు రాలిపోయి పెరుగుదల నియంత్రిస్తుంది. దీని వల్ల చెట్టు నిద్రావస్థలోకి వెళ్లి ఆ తర్వాత అనుకూల పరిస్థితులు వచ్చినపుడు ఎన్నుకున్న సీజన్ బట్టి పిందెలు వస్తుంటాయి. ఆ తరువాత డిసెంబర్ చివరిలో పాదులు చేసి, మట్టి 10 సెం.మీ లోతులో గుల్ల చేసి, 30 కిలోల పశువుల ఎరువు, 500 గ్రా 20:20:0:13, 500 గ్రా యూరియా, 400 గ్రా మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను అందించి నీరు కట్టిన యెడల పూత బాగా వస్తుంది. వేసవిలో అధిక దిగుబడులను పొందడానికి జూన్ లో 50 పి.పి.యం జిబ్బరెల్లిక్ ఆమ్లాన్ని సెప్టెంబర్ లో 1000 పి.పి.యం సైకోసెల్ ద్రావణాన్ని ఆ తర్వాత అక్టోబర్ మాసంలో పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని (10 గ్రా/లీ) పిచికారి చేయాలి. ఇగురు వచ్చిన 10 –15 రోజులకు సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని జింక్ సల్ఫేట్ 5 గ్రా. మాంగనీస్2 గ్రా, మెగ్నీషియం సల్ఫేట్ 2 గ్రా, ఫెర్రస్ సల్ఫేట్ 2 గ్రా, కాపర్ సల్ఫేట్ 3 గ్రా. బోరాక్స్ 1 గ్రా, యూరియా 10 గ్రా, చొప్పున లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. ఇలా చేయడం వలన పల్లాకు వ్యాధిని నివారించవచ్చును.

పిందె బఠాణి సైజులో ఉన్నప్పుడు 1 మి.లీ ప్లానోఫిక్స్ 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. కాయ పెరిగే దశలో 2 కిలోల వేపపిండి, 300 గ్రా. యూరియా, 350 గ్రా మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను చెట్టు ఒక్కింటికి వేసి నీటిని అందించాలి. నిమ్మ కాయ గోలీకాయ పరిమాణంలో ఉన్నప్పుడు మంకు ఆశించకుండా నీటిలో కరిగే గంధకం 3 గ్రా. లీ . లేదా ప్రొపర్ గైట్ 2 మి.లీ . లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఈ విధంగా పూత దశలో తగిన జాగ్రతలు తీసుకోవడం వల్ల రైతులు మంచి దిగుబడిని పొందవచ్చు.

# పెరుగుతున్న గోధుమల ధరలని నియంత్రించడని ప్రభుత్వం కొత్త ప్రయత్నాలు..



మన దేశంలో గోధుమ పంట ఎక్కువ శాతం రైతులు సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం ఎక్కువ వర్షాల కారణంగా పంట దిగుబడి, నాణ్యత తగ్గడంతో ప్రస్తుతం మన దేశంలో గోధుమల ధర పెరుగుతుంది. గత మూడు నెలల క్రితం ధర తక్కువగా ఉండటంతో, ఎక్కువ శాతం రైతులు తాము పండించిన పంటని అమ్మకుండా నిల్వ ఉంచారు. ప్రభుత్వం కూడా రైతులకి సహాయం చేయడానికి నిల్వ పరిమితి 3000 టన్నులకి పెంచారు.

ప్రస్తుతం గోధుమ ధర పెరగడంతో రైతులు తమ పంటని అమ్ముకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ధరల పెరగడాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం గోధుమల నిల్వ పరిమితిని తగ్గిస్తుంది. ప్రభుత్వం గోధుమల వ్యాపారులు, రైతుల కోసం గోధుమల నిల్వ పరిమితిని 2000 టన్నుల నుంచి 3000 టన్నుల వరకు ఈ సంవత్సరం జూన్ నెలలో పెంచారు.

కానీ ప్రస్తుతం పెరుగుతున్న ధరలు చూసి ప్రభుత్వం మళ్ళీ ఈ నిల్వ పరిమితిని 2000 టన్నులకి తగ్గించింది. దీని వల్ల వ్యాపారాలు, రైతులు, సామాన్యులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం గోధుమలు ఒక క్వింటాల్ ధర 2550 రూపాయలు ఉంది. మన దేశంలో గోధుమ పంట లభ్యత తగ్గడంతో రష్యా దేశం నుంచి దిగుమతి చేస్తున్నారు. గోధుమల నిల్వ సంస్థలు, గోధుమ స్టాక్ వ్యాపారాలు వారి దగ్గర ఉన్న నిల్వ శాతాన్ని ప్రతి రోజు ఈ పోర్టల్ లో నమోదు చేయాలి అని ప్రభుత్వం నిర్మాణం తీసుకుంది. ప్రతి శుక్రవారం ఈ పోర్టల్ సమాచారాన్ని నిత్యావసర వస్తువుల చట్టం తనిఖీ చేసి వ్యాపారుల పై చర్యలు తీసుకుంటారు. వ్యాపారాలు వారి పరిమితి కంటే ఎక్కువ స్టాక్ నిల్వ చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్టాక్ పరిమితిని పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ధరలను నియంత్రించేందుకు, మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా ఎక్కువ పరిశీలిస్తామని ప్రభుత్వం తెలిపింది.

# పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు



పనస పండు పరిపక్వం చెందినప్పుడు ప్రజలు దీనిని తింటారు. అయినప్పటికీ పండు యొక్క తీపి గుజ్జును దాని అత్యంత పాడైపోయే స్వభావం వలన ఎక్కువ కాలం నిల్వ ఉంచలేరు. అందువల్ల, ప్రతి సంవత్సరం పండు పండిపోయిన తర్వాత అత్యధిక నష్టం వాటిల్లుతుంది.

ప్రస్తుతం, వివిధ ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తుల ఉత్పత్తి ప్రోటోకాల్‌ను ప్రామాణీకరించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇవన్నీ ప్రమాణం ప్రకారం ఉంటాయి. అందువల్ల వ్యవస్థాపకులు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి చిన్న-స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించవచ్చు.

**పనసతో విలువ ఆధారిత ఉత్పత్తులు :** దపనస తొనలు, విత్తనాలను ఉపయోగించి వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయవచ్చును. అందులో ముఖ్యంగా పనస పచ్చడి, పనస అప్పడాలు, పనస చిప్స్, జామ్, స్క్వాష్, గుజ్జు, హల్వా, భజ్జీ,తొనల పొడి, చాక్లెట్స్, పనస తాంద్ర మొదలుగు వస్తువులు తయారు చెసే విధానం గురుంచి తెలుసుకుందాం.

**1. పనస పచ్చడి :**

**కావాల్సిన పదార్థాలు :**

పనస పండు (సగం పక్వానికి వచ్చింది)– 1 కిలో
వెల్లుల్లి – 100 గ్రా.
అల్లం – 100 గ్రా.
పచ్చిమిర్చి – 100 గ్రా.
శనగపిండి / శెనగపిండి – 50 గ్రా.
ఎండుమిర్చి – 2 టేబుల్ స్పూన్లు
ధనియాల పొడి – 1 టీ స్పూను
కరివేపాకు – 2–3 రెబ్బలు
నూనె – 1/2 లీటరు
వెనిగర్ – 200 మి.లీ
ఆవాలు పొడి – 2 టీస్పూన్లు
జీలకర్ర – 1 టేబుల్ స్పూన్
మెంతులు – 1 టేబుల్ స్పూన్
ఉప్పు – రుచికి తగినంత
పంచదార – రుచికి తగినంత.

పూర్తిగా పరిపక్వత చెందని పనస పండును ఎంచుకొని. ఆకుపచ్చని (బాహ్య రిండ్) తొలగించాలి, తర్వాత పనస పండును విత్తనాలతో పాటు పెద్ద ముక్కలుగా కట్ చేసుకోవాలి. పనస ముక్కలను మరుగుతున్న నీటిలో మెత్తబడే వరకు ఉడికించాలి. పనస ముక్కలను వడకట్టి, వాటి పైన ఉప్పు చల్లి,ఒక ప్లేట్ లో ఆరబెట్టి పక్కన పెట్టి చల్లార్చుకోవాలి. బాణలిలో 2–3 టీస్పూన్ల నూనె వేడి చేసి అందులో ఆవాలు, సోంపు, మెంతులు, వేయించాలి. వేయించిన మసాలా దినుసులను చల్లార్చి మెత్తగా పొడి చేసుకోవాలి. వెడల్పాటి బాణిలో నూనె వేడిచేసి పసుపు, కారం, ఇంగువ వేసి వేయించాలి. స్టవ్ ఆఫ్ చేసి పైన గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేయాలి. నూనె చల్లారిన తర్వాత, ఎండిన పనస ముక్కలు వేసి, తరువాత వెనిగర్ వేసి బాగా మిక్స్ చేసి శుభ్రమైన డ్రై స్టెరిలైజ్డ్ బాటిల్‌లో భద్రపరుచుకోవాలి.

# కొర్ర సాగు మేల్కైన యాజమాన్య పద్ధతులు.!



చిరుధాన్యపు పంటలలో కొర్ర ప్రధానమైనది మరియు నేటి జీవన శైలిలో పౌష్టికాహారంలో ముఖ్య పాత్రను పోషిస్తుంది. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వర్షాధార మెట్టసాగుకు అనుకూలమైన పంట. కొర్ర సాగు వల్ల రైతుకు ఆహార, పోషక మరియు ఆదాయ భద్రతతో పాటు పర్యావరణ సంరక్షణ మరియు వినియోగదారునికి ఆరోగ్య భద్రత కూడా సమకూరుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలు కొర్రసాగు చేయడంలో ముందంజలో ఉన్నప్పటకీ సరాసరి సగటు దిగుబడి తక్కువగా ఉంది. కావున స్థానికంగా ఉపయోగిస్తున్న సాధారణ రకాలకు బదులుగా నూతన వంగడా లను మరియు మెట్టసాగులో మంచి మెళకువలు పాటిస్తే కొర్రలో అధిక దిగుబడులను మరియు నిఖర ఆదాయం పొందవచ్చు.

**నేలలు :** తేలిక నుండి మధ్యరకం నేలలు బాగా అనుకూలమైనవి. మురుగు నీటి పారుదల సౌకర్యం గల నల్లరేగడి నేలలు కూడా అనుకూలం.

**నేలల తయారీ :** నేలను 2–3 సార్లు మెత్తగా దుక్కి చేసి చదును చేసుకొని విత్తటానికి నేలను సిద్ధం చేసుకోవాలి.

**విత్తే సమయం :** సాధారణంగా కొర్రను వర్షధారపు పంటగా జూన్, జూల్కై మాసంలో విత్తుకోవచ్చు. కాని ఖరీఫ్ వర్షాలు ఆలస్యంగా కురిసినప్పుడు కొర్ర ఒక ప్రత్యామ్నాయ పంటగా ఆగష్టు రెండవ పక్షంలో కూడా విత్తుకొని మంచి దిగుబడులు పొందవచ్చు. వేసవి పంటగా అయితే జనవరి మాసంలో విత్తుకోవచ్చు.

**విత్తన మోతాదు :** సరాసరి ఒక ఎకరాకు వరుసల్లో నాటడానికి 2 కిలోల విత్తనము మరియు వెదజల్లుటకు 4–7 కిలోల విత్తనము సరిపోతుంది. విత్తనం చల్లిన తరువాత బల్లతోగాని, చెట్టుకొమ్మతోగాని, నేలను చదును చేయాలి. లేనిచో విత్తనానికి తగినంత తేమ లభించక మొలకశాతం తగ్గుతుంది.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 3 గ్రా. థైరామ్ లేదా మాంకోజెబ్ లేదా 2 గ్రా. ట్రైసైక్లోజోల్‌తో విత్తనశుద్ధి చేసుకొన్నట్లయితే విత్తనాల ద్వారా సంక్రమించే శిలీంధ్రాలు రాకుండా కాపాడుకోవచ్చు మరియు లేత దశలో మొక్కలను తెగులు బారినుండి కాపాడుకోవచ్చు.

**విత్తే పద్ధతి :** వరుసలకు మధ్య 22.5 సెం.మీ., మొక్కల మధ్య 7.5 సెం.మీ. దూరం ఉండేటట్లు సుమారు 2.0 సెం.మీ. లోతులో విత్తనం గొర్రుతో విత్తుకోవాలి. లోతులో పడిన విత్తనం మొలకెత్తకుండా కుళ్ళి చనిపోతుంది. అవసరం మేరకు విత్తిన రెండు వారాల లోపు ఒత్తు మొక్కలను తీసి, లేనిచోట నాటుకోవాలి. ఎకరాకు 2 లక్షల 37 వేల మొక్కలు ఉండేటట్లు చూసుకోవాలి.

పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు

**ఎరువులు :** ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువు వేసి ఆఖరి దుక్కిలో కలియదున్నాలి. ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఆఖరి దుక్కిలో వేయాలి. అలాగే 16 కిలోల యూరియాను విత్తనాలను విత్తే సమయంలో, 36 కిలోల యూరియాను 25–30 రోజుల తరువాత వేసినచో పంటకు కావలసిన నత్రజని, భాస్వరము అందుతాయి.

**అంతర పంటలు :**

కొర్ర :కంది/సోయాచిక్కుడు– 5:1, కొర్ర : వేరుశనగ–2:1 నిష్పత్తి.

**కలుపు నివారణ, అంతర కృషి :** విత్తిన రెండు వారాల లోపుగా ఒత్తు మొక్కలను తీసివేయాలి. విత్తిన 30 రోజుల వరకు పంట పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి లేదా ఐసోప్రోటూరోన్ 400 గ్రాములను 200 లీటరు నీటికి కలిపి విత్తిన వెంటనే లేదా 2 రోజుల లోపల తడిపై పిచికారి చేయాలి.

**నీటి యాజమాన్యం :** కొర్ర వర్షాధారపు పంట అయినప్పటికీ, బెట్ట సమయంలో / వేసవి సాగులో 2–3 తేలికపాటి తడులు ఇవ్వాలి, పంట పిలకలు వేసే దశలో (విత్తిన 30–35 రోజుల తరువాత) గింజ గట్టిపడే దశలో (విత్తిన 55–60 రోజులలో) నీటి తడి ఇచ్చినప్పుడు అధిక దిగుబడులు సాధించవచ్చు.

**సస్యరక్షణ :** కాండం తొలుచు పురుగు : ఈ పురుగు కాండాన్ని తొలచటం వలన మొక్కలు సరిగా ఎదగక చనిపోతాయి. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరానికి 8 కిలోలు చొప్పున నీటి తడి ముందు వేసినచో మంచి ఫలితం ఉంటుంది. లేదా థయోడికార్బ్ 1 గ్రా. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ఆర్మీ వార్మ్ :** దీని లద్దె పురుగులు మొక్కలు పెరిగే దశలో ఆకులను, వెన్నులను కొరికి తినివేస్తాయి. దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి. 0.4 గ్రా. లేదా స్పైనోసాడ్ 45% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా సైనిటోరమ్ 11.7% ఎస్.సి. 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**తుప్పు తెగులు :** ఈ తెగులు ఒక రకమైన శిలీంధ్రం వలన కలుగుతుంది. ఆకుల రెండు వైపులా గోధుమ రంగు కలిగిన చిన్న, చిన్న ఉబ్బెత్తు మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు ఆకుతొడిమ మరియు కాండం మీద కూడా ఏర్పడతాయి. ఈ మచ్చలు ఎక్కువైన ఎడల ఆకులు ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 2.5 గ్రా. మాంకోజెట్ కలిపి పైరు పై తెగులు కనిపించిన వెంటనే పిచికారి చేయాలి.

**అగ్గి తెగులు :** ఎదిగిన మొక్కల ఆకులపై నూలు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి, ఇవి ఆకులు అంతటా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. కంకి కాడపై మచ్చలు ఏర్పడినప్పుడు కాడ విరిగి, కంకిలో తాలు గింజలు ఏర్పడతాయి. దీని నివారణకు కాప్టాన్ లేక థైరామ్ (3 గ్రా./ కిలో విత్తనాలకు) కలిపి విత్తనశుద్ధి చేయాలి లీటరు. నీటికి కార్బెండిజమ్ 1 గ్రా. లేదా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా./లీటరు లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

**వెర్రికంకి తెగులు :** తేమతో కూడిన వాతావరణంలో ఆకుల అడుగువైపున బూజులాంటి శిలీంధ్రం పెరుగుదల కనిపిస్తుంది. అట్టి ఆకులు ఎండి పీలికలుగా కనిపిస్తాయి. మొవ్వులోని ఆకులు సరిగా విచ్చుకోవు. మొక్క నుండి బయటకు వచ్చిన కంకులు గింజల ప్రదేశంలో ఆకుపచ్చని ఆకుల మాదిరిగా మారి కనిపిస్తాయి. దీని నివారణకు 3 గ్రా. థైరామ్ లేదా 3 గ్రా. కాప్టాన్ లేదా 3 గ్రా. మెటలాక్సిల్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మెటలాక్సిల్ 1 గ్రా. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలి.

**పంట కోత, నూర్పిడి మరియు నిల్వ చేయటం :** పంట కోతకు వచ్చినప్పుడు కంకులలోని గింజ క్రింది భాగమును గమనించినట్లయితే ఒక చిన్న చుక్క కనిపిస్తుంది. మొక్కలలోని అధిక భాగం ఆకులు పసుపు వర్ణంలోకి మారి ఎండిపోయినట్లు కనిపిస్తుంది. కంకులను కోసి వేసిన ఒక వారం తర్వాత ఎండు మొక్కలను లేదా కట్టెను కోసి కుప్ప వేసుకొని పశుగ్రాసంగా వాడుకోవచ్చు. పంట కోసిన తర్వాత కొర్ర కంకులను 4–5 రోజులు ఆరబెట్టి గింజలను కంకుల నుంచి నూర్పిడి చేసే యంత్రం ద్వారా లేదా కర్రలతో కొట్టి గాని లేదా పశువులు/ ట్రాక్టరు నడపడం ద్వారా గాని గింజలను వేరే చేస్తారు. తర్వాత తూర్పార పట్టి గింజలను, పొట్టు, దుమ్ము, మట్టి వంటివి లేకుండా శుభ్రపరచాలి. ఈవిధంగా వచ్చిన ధాన్యం దీర్ఘకాలికంగా (6 నెలలు పైగా) నిల్వ చేసుకోవాలంటే గింజలోని తేమను 13–14 శాతం వచ్చే వరకు ఎండబెట్టిన తర్వాత గోనె సంచులలో నిల్వ చేసుకోవాలి.

# వర్షాభావ పరిస్థితుల్లో వివిధ పంటల్లో చేపట్టవలసిన మెల్కైన యాజమాన్య పద్ధతులు.!



తెలంగాణలో ఆగస్టులో దాదాపుగా అన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతంలో 50 శాతం పైగా లోటు వర్షపాతం నమోదయ్యింది. కావున ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బెట్ట, పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడడం వల్ల వివిధ పంటల్లో చీడ పీడలు మరియు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది అదే విధంగా పూత, కాత దశలో ఉన్న పత్తి, మొక్కజొన్న మరియు శాఖీయ పెరుగుదశలో ఉన్న ఇతర వ్యవసాయ పంటల దిగుబడులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతులు కొన్ని మెళకువలు పాటించాలి.

**రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :** మంచి దిగుబడులు రావడానికి పూత మరియు కాత దశలు కీలకం కావున పూత దశలో ఉన్న ప్రత్తి మరియు మొక్కజొన్నపంటలకి నీటి వసతి ఉన్న రైతులు నీటిని పొదుపుగా వాడుకుంటూ బిందు సేద్య పద్ధతిలోగాని, తుంపర సేద్య పద్ధతిలోగాని నీటి తడులు ఇవ్వాలి.. సాధారణ పద్ధతిలో కాలువల ద్వారా నీటి తడులు ఇచ్చే రైతులు చాలు విడిచి చాళ్ళలో నీటి తడులు ఇచ్చినట్లయితే కొంతవరకు నీటిని పొదుపు చేయడంతో పాటు అధిక విస్తీర్ణంలో పంటకి నీటి తడులు ఇవ్వడానికి అవకాశం కలుగుతుంది.. మొక్కజొన్న పంట నీటి ఎద్దడిని తట్టుకోదు కావున నీటి వసతి లేని రైతులు పంట దెబ్బతినకుండా పంటపై పైపాటుగా లీటరు నీటికి 10.0 శాతం డైఅమ్మోనియం ఫాస్ఫేట్‌ని 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో ముఖ్యంగా పత్తి పంటలో రసంపీల్చు పురుగులైన తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక ఉధృతి అధికమయ్యే అవకాశం ఉంటుంది. కావున రైతులు ఉధృతిని బట్టి లీటరు నీటికి 0.2 శాతం ఎసిటామిప్రిడ్ లేదా 2.0 శాతం పిప్రోనిల్ లేదా 0.3 శాతం ఫ్లోనికామైడ్ వంటి మందులని మార్చి, మార్చి 10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో కాత దశలో ఉన్న పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఆశించడం వల్ల గుడ్డి పూలు ఏర్పడడం, కాయను ఆశిస్తే పత్తి నాణ్యత తగ్గే అవకాశం ఉంది కావున రైతులు పురుగు నష్ట పరిమితి దాటిన వెంటనే 5% వేప గింజల కాషాయం లేదా లీటరు నీటికి 5.0 శాతం వేపనూనెను (1500 పిపియం) పిచికారి చేయాలి. తరువాత పైపాటుగా లీటరు నీటికి 2.0 శాతం క్వినాల్ ఫాస్ లేదా 2.0 శాతం ప్రొఫెనోపాస్ లేదా 1.5 శాతం థయోడికార్బ్ లేదా 0.4 శాతం ఇమామెక్టిన్ బెంజోయెట్ మందుని పిచికారి చేయాలి.. బెట్ట వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో పచ్చదోమ మరియు ఆకుముడుత ఆశించే అవకాశం ఉంది కావున పచ్చదోమ నివారణకి లీటరు నీటికి 0.4 శాతం డైఫ్యూరాన్ లేదా 1.6 శాతం బ్యూప్రోజిన్ మందును మరియు ఆకుముడుత నివారణకి లీటరు నీటికి 2.0 శాతం కార్టాప్ హైడ్రాక్లోరైడ్ మందుని పిచికారి చేయాలి..

# చేపలపెంపకానికి అనువైన జాతులు, వాటి యొక్క ప్రాముఖ్యత







ఇరు తెలుగురాష్ట్రాల్లోని గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజికాభివృద్ధికి "సమగ్ర వ్యవసాయ సాగు పద్ధతి" ప్రాముఖ్యమైనదిగా భావించింది ప్రభుత్వం. దీనికి మత్స్యరంగాభివృద్ధి యొక్క పాత్ర ఎంతగానో దోహదపడుతుంది. ప్రస్తుతం మన రాష్ట్రంలో సుమారు ఐదులక్షల హెక్టార్ల పైబడివున్న నీటి విస్తీర్ణం మనదేశంలో అత్యధిక నీటి వనరులన్న రాష్ట్రాలలో తెలంగాణారాష్ట్రం ప్రస్తుతము మూడవస్థానంలో ఉన్నప్పటికీ ఆశించినంత ఉత్పత్తిని సాధించలేకపోతున్నాము.ప్రపంచ దేశాలలో మానవ ఆహార పోషక విలువల కొరతను అధిగమించడానికి అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న రంగం మత్స్యరంగం కావున మనప్రభుత్వం ఈ మత్స్యరంగాన్ని గుర్తించి దశ మరియు దిశను నిర్దేశించి, ఉపాధి కల్పనతోపాటు, అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి అందించి తనదైన పాత్ర రాష్ట్ర స్థూలఉత్పత్తిలో పోషిస్తూ ఉన్న నీటివనరుల ద్వారా అధిక మొత్తంలో ఉత్పత్తి సాధిస్తూ, ప్రస్తుతం ఎనిమిదవస్థానం నుండి ముందంజ వేసే దిశగా చైతన్య పరచడమే లక్ష్యసాధనగా కృషి చేయడమనేది శుభపరిణామం.

మన రాష్ట్ర మత్స్య ఉత్పత్తి మొదటిగా నదులు, రిజర్వాయర్లుల వలన అయితే రెండోది చెరువులు, కుంటలు, ట్యాంక్‌ల మీద ఆధారపడుతుంది. ముఖ్యంగా చిన్నకారు, సన్నకారు రైతులను సంఘటిత పరచి, మత్స్యకారులను, ఆక్వా రైతులను చైతన్యపరచి, మత్స్యరంగానికి అవసరమైన చెరువు నిర్మాణము. చేప పిల్లలు, నీటి యజమాన్యం, చేపల మేత, ఆరోగ్య పరిరక్షణ, మార్కెటింగ్ సదుపాయాలతో పాటు ఋణ సౌకర్యం, సంక్షేమ పథకాలు మరియు మౌలిక వసతులు కల్పించి అంతర్జాతీయ ప్రమాణాలతో సాగుచేసే ఇతర రాష్ట్రాలు, దేశాలకు దీటుగా మన రైతులను సాగులోను మరియు మార్కెటింగ్లోను సమాయాత్తపరచి అధిక లబ్ది చేకూరే విధంగా ఈ చిన్న ప్రయత్నం చేయడమైనది.

**చేపల సాగులో కార్ప్ చేపలు- సాగు పద్ధతులు :**

ప్రస్తుతం మంచినీటి చెరువులలో కట్ల, రోహు మరియు మ్రిగాల వంటి దేశీయ చేపలు, బంగారు తీగ, అమూర్ కార్ప్, గడ్డి చేప, వెండి చేప వంటి విదేశీ జాతి తెల్ల చేపలు పెంపకానికి అనువైన రకాలు. వీటి యొక్క పెరుగుదల ఎక్కువగా ఉండి రైతులకు మంచి ఆదాయాన్ని సమకూర్చుతాయి. ఇవేకాకుండా మార్పు, పంగాసియస్ వంటి క్యాట్ ఫిష్ రకాలు తిలాపియా మరియు మాంసాహార చేప అయినటువంటి కొరమీను కూడా మంచినీటిలో పెంచడానికి అనువైన రకాలు, చేపలే కాకుండా రొయ్య జాతులైనటువంటి స్యాంపి, వెనామి మరియు టైగర్ రొయ్యలను కూడా మంచినీటి చెరువులలో పెంచవచ్చు

**ముఖ్యమైన చేపల రకాలు :**

ఎ) బొచ్చె (లేబియో కట్ల): ఈ చేప నీటి పై భాగములో తిరుగాడుతూ సహజ ఆహారాన్ని మరియు అనుబంధ ఆహారాన్ని కూడా తీసుకుని 1 సంవత్సరకాలంలో, చెరువులలో 1 కిలో నుండి 2 కిలోల బరువు వరకు పెరుగుతాయి.

బి) రోహు / శీలావతి (లేబియో రోహిటా) : ఈ చేపలు నీటి మధ్యభాగంలో ఈదుతూ సహజ మరియు అనుబంధ ఆహారాన్ని తీసుకొని మొదటి సంవత్సరకాలంలో 750 గ్రా., రెండవ సంవత్సరకాలంలో 2 కిలోల వరకు బరువు పెరుగుతాయి.

సి) మ్రిగాల / మోసు (సిర్రానస్ మ్రిగాల) : ఈ చేపలు చెరువు అడుగు భాగాన తిరుగుతూ అక్కడున్నటువంటి సేంద్రియ వ్యర్థ పదార్థాలను ఆహారంగా తీసుకుంటూ చెరువులలో రెండు సంవత్సరకాలంలో 3 కిలోల బరువు వరకు పెరుగుతాయి.

డి) బంగారు తీగ (సిప్రినస్ కార్పియో) : బంగారు తీగ చేపలు 6 %--% 8 నెలల వరకు నీరు నిలువ ఉండు చిన్న నీటిపారుదల చెరువుల్లో పెంచుటకు అనుకూలంగా ఉంటాయి. 6 నెలల్లో ఇవి 1 కిలో బరువు పెరుగుతాయి.

ఇ) వెండి చేప చందున : ఈ చేపలు నీటి పైభాగంలో ఈదుతూ అచ్చట లభ్యమగు సహజ ఆహారాన్ని తీసుకుంటాయి. ఇవి సంవత్సరకాలంలో 2 కేజీల వరకు పెరుగుతాయి.

ఎఫ్) గడ్డి చేప గ్రాస్ కట్టు : ఈ చేపలు చెరువులోని గడ్డిని, కలుపు మొక్కలను ఆహారంగా తీసుకొని చెరువుగట్ల వెంబడి మరియు చెరువులోని కలుపుమొక్కలను నియంత్రిస్తాయి. ఒక సంవత్సరకాలంలో 2-3 కిలోల బరువును కలిగి ఉంటాయి.

**చేపల పెంపకం పద్ధతులు :**

ఎ) సాంప్రదాయ పద్ధతి : ఇది చాలా ప్రాచీన పద్ధతి, సహజ సిద్ధముగా నీటి వనరులలో చేరిన చేపలను, కొన్ని నెలలు పెరిగిన తర్వాత, చెరువులో నీరు తగ్గినప్పుడు పట్టుకునే విధానము.

బి) విస్తృత పద్ధతి : సంప్రదాయ పద్ధతి కంటే మెరుగైనది. నీటి వనరులలో చేప పిల్లలను వదిలి. తర్వాత సంవత్సరాంతంలో నీరు తగ్గినప్పుడు చేపలను పట్టుకుంటారు.

సి) పాక్షిక సాంద్రత పద్ధతి : విస్తృత పద్ధతి కంటే మెరుగైనది. తక్కువ మోతాదులో ఎరువులు, కృత్రిమ ఆహారం ఇచ్చి చేపల దిగుబడిని పెంచవచ్చును. హెక్టారుకు 2,500-3,500 చేప పిల్లలను వదలవచ్చు. చేపల ఉత్పత్తిని దాదాపు రెట్టింపు లేదా 3 రెట్లు పెంచే అవకాశం కలదు. ఈపద్ధతిలో 2-4 టన్నుల వరకు దిగుబడి సాధించవచ్చు. దాదాపు అన్ని చెరువులు, కుంటలు, చిన్న రిజర్వాయర్లను ఈ పద్ధతి కిందికి తేవచ్చును. సహజ నీటి వనరుల్లో ఈ పద్ధతిలో చేపలు పెంచినప్పుడు నీటి యాజమాన్యంపై రైతులకు ఎలాంటి అదుపు ఉండదు.

డి) సాంద్రత పద్ధతి : ప్రత్యేకంగా నిర్మించిన చెరువుల్లో ఈ పద్ధతిలో చేపలు పెంచుతారు. దీనిలో ఎక్కువ సంఖ్యలో చేప పిల్లలను వదిలి అధిక మొత్తంలో ఎరువులు, కృత్రిమ ఆహారము వినియోగిస్తారు. దాదాపు ఒక ఎకరానికి 5,000-8,000 వరకు చేపపిల్లలను వదలవచ్చును. ఈ పద్ధతిలో నీటి యాజమాన్యం, ఆహార యాజమాన్యం పూర్తిగా రైతు ఆధీనంలో ఉంటుంది. క్రమ పద్ధతిలో చెరువు యొక్క భౌతిక, రసాయనిక స్థితి, చేపల పెరుగుదల మరియు ఆరోగ్యం వంటి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి హెక్టారునకు 5-9 టన్నుల వరకు దిగుబడిని సాధించవచ్చు. చేపల పెంపకంలో ఉపయోగించే చేప రకాల సంఖ్య, విధానాన్ని అనుసరించి ఈ క్రిందిరకాలైనటువంటి చేపల పెంపకం చేపట్టవచ్చును.

మోనో కల్చర్ : ఈ పద్ధతిలో ఒకే రకం చేపలను పెంచుతారు. సాధారణంగా మాంసాహారులైన చేపలు. ఈ విధానంలో పెంచబడతాయి. అంతేగాక తిలాపియ, రొయ్యలు మొదలైన వాటిలో ప్రత్యేకించి ఆడ, మగ జాతులను విడిగా పెంచే విధానం కూడా అమల్లో ఉంది.

పాలీకల్చర్ : ఈ విధానంలో చేపలతోపాటు మంచినీటి రొయ్యల వంటి ఇతర జాతులను కలిపి పెంచుతారు. దీని వలన అదనపు ఆదాయం పొందే వీలుంది. ఆహారంలో సాధారణంగా ఇచ్చే తవుడు, వేరుశనగ చెక్కతో పాటు రొయ్యలకు అదనంగా నత్తగుల్లల మాంసం, ఫిష్ మీల్ లేదా పెల్లెట్ మేతను ఆహారంగా ఇస్తారు.

మిశ్రమ జాతి చేపల పెంపకం : ఆహారం, స్థలం కోసం పోటీపడని అనేక చేప రకాలను ఈ విధానంలో పెంచుతారు. ఈ పద్ధతిలో చెరువులోని అన్ని స్థాయిల్లో గల ఆహారం పూర్తిగా వినియోగం అవుతుంది. చేపలు వదిలే ముందు చెరువు తయారీకి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చెరువును ఎండ బెట్టాలి. తగు మోతాదులో సున్నం, సేంద్రియ ఎరువులు వాడాలి. కృత్రిమ ఆహారం 2-5% వరకు ఇవ్వవచ్చు. పెంపక విధానాలను అనుసరించి చేప పిల్లలను వదలవచ్చు. ఈ పద్ధతిలో 3, 4 లేదా 6 రకాల వరకు దేశీయ, విదేశీయ రకాల చేపలను కలిపి పెంచవచ్చును. దిగుబడి 5-7 టన్నులు వస్తుంది.

సమగ్ర పద్ధతి : ఈ పద్ధతిలో చేపల పెంపకం, ఇతర వ్యవసాయాధార ఉపాధులతో కలిపి దీని వలన పెట్టుబడులు తగ్గడమే కాక, సహజ వనరులను సమర్ధవంతంగా వినియోగించవచ్చు. రైతులు తమకు ఉన్న వనరుల నుండి అదనంగా ఆదాయం పొందుటకు ఈ పద్ధతి అనువైనది. ఈ పద్ధతి ద్వారా ఈ క్రింది పెంపకాలను చేపట్టవచ్చును.

1. వరి - చేపల పెంపకం
2. కోళ్ళు, బాతులు - చేపల పెంపకం
3. పశువులు (డైరీ) - చేపల పెంపకం
4. ఉద్యానవన - చేపల పెంపకం (లేదా) కాయకూరలు - చేపల పెంపకం

**వేసవిలో చేపల చెరువుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు.!**

మంచినీటి రొయ్యల పెంపకం : మంచినీటి రొయ్యల పెంపకమునకు 'మాక్రోబ్రేకియం రోజన్బర్గ్' అనువైన రకము. దీనినే స్కాంపి అని అంటారు. ఇది వేగముగా పెరిగి, ప్రతికూల పరిస్థితులను తట్టుకొనే శక్తిని కలిగి అన్ని మంచి నీటి వనరుల్లో పెంచుటకు అనుకూలమైన రకము. మంచినీటి రొయ్యల పెంపకము 1990 సంవత్సరములో మనదేశము లోను, 1994 సంవత్సరములో మన తెలుగు రాష్ట్రములలో మొదలైనది. 1994 సంవత్సరములో వచ్చిన తుఫాను, వరదలకు టైగర్రొయ్యలకు వైరస్వ్యాధి సోకటంతో రైతులందరు మంచినీటి రొయ్యలపెంపకంపై దృష్టి సారించడంతో దేశములోనే ఆంధ్రరాష్ట్రము మొదటి స్థానంలో నిలిచినది.

**పెంపకము:**

**స్టాకింగ్ :** పోస్టు లార్వాలను చల్లని వాతావరణములో స్టాకు చేయవలెను. పోస్టు లార్వాలను రవాణా చేయు డబ్బాల నీరు మరియు నర్సరీలలో నీటి యొక్క ఉష్ణోగ్రత మరియు పి.హెచ్. ముందుగా పరిశీలించి వాటి యొక్క వ్యత్యాసము ఎక్కువగా ఉంటే ఉష్ణోగ్రత మరియు పి. హెచ్.లకు నెమ్మదిగా అలవాటు (అక్లిమటైజేషన్) చేయాలి. స్టాకింగ్ సాంద్రత 25-50 పి.యల్./ఒక చ.మీ. వరకు చేయవచ్చును.

అనుబంధ ఆహారము : పోస్ట్ లార్వాకు నర్సరీలలో సహజసిద్ధమైన ఆహారము లభిస్తుంది. అయిన అనుబంధ ఆహారము (క్రంబుల్స్) రొయ్య పిల్లల శరీర బరువుకు సమాన పరిమాణములో మొదటివారము రోజులు, రోజుకు రెండు పర్యాయములు చొప్పున, తర్వాత శరీర బరువుకు 10 శాతము తగ్గకుండా మేత ఇవ్వాలి.

కొర్రమీను చేపల పెంపకము : మంచినీటిలో పెంచదగిన చేప జాతులలో తెల్ల చేపలైన బొచ్చే, శీలావతి, మోసు, బంగారుతీగ, గడ్డిచేప, వెండిచేప వంటి జాతులే కాకుండా, నల్లచేపలైన కొర్రమెను పెంపకానికి అనువైన రకము. కొర్రమీను జాతి చేపలను "మర్రేల్స్" అని అంటారు. ఇవి మాంసాహార చేపలు. వీటి యొక్క తల, పాముతలనుపోలి ఉంటుంది. కనుక వీటిని "స్నేక్హెడ్ఫిష్" అని కూడా అంటారు.

కొర్రమీనులో నాలుగు జాతులున్నాయి. వీ టిలో చన్నా మరులియస్, చన్నా స్ట్రయేటస్ పెం పకానికి అనువైన రకాలు.

ఈ జాతిచేపలలో అనుబంధ శ్వాసవయవాలు ఉండటం వలన ఇవి నీటి బయట కూడా తేమగా ఉంచి నట్లైతే గాలిని పీల్చుకొని కొద్దిరోజుల వరకు బ్రతికి ఉండగలవు. అందువలన వీటిని "గాలిపీల్చేచేపలు" అని కూడా అందురు. ఈ ప్రత్యేక లక్షణము వలన వీటిని బ్రతికుండంగానే మార్కెటు చేయవచ్చును. వీటియొక్క మాంసం రుచిగా ఉండటమే కాకుండా ముళ్ళు చాలా తక్కువగా ఉంటాయి.

కనుక వినియోగదారులు అమితంగా ఈస్టపడతారు. ఈ చేపలను 8 నుండి 10 నెలలు పెంచినట్లైతే, ఇవి సుమారు 750 గ్రాముల వరకు పెరిగి, హెక్టారుకు 3 నుండి 4 టన్నుల ఉత్పత్తి సాదించవచ్చును. చెరువు నీటిని తగ్గించి కొరమీను చేపలను లాగుడువలలు, తేలుడువలలు, విసురుడువలలు మరియు చేతితో పట్టుకోవచ్చును. వీటిధరకే.జి .కిరూ .400/-లవరకు ఉంటుంది.

పంగస్ చేపలపెంపకం: ఇది విదేశీ జాతికి చెందిన చేప. ఆక్వారైతులు మంచినీటిలో మరియు కేజ్లో "ఫంగస్" చేపల పెంపకముపై ఆసక్తి చూపుతున్నారు. అయితే పంగస్చేపల పెంపకము చేపట్టే రైతాంగానికి భారత ప్రభుత్వము కొన్నిమార్గదర్శకాలను జారీ చేసింది. సదరు మార్గదర్శకాలను ఆక్వారైతాంగం తుచ తప్పకుండా పాటించవలసి యున్నది.ఫంగస్ చేపలపెంపకయాజమాన్యం: ఏకజాతి సంవర్ధనము (మోనోకల్చర్) మరియు బహుళజాతి సంవర్ధనము (పాలికల్చర్) ద్వారా పెంపకము చేపట్టవచ్చు. అయితే ఏకజాతి సంవర్ధనము ద్వారా మనరాష్ట్రంలో ఆక్వారైతాంగం అధిక పంట దిగుబడి సాధించడం జరుగుతుంది. పంగస్చేపలపెంపకములో అనుసరణీయమైన యాజమాన్యపద్ధతులు గురించి పరిశీలిద్దాం.

తిలాపియా చేపల పెంపకము : ఈ మధ్య కాలములో భారతప్రభుత్వము "నైలు తిలాపియా" పెంపకానికి కూడా అనుమతి ఇవ్వడం జరిగినది. "తిలాపియా" ఆఫ్రికా దేశపు చేప, దీని శాస్త్రీయ నామము "ఒరియోక్రోమిస్నిలోటికస్" (నైల్తిలాపియా) ఇది ప్రపంచవ్యాప్తంగా ఆహారపు చేపగా గుర్తింపు పొందిన "అందరి చేప" (ఎవ్రిబడీస్ఫిష్), అన్నివర్గాల వారికి అందుబాటులో ఉండటం వలన దీనిని "ఆక్వాటిక్చికెన్"గా పరిగణిస్తారు.

నైలుతిలాపియా ఉష్ణమండల దేశాలలో బాగా పెరుగుతుంది. దీనిని పంజరాలు (కేజెస్), చెరువులు, ట్యాంకులలో సాగు చేయవచ్చు. ఇది సర్వభక్షకి, ప్లాంక్టాను, చిన్నచిన్న నీటి పురుగులు, క్రుళ్ళిన పదార్థాలను ఆహారముగా తీసుకుంటుంది. వీటిలో మగ చేపలు, ఆడచేపల కంటే వేగముగా పెరుగుతాయి. కనుక ఏకలింగ చేపలను (మగచేపలను) పెంచడము ద్వారా అధికోత్పత్తిని సాధించవచ్చును. ఆడ, మగచేపలను కలిపి పెంపకము చేపట్టినట్లయితే ఆడచేపలు పరిపక్వతకు వచ్చి గ్రుడ్లను విడుదల చేస్తాయి. పెరుగుదల తక్కువగా ఉంటుంది. కనుక రెండిరటిని కలిపి పెంపకము సాగించకూడదు.

పెంపక విధానము : తిలాపియా సాగు చేపట్టదలచిన రైతులు తప్పకుండా మత్స్యశాఖ వారికి దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకొనవలెను. తిలాపియా చేపలను చెరువులనుండి బయట సహజ నీటివనరులలోనికి ప్రవేశించకుండా, వరదల బారిన పడకుండా కట్టుదిట్టముగా పెంపకము సాగించాలి. కేవలం మగచేపలను లేదా వంధ్యత్వము గావించబడిన చేపల పెంపకము మాత్రమే చేపట్టవలెను. ఇటువంటి తిలాపియా చేపపిల్లలను, ప్రభుత్వము వారి అనుమతి పొందబడిన హేచరీలు, నర్సరీల నుండి మాత్రమే పొంది, పెంపకము చేపట్టవలెను. పెంపకపు చెరువు విస్తీర్ణము ఒక ఎకరంలో 5 (ఐదు) వేల చేపపిల్లలను వేసుకొని సాగుచేయవచ్చును.

జీవ పరిరక్షణ : తిలాపియా విదేశీ జాతి చేప. ఈ చేపలను మన సహజ నీటి వనరుల లోనికి ప్రవేశింపకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలి. చెరువుచుట్టూ కంచె, పక్షుల బెడద లేకుండా వలఏర్పాటు, చెరువు చుట్టూ ఎత్తైన గట్లు, మురుగు నీటిని శుద్ధిచేసి వదలడం వంటి జీవపరిరక్షణ చర్యలు చేపట్టవలెను.

**రూప్చందు చేపల పెంపకము :**

మంచినీటిలో పెంచదగిన చేపజాతులలో తెల్ల చేపలైన కార్ప్తో పాటు రూపిందూడా పెంపకానికి అనువైన రకము, రూప్చంద్జాతిచేపలను 'పాకు' అని అంటారు. ఇవి శాకాహార మరియు మాంసాహార రకపు చేపలు. వీటి యొక్క స్వభావము సర్వభక్షకం (అమ్నివోరస్). సర్వసాధారణంగా రూప్చందు, పాకు, రెడ్బెల్లీ, రెడ్పాంపేట్ అని పిలుస్తారు. శాస్త్రీయనామం పైరక్టబ్రాకియో పోమస్. ఇది దక్షిణ అమెరికాలోని అమెజాన్ మరి యు ఒరినీకో నదులలో మొదటగా గుర్తించబడినది. ఈ చేపలుక నిపించడానికి ఫిరాణ చేపల పోలికలు ఉన్నప్పటికీ ఇది ఫిరాణ చేప మాత్రం కాదు. ఈ చేప ప్రత్యేక లక్షణము తీసుకున్న ఆహారాన్నికండరాల ద్వారా ప్రోటీన్గా మార్చుకుంటుంది. నీటి మధ్యస్థ భాగంలో నివసిస్తుంది.

పెంపకం : రూప్చంద్చేపలనుచిన్న నీటికుంటలు, కాలువలు, జలాశయాలు, ఆక్సిజన్తక్కువ ఉన్న మరియు లోతు తక్కువ ఉన్న నీటివనరులలో పెంచవచ్చును. వీటి పిల్లలు ఎక్కువగా మే-సెప్టెంబరు మధ్య దొరుకుతాయి. ఇవి సుమారు 2 %--% 4సెం.మీ. పొడవు ఉంటాయి. ఈ చేప హెక్టారుకు 6 వేల నుండి 10 వేల వరకు వేసి పెంచుకోవచ్చును. రూప్చంద్సాగులో అనుబంధ ఆహారంగా పెల్లెట్మేతను కూడా ఆహారంగా వాడవచ్చును. మేతను చెరువు అంత వెదజల్లడం లేదా సంచులలో ఉంచి చెరువులో అక్కడక్కడ ఉంచడం లేదా చెరువు నాలుగుమూలలో మేతవేసి అలవాటు చేయడం వంటి పద్ధతుల ద్వారా మేతను ఇవ్వవచ్చును. సాగులో ప్రతి 2 నెలలకు కొంత నీటి మార్పిడి అవసరము. కార్పు చేపల మాదిరిగానే వీటితో కూడా నీటిగుణాల యాజమాన్యత చేసినచో సరిపోతుంది. ఈ చేపలను 8%--%10 నెలలు పెంచినట్లయితే, ఇవి సుమారు 850-1000 గ్రాముల వరకు పెరిగి, హెక్టారుకు 5 నుండి 6 టన్నుల ఉత్పత్తి సాధించవచ్చును. చెరువు నీటిని తగ్గించి రూప్చంద్చేపలను లాగుడు వలలు, విసురు వలలు మరియు చేతితో పట్టుకోవచ్చును.

**పొడవు బంగారుతీగ (అమూర్ కామన్ కార్ప్) పెంపకం :**

మంచినీటిలో పెంచదగిన చేప జాతులలో తెల్ల చేపలైన కార్ప్తోపాటు అమూర్ కార్ప్ కూడా పెంపకానికి అనువైన రకము, ఈ జాతి చేపలను "పొడుగు బంగారు తీగ చేప" అని అంటారు. వీటి యొక్క స్వభావము సర్వభక్షకం (అమ్నివోరస్). సర్వసాధారణంగా దీని అమూర్ కామన్ కార్ప్/ అమూర్ కార్ప్ అనిపిలుస్తారు. శాస్త్రీయనామం సీప్రినస్ కార్పియో హేమటోప్టేరస్. ఇది చైనా దేశంలోని అమూర్ నదిలోమొదటగా గుర్తించబడినది. మొదటగా ఈ చేపను ఏసియన్ కార్ప్ సెంటర్ వారు దీనిని డెవలప్ చేసి ప్రపంచానికి అందించారు.

మొట్టమొదటగా మనదేశంలో 2010 సంవత్సరంలో అమూర్ కార్ప్ చేపలను మేఘాలయలో హంగేరీ దేశం నుండి ప్రవేశపెట్టారు. ఈ చేపలురెండు జతల మీసాలను కలిగి ఉంటాయి.అమూర్ కార్ప్ చేపల పెంపకంలో ఉన్న ప్రయోజనాలను

పరిశీలిస్తే : వేగంగా పెరుగును (27% పేరుదలలో వేగం మాములు బంగారుతీగ కంటే) ఆలస్యంగా పక్వత చెంది మాములు బంగారు తీగవలే ఆహారపు అలవాటు కలిగి ఉండి కృత్రిమ ఆహారం కూడా తింటుంది. వ్యాధి నిరధక శక్తి ఎక్కువ మరియు మాములు బంగారుతీగ వలే శరీరం పొట్టగా ఉండక పొడవుగా ఉంటుంది

పెంపకం : ఈ రకపు చేపలను సర్వసాధారణంగా పాలి కల్చర్/ మోనో కల్చర్ చేపలపెంపకంలో వాడుకొని రైతులు మంచి లాభాలను పొందవచ్చును.

# తోటకూర సాగు -యాజమాన్య పద్ధతులు

తెలంగాణలో సుమారుగా 12173 హెక్టార్లలో ఆకు కూర పంటలు సాగవుతున్నాయి. సాలీన 1,21,730 టన్నుల దిగుబడి భిస్తున్నది. భారతీయ భోజనంలో ఏ ప్రాంతం వారైనా అత్యధిక పోషక విలువలు కలిగిన తోటకూరను తప్పని సరిగా వినియోగిస్తారు. సమీకృత పోషకాహారంలో భాగమైన లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు లభిస్తాయి. రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో విస్తారంగా తోటకూరను సాగుచేస్తారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని గోదావరి నదికి ఇరువైపులా సుమారు 13 మండలాల్లోని అనేక హెక్టార్లలో ఆకు కూరలు ముఖ్యంగా తోటకూర సాగవుతుంది. ఆదిలాబాద్ జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలు, కోస్తా జిల్లాల్లోని సముద్రతీరపు గరువు నేలల్లో రుచికరమైన తోటకూర భిస్తుంది.

వాతావరణం :వివిధ శీతోష్ణస్థితుల్లో పెంచడానికి అనువైనది. నీటి అవసరం పరిమితంగా ఉంటుంది. శీతాకాంలో మాత్రం 150 సెల్సియస్ ఉష్ణోగ్రత లోపు పెరుగుద సరిగా ఉండదు.

నేలలు :ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం పిహెచ్ 6 0 -7 0 మధ్య ఉన్న నేలలు సాగుకు అనుకూలం. బంక మట్టి నేలలు, ఇసుక నేలలు పనికి రావు. వర్షాకాంలో జూన్ నుండి డిసెంబరు వరకు, వేసవికాలంలో జనవరి నుండి మే వరకు సాగు చేసుకోవచ్చు.

రకాలు :సాధారణంగా కోస్తా జిల్లాలో తీర ప్రాంతంలో పండిరచే తోటకూర బాగా ఎత్తుగా ఎదిగి కాండంను కూడా కూరకు వినియోగించుకోవచ్చు. తోటకూర కాడలుగా పేరొందిన ఈ రకం ఇక్కడ విస్తారంగా సాగు చేస్తారు. ఆకుతోపాటు ఎత్తుగా ఎదిగిన కాడను వివిధ రకాలుగా మేళవించి వంటలు చేస్తారు. ఇక సాంప్రదాయకంగా దొరికే చిలకతోటకూర, కొయ్యతోటకూర ఒక సందర్భంలో ఎక్కడపడితే అక్కడ దొరుకుతుంది. వాణిజ్య పద్ధతిలో సాగుచేయడానికి అనేక హైబ్రీడ్ రకాలను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.

ఆర్ఎన్ఏ 1 :ఈ రకంలో ఆకులు మరియు కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. దీనిలో విటమిన్ ఎ.సి లు అధికంగా ఉండడమే కాకుండా కాండం కూడా పీచు లేకుండా మృదువుగా ఉండి రుచికరంగా ఉంటుంది. నెల రోజుల్లో ఒక ఎకరాకు 6.7 టన్నుల దిగుబడిని ఇస్తుంది. మొదటికోత విత్తిన 15 -20 రోజులకు వస్తుంది. కోసిన తరువాత శాఖలు బాగా విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్ మరియు వేసవికాంలో పండించేందుకు అనువైనది.

కో 01- 02 :కో 01లో ఆకు మరియు కాండం లావుగా ఉండి ఎకరానికి 3 నుండి 5 టన్నుల దిగుబడిని 25 రోజుల్లో ఇస్తుంది. ఆకు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా నల్లగా ఉంటాయి. ఆకులు కోలగా ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం కూడా కూరకు పనికి వస్తుంది. ఎకరాకు 4.5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది.

పూసాచోటి చౌలై : మొక్కలు పొట్టిగా, ఆకు చిన్నవిగా ఉంటాయి. కోత రకం.

పూసాబడి చౌలై : మొక్కలు పొడవుగా, కాండం లావుగా లేతగా ఉండి, ఆకు పెద్దవిగా ఉంటాయి.

సిరికూర : మొక్కలు పొట్టిగా, ఆకు చిన్నవిగా ఉంటాయి. కాండం కూడా కూరకు పనికి వస్తుంది. ఎకరానికి 4 %--% 5 టన్నుల దిగుబడి వస్తుంది.

నేల తయారీ :నాలు గైదు సార్లు దుక్కి దున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువు ఎరువును వేయాలి. మడులను బాగా చదును చేసుకోవాలి.

విత్తనాలు వేసే విధానం :2ఐ1.5 మీటర్ల మడులో పలచగా విత్తుకోవాలి. ఎకరాకు 800 గ్రా. విత్తనం అవసరమవుతుంది. విత్తనంతో పాటు 10 రెట్లు సన్నటి ఇసుకను కలిపి వేయాలి. నారుమడిలో పోసుకుని 20ఐ20 సెం.మీ దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే ఎకరాకు ఒక కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే రెండు కిలోలు కావాలి.

నీటి యాజమాన్యం :భూమిలోని తేమను బట్టి 7-10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 -6 రోజుకు ఒక తడిని ఇవ్వాలి. కోస్తా జిల్లాలో నీరు భూమి ఉపరితలం పైననే తక్కువ లోతులో లభించడంతో నీటిని బుడ్లు (మట్టి కుండల)తో వెదజల్లుతారు. ఈ తరహా నీటి యాజమాన్యం వల్ల మొక్క మొలచిన నాటినుండి పంట కోతకు వచ్చే వరకు మొక్క ఏపుగా ఎదుగుతుంది.

దిగుబడి :తోటకూర రెండు రకాలుగా సాగు చేస్తారు. అవి 1. కోతరకం, 2. వేళ్ళతో సహా పీకే రకం. కోత రకాల్లో విత్తిన 25 రోజులకు మొదటిసారిగా కోసుకోవచ్చు. తరువాత 7 లేక 15 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజుల వరకు 4.5 టన్ను దిగుబడి తీసుకోవచ్చు. మొక్కను వేర్లతో సహా పీకి కట్టకట్టే రకాల్లో మూడు టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

అంతర పంటగా :గరువు నేలల్లో వేసే వరి పంటలో తోటకూరను వరుస మధ్యలోనూ, గట్లపైన వేస్తారు. అదేవిధంగా వేరుశెనగ పైరులో కూడా అంతర పంటగా సాగు చేస్తారు. పెరటిదొడ్లో రసాయన ఎరువులు లేకుండా తోటకూరను విత్తుకొని, పశువుల ఎరువు, సేంద్రియ ఎరువు, బయోఉత్పత్తుల సహాయంతో ఇంటికి కావలసిన ఆరోగ్యకరమైన, రుచికరమైన తోటకూరను పండిరచుకోవచ్చు.

సస్యరక్షణ : తోటకూరకు ప్రధానంగా రెండు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. అవి..

తెల్ల మచ్చ తెగులు , 2. ఆకు తినే గొంగళి పురుగు

తెల్ల మచ్చ తెగులు :ఆకు అడుగుభాగానతెల్లటి బుడిపెలు వంటివి ఏర్పడతాయి. ఆకు పై భాగాన లేత పసుపురంగు మచ్చలు ఏర్పడి పండుబారి



పోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3 గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకు అడుగు భాగం తడిచేలా చూడాలి. ఆకును తినే గొంగళి పురుగు, చిన్న, పెద్దవి ఆకును తినివేసి చిల్లులు చేస్తాయి. అందువల్ల మార్కెట్‌లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. చేసిన తరువాత కనీసం 10 రోజుల తరువాత ఆకును కోసుకోవాలి.

ఆకు తినే గొంగళి పురుగు :చిన్న, పెద్ద పురుగు, ఆకును కొరికి వేయడం వల్ల ఆకు పనికి రాకుండా పోవడమేకాక మార్కెట్లో సరైన రేటు రాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తరువాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకు కోయాలి.

సత్యమేవ జయతే


## ఎడిటోరియల్

# వెల్‌డన్ మోడీ

%పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడికి 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ దాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్థాన్, పిఒకెలోని తొమ్మిది ఉగ్రస్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత విరుచుకుపడింది. 100 కు పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల స్థావరాలపై మెరుపుదాడులు చేయడంపై పహల్గాం బాధితులే కాదు, యావత్ భారత దేశం హర్షం వ్యక్తం చేస్తోంది. దాయాది శత్రువును ఏమార్చి, అత్యంత పకడ్బందీగా దాడులు చేయడంలో ప్రధాని మోడీ వ్యూహం కీలకంగా పనిచేసింది. మోడీ వ్యూహాన్ని ఎవరూ ముఖ్యంగా పాకిస్థాన్ అంచనా వేయలేకపోయింది. దాడులు ప్రారంభమయ్యే క్షణం వరకూ మోడీ ఎక్కడా తన హావభావాలు వ్యక్తం చేయలేదు. ఎంతో ప్రశాంతతతో గంభీరంగానే వ్యవహరించారు.అంతవరకు అన్ని కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా దాడులు చేయించి పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేయించారు. బాలాకోట్ దాడులకు ముందుకూడా మోడీ ఈ విధంగానే ప్రశాంతంగా వ్యవహరించారు. పాక్ దృష్టి మరల్చి పెద్ద పులిలా పంజా విసిరి దెబ్బకొట్టడంలో ప్రధాని మోడీ మరోసారి పైచేయి సాధించారు. ఏమరపాటుగా పాకిస్థాన్ ఉన్నవేళ అదను చూసి పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పుల్వామా ఉగ్రదాడికి ప్రతీకారంగా 2019 ఫిబ్రవరి 26న బాలాకోట్‌పై భారత్ దాడులు చేసింది. ఆ దాడికి 48 గంటల ముందు ప్రధాని మోడీ ఎప్పటిలాగానే ఎంతో ప్రశాంతంగా తన పనుల్లో నిమగ్నమయ్యారు.ఈసారి కూడా మంగళవారం రాత్రి ఎబిపి నెట్‌వర్క్ నిర్వహించిన 'ఇండియా ఎట్ 2047' సదస్సులో మోడీ మాట్లాడుతూ సింధు జలాలు మన దేశానివే అని, ఇకనుంచి వాటిని దేశం దాటనివ్వబోమని స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాల కోసమే వాటిని వినియోగిస్తామని స్పష్టం చేశారు. దాదాపు 30 నిమిషాల పాటు సాగిన ప్రసంగంలో, ప్రధాని మోడీ ముఖంలో ఎక్కడా ఆపరేషన్ సిందూర్ ఛాయలు కనిపించకపోవడం విశేషం. దేశవ్యాప్తంగా బుధవారం నాడు మాక్ డ్రిల్స్‌కు పిలుపు ఇవ్వడం యుద్ధ సన్నద్ధతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారనే సంకేతాలు వచ్చాయి తప్ప మెరుపుదాడుల ఆలోచనలు దాయాది పాకిస్థాన్ ఊహకు రాలేదు. ఈ నిశ్శబ్ద నిశీధి సమయ వ్యూహాన్ని నెరవేర్చడంలో మోడీ చాతుర్యత ప్రశంసలను పొందుతోంది. భారత్ గతంలో జరిపిన మెరుపుదాడుల కంటే ఇప్పుడు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ పూర్తిగా భిన్నమైంది. 2016లో ఉరి సంఘటన తరువాత నిర్వహించిన మెరుపుదాడులు, 2019లో బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్స్ సహా గతంలో ఎన్నడూ ఇటువంటి దాడులు చేపట్టలేదు.సాంకేతికపరంగా ఈ ఆపరేషన్ అత్యంత బలమైనది. ఎంతో ఖర్చుతో కూడుకున్నది. అంతేకాదు ఉగ్రవాదం విషయంలో గతంలో అనుసరించిన వైఖరి పూర్తిగా మారిపోయిందనే బలమైన సంకేతం పాక్‌కు వెళ్లింది. ఉగ్రవాద మూలాలను పెకలించడంలో భారత్ ఎలాంటి వ్యూహమైనా రూపొందించి లక్షాన్ని సాధించగలదన్న వాస్తవాన్ని పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల నెట్‌వర్క్‌కు హెచ్చరించినట్టయింది. ఆపరేషన్ సిందూర్‌పై పహల్గాం బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. మన కుమార్తె సిందూరమే ఆపరేషన్ సిందూర్ అని గర్వంగా చెప్పుకుంటున్నారు. ఆపరేషన్ ప్లాన్ అమలు చేసిన మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నారు. పది రోజుల్లోనే భారత్ ఈ విధంగా ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తుందని, పహల్గాం దాడిలో అమరులైన వారికి ఈ విధంగా ఆత్మశాంతి అందజేస్తుందని ఊహించలేకపోయామని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దేశమంతా ఆపరేషన్ సిందూర్‌కు జేజేలు పలుకుతూ పార్టీలకు, మతాలకు అతీతంగా సంబరాలు జరుపుకుంటున్నారు.

# మరో సామాజిక విప్లవం



చరిత్ర అన్ని వేళలా ఒకేలా ఉండదు, కాలమాన పరిస్థితులకు తగ్గట్లు మారుతూ ఉంటుంది. కారల్ మార్క్ చెప్పినట్లు చరిత్ర అంటే వర్గ పోరాటమే. 19వ శతాబ్దంలో సాంఘిక సంస్కరణ ఉద్యమం, 20 శతాబ్దంలో జాతీయ స్వాతంత్ర్య పోరాటం, ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు, ప్రస్తుతం 21వ శతాబ్దంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సరియైన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ జనగణనలో కులగణనకై ఉద్యమం. ఇలా ఆయా కాలాల్లో ఆయా ఉద్యమాలు సమాజంపై ప్రభావాన్ని చూపుతూ చరిత్రగా నిలిచిపోయాయి. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. 1931 జనాభా లెక్కల నేపథ్యంలో జనగణనలో కులగణన చేయాలనే ప్రతిపాదన 1951 జనాభా లెక్కల సందర్భంగా ముందుకొచ్చినప్పటికీ కేవలం ఎస్‌సి, ఎస్‌టిల జనాభాను మాత్రమే లెక్కించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది.

మొదటి బిసి కమిషన్ కాక కాళేశ్వర్ కమిషన్ సందర్భంగా, రెండవ బిసి కమిషన్ మండల కమిషన్ సందర్భంగా జనగణనలో కులగణన చర్చకు వచ్చింది. అయినా కేంద్రం ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జనగణనలో కులగణన డిమాండ్ మరోసారి ముందుకొచ్చింది. జనగణనలో కులగణనకై డిమాండ్ ఎన్నిసార్లు ముందుకొచ్చినా కేంద్రం మాత్రం జనగణనలో కులగణన వల్ల దేశ ఐక్యత దెబ్బతింటుందని తోసిపుచ్చుతూ వచ్చింది. భాషా ప్రయోక్త రాష్ట్రాల విషయంలో కూడా ఈ రకమైన అభిప్రాయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం ఉన్నప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో భాష ప్రయోక్త రాష్ట్రాలు ఏర్పాటు అయ్యాయి. 70 సంవత్సరాల భాష ప్రయోక్త రాష్ట్రాల చరిత్రలు దేశాన్ని విచ్ఛిన్నం చేయగల అనైక్యత ఎక్కడా సంభవించలేదని చెప్పవచ్చు.అంటే ఒక విషయంపై మనలో చాలా కాలంగా గూడుకట్టుకున్న ఆలోచనలు వాస్తవం కాదని తేలిపోయింది. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ వచ్చినప్పుడల్లా తోసిపుచ్చిన చరిత్ర కాంగ్రె పార్టీదే.అయినప్పటికీ 2011లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, కులగణన చేయడం జనగణనలో కులగణనకు మొదటిమెట్టుగా చెప్పవచ్చు. ఎన్‌డిఎ ప్రభుత్వం జనగణనలో కులగణనను వ్యతిరేకించినప్పటికీ ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం. అయితే ఈ ఘనత మాత్రం దేశవ్యాప్తంగా ఈ వాదాన్ని చర్చకు తెచ్చిన కాంగ్రెస్ పార్టీది, ఆయా రాష్ట్రాల్లో జనగణనలో కులగణనకై డిమాండ్ చేసిన డిఎంకె, ఎస్‌పి, ఆర్‌జెడి లాంటి ప్రాంతీయ పార్టీలది. కులగణన చేయడమే కాదు, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానిదే. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కులగణనకు డిమాండ్ చేయడం, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కులగణనకు వాగ్దానం చేయడం, రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించడం, బిసి సంఘాల ఒత్తిడి నేపథ్యంలో కులగణన జరగడం, విద్య, ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుకై శాసనసభ చట్టం చేస్తూ కేంద్రానికి పంపడం చకచగా జరిగిపోయాయి.42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం బిసి సంఘాలు ఢిల్లీలో 'జంతర్ మంతర్' వద్ద డిమాండ్ చేయడంతో కులగణనపై కేంద్రం ఆలోచనలో మార్పు వచ్చిండోచ్చు. కర్ణాటక, తెలంగాణ తోపాటు బీహార్ లాంటి రాష్ట్రాలు కులగణన పూర్తి చేయడం దేశంలో చాలా రాష్ట్రాల్లో కులగణనకై డిమాండ్లు వినిపించడంతో ఒక్కసారిగా కేంద్రం పునరాలోచనలోపడి ఉండవచ్చు. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో చివరి ఉపన్యాసంలో మాట్లాడిన మాటలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ప్రభావాన్ని చూపి ఉండవచ్చు. 'ఒక వ్యక్తికి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా 26 జనవరి 1950 నుంచి మనం రాజకీయ సమానత్వంలోకి అడుగు పెట్టబోతున్నాం. కానీ కొన్ని వందల సంవత్సరాలుగా మన దేశంలో ఉన్న ఆచార, సంప్రదాయాలు మన సమాజంలో సామాజిక, ఆర్థికంగా సమానత్వం సాధించుటకు ప్రతిబంధకాలుగా ఉన్నాయి. రానున్న ప్రభుత్వాలు ఆ ప్రతిబంధకాలను తొలగిస్తూ సామాజిక, ఆర్థిక సమానత్వానికై ప్రయత్నించాలి.సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించనినాడు పీడిత ప్రజలు ఈ రాజ్యాంగ సభ కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామిక వ్యవస్థను కుప్పకూలుస్తారు అని హెచ్చరించారు. ఈ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ వర్గాలైన బిసి ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సామాజిక, ఆర్థిక రంగాల్లో సమానత్వం చేకూర లేదనే చెప్పవచ్చు. ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా రాజకీయ సమానత్వం ఉన్నట్లు కనబడిన, ఆర్థిక అసమానతలు, ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోలేని పరిస్థితుల వల్ల అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం గల రాజకీయ సమానత్వం ఇప్పటికీ సాధ్యం కాలేదు. దీనికి తోడు రాత్రికి రాత్రి ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చిన కేంద్రంపై దేశవ్యాప్తంగా బిసిలందరూ అసంతృప్తితో ఉన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ తగ్గడం, రానున్న బీహార్, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో జనగణనలో కులగణననే ప్రధాన ప్రచారాంశంగా ఉండడంతో కేంద్రం ఆలోచన మారి ఉండవచ్చు.సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం సాధించాలంటే దేశవ్యాప్తంగా డిమాండ్‌గా వస్తున్న జనగణనలో కులగణన ఒక్కడే పరిష్కార మార్గంగా కేంద్రం భావించి ఉండవచ్చు. జనగణనలో కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతించాల్సిందే. అయితే ఇల్లు అలుకగానే పండుగా కాదన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంబడి సంబరపడిపోకూడదు. రానున్న జనగణనలో కులగణనకై కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న మార్గదర్శకాలను బిసి సమాజం నిశితంగా గమనించాలి. జనగణనలో కులగణన చేస్తే సరిపోదు. కులగణన రిపోర్టు కనుగుణంగా మండల కమిషన్ సూచించిన 40 సిఫారసులను అమలు చేయాలి. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో సమానత్వం సాధించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే జనగణనలో కులగణన చేపట్టినదానికి సార్థకత చేకూరుతుంది. రాజ్యాంగ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించబడుతుంది.

# ఇంకెన్నాళ్లు.. కౌలు రైతుల కన్నీళ్లు

మానవ మనుగడకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా పరిగణించే మనం, ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసే రైతును మాత్రం ఆర్థికంగా ఆదుకోలేకపోతున్నాం. సమస్యలకు కారణాలు ఏవైనా బలిపశువు మాత్రం రైతే. ప్రముఖ తెలుగు దినపత్రికల కథనాల ప్రకారం గత కొన్ని నెలల్లో తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. అందులోను యువ కౌలు రైతుల ఆత్మహత్యలు చేసుకోవడం గమనిస్తున్నాం. ఒక వైపు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు యువత వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకోవాలని సూచిస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం మరింత బాధాకరం. తగినంత వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల గ్రామీణ యువత ఇలాంటి సంఘటనలు చాలా ప్రభావితం చేస్తాయి.రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం అప్పుల భారం. ప్రభుత్వ అధికారికా లెక్కలైన 77వ జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్‌ఎస్‌ఎస్‌ఒ)-వ్యవసాయ గృహాల పరిస్థితి అంచనా -2018- 19 ప్రకారం దేశంలోని 50.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల భారాన్ని మోస్తున్నాయి. అదే విధంగా, మన రాష్ట్రంలో 91.7 శాతం రైతు కుటుంబాలు అప్పులు బారినపడ్డాయి. ఇలా అప్పుల భారాన్ని తట్టుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందులోను కౌలు రైతులు సాధారణ రైతుల కంటే అధికంగా నష్టపోతున్నారు. దేశవ్యాప్తంగా సుమారుగా 22.804 మిలియన్ల వ్యవసాయ కుటుంబాలు అనగా మొత్తం సాగు కుటుంబాలలో 17.3% శాతం వ్యవసాయ కుటుంబాలు 13% వ్యవసాయ ప్రాంతాన్ని కౌలు రైతులు సాగుచేస్తున్నారు.

తెలంగాణ వ్యవసాయ గణన-2021- 22 ప్రకారం రాష్ట్రంలో 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం భూకమతాల సంఖ్య 70.60 లక్షలు కాగా, భూమిని లీజుకు తీసుకున్న కుటుంబాల శాతం: 12.7 (2018-19). అందులో సుమారుగా 90.1 శాతం కౌలు రైతులు నేరుగా స్థిరమైన డబ్బు చెల్లించి సాగు చేయడం ద్వారా పంటలో నష్టం వస్తే అప్పుతోపాటు వడ్డీ చెల్లించలేక అప్పుల బారినపడుతున్నాడు. ఈ నేపథ్యంలో కౌలు రైతును ఆదుకోవడం ప్రభుత్వాల నైతిక బాధ్యత. ఆర్థిక నిచ్చెనలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తి కూడా సంతోషంగా ఉన్నప్పుడు మాత్రమే దేశ శ్రేయస్సు స్థిరంగా ఉంటుంది. కౌలు రైతుల సమస్యలు అనేక సంవత్సరాల నుండి కొనసాగుతున్నా ప్రభుత్వాలు కౌలు రైతులను ఆదుకోవడంలో విఫలమవుతున్నాయి. అందుకు ప్రభుత్వాలు అనేక కారణాలు చెప్తున్నా ప్రధానంగా సరైన రీతిలో భూరికార్డులు లేవని, భూయజమానులు వీలునామా ఇవ్వడంలో ముందుకు రావడం లేదని, క్షేత్రస్థాయిలో కౌలు రైతులను గుర్తించడంలో సమస్యలు ఉన్నాయని, కౌలు రైతులు స్థిరంగా ఒకే భూమిపై సాగును చేయటం లేదని వారు సాగు నిరంతరం మారుతుందని ప్రభుత్వాలు పేర్కొంటున్నాయి.అయితే ఒక సమస్యను పరిష్కారాన్ని సహృదయంతో ముందుకు సాగితే సమస్యలు ఏదో ఒకరోజు పరిష్కారం దొరుకుతుంది. అందులోను నేటి సాంకేతిక యుగంలో పైన పేర్కొన్న కారణాలన్నీ అధునాతన సాంకేతిక విధానాలు ద్వారా పాలనాపరమైన, చట్టపరమైన అడ్డంకులను సవరించడం వల్ల ఎదుర్కోవచ్చు.స్వాతంత్ర్యం తర్వాత దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు రూపొందించిన భూమి లీజు చట్టాలు రైతులను భూస్వామ్య విధాన దోపిడీ నుండి రక్షించటానికి రూపొందించబడ్డాయి. అందుకనుగుణంగా పలు రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ భూమి లీజుపై చట్టబద్ధంగా నిషేధించాయి లేదా ఆంక్షలు విధించాయి. కానీ గడిచిన కొన్ని దశాబ్దాల కాలంలో చిన్న, సన్నకారు రైతుల ఆర్థిక పరిస్థితుల మార్పువల్ల వాటి ఔచిత్యాన్ని కోల్పోయాయి.

అయితే, ప్రస్తుత దేశ కౌలు రైతుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చూస్తే కౌలు వ్యవసాయం అనేది ఒక ఆర్థిక అవసరం, ఇంతకు ముందు అనుకున్నట్లుగా భూస్వామ్య విధానానికి చిహ్నం కాదు. వ్యవసాయం అన్నది భూస్వాములకు, కాడెద్దులు లేదా ఎకరం భూమి ఉన్నా వారికే పరిమితం కాకూడదు. నేటి ఆధునిక వ్యవసాయ విధానంలో యాంత్రీకరణ పెరగడం వల్ల వ్యవసాయం చేసే వారి పరిధి పెరిగింది. సామాన్య వ్యవసాయ కూలి తన శారీరక వ్యవసాయ సామర్థ్యం వల్ల తనకు సెంటు భూమి లేకున్నా కౌలుకు భూమిని తీసుకుని వ్యసాయాన్ని చేయడానికి ముందుకొస్తున్నాడు. అయితే, భూమి లీజుపై చట్టపరమైన ఆంక్షలు విధించడం వల్ల సాగు సామర్థ్యాన్ని అనేక విధాలుగా ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.అందులో ప్రధానంగా భూమి లీజుపై చట్టబద్ధమైన నిషేధం లేదా పరిమితులు వల్ల దేశంలోని చాలా రాష్ట్రాలలో దాచిన లేదా రహస్య కౌలుకు సాగుకు దారితీశాయి. అదే విధంగా కౌలు రైతులకు సంస్థాగత క్రెడిట్, బీమా, ఇతర ప్రభుత్వ సేవలకు దూరమవుతున్నారు. దానివల్ల రోజువారీ వ్యవసాయ పనులకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నవి. అంతేకాకుండ, చాలా మంది భూయజమానులు తమ భూములను బీడుగా ఉంచడానికి ఇష్టపడుతున్నారు ఎందుకంటే తమ భూములను లీజుకు ఇస్తే భూమి హక్కును కోల్పోతారనే భయం ఉంది. ఈ నేపథ్యంలో, వివిధ రాష్ట్రాలలో ఉన్న వ్యవసాయ కౌలు చట్టాలను సమీక్షించి వేగవంతమైన గ్రామీణ పరివర్తన కోసం భూమి లీజును చట్టబద్ధం చేసి సరళీకరించాల్సిన అవసరం ఉంది. చట్టబద్ధమైన అధికారిక కౌలు వ్యవసాయం దోపిడీకి దారితీస్తుందనేది ఇకపై నిజం కాదు.వాస్తవానికి కౌలు రైతుల బేరసారాల శక్తి కాలక్రమేణా గణనీయంగా మెరుగుపడడంతోపాటు గ్రామీణ ప్రజలకు నియమాలు, చట్టాలపై అవగాహన పెరిగి ప్రజాస్వామ్య ప్రక్రియల ద్వారా రాజకీయంగా మరింత శక్తివంతులుగా మారారు. అందువల్ల, ప్రస్తుతం ఉన్న భూమి లీజును చట్టబద్ధం చేయడం వలన కౌలుదారులకు కాలపరిమితి భద్రతను అందిస్తుంది. భూమి లీజుకు చట్టబద్ధత చేయడం వల్ల కౌలుదారు రైతులకు సంస్థాగత రుణాలు, బీమా, వివిధ రకాల ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారు. దానితో సాగుకు ఎలాంటి ఆర్థికపరమైన అవరోధాలు లేకుండా పంటల ఉత్పత్తి మెరుగుపడుతుంది. భూమిలేని పేదల వ్యవసాయ సామర్థ్యం, సమానత్వాన్ని మెరుగుపరచడం కోసం 2016లో నీతిఆయోగ్ వ్యవసాయ భూమి లీజింగ్‌పై నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి దేశంలోని వివిధ రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోగల వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం రూపొందించింది. నమూనా చట్టంలో లీజు ఒప్పందం వివరాలు, నిబంధనలు, షరతులు స్పష్టంగా పొందుపర్చి కౌలు రైతులను ప్రభుత్వ అందించే అన్ని రకాల సేవలకు అర్హులుగా చేసే విధంగా రూపొందించింది.

అంతేకాకుండా, భూయజమానికి భద్రత కల్పిస్తూ కౌలు రైతు భూమిపై ఎటువంటి హక్కును పొందదు, దీర్ఘకాలం కౌలుకు తీసుకున్న వారసత్వంగా భూమి హక్కును పొందలేరని స్పష్టంగా పొందుపర్చడమే కాకుండా ఎలాంటి సమయంలోనైనా లీజును ముందుగా హెచ్చరించి రద్దు చేయవచ్చుని, ఒకవేళ వివాదాలు ఏర్పడినచో ఎలా పరిష్కరించాలో కూడా నమూనా చట్టంలో పొందుపర్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ భూ లైసెన్స్ పొందిన సాగుదారుల చట్టం -2011ను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 క్రింద తెలంగాణ భూ లైసెన్స్ పొందిన సాగుదారుల చట్టం, 2011 గా స్వీకరించి కొనసాగుతున్నది. ఈ చట్టంలో లైసెన్స్ పొందిన భూమి సాగుదారు అంటే ఎవరు, రుణ అర్హత కార్డు జారీ చేసి ప్రభుత్వ ఆర్థిక సంస్థలు పంట రుణాన్ని మంజూరు చేయవచ్చు అన్న మౌలిక అంశాలను పొందుపర్చినప్పటికీ చాలా అంశాలను స్పష్టంగా నిర్వచించబడలేదు లేదా ప్రస్తావించబడలేదు. ఈ తరుణంలో ప్రస్తుతం ఉన్న చట్టాన్ని నేటి మన రాష్ట్ర సాగు పరిస్థితులకు అనుగుణంగా నీతిఆయోగ్ వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం ప్రకారం చాలా అంశాలను సవరించాలి.మన దేశంలో వ్యవసాయ భూముల రికార్డులను డిజిటలీకరణం చేయడానికి కేంద్ర ప్రభుత్వ కేబినెట్ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌ను ఆమోదించింది. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ద్వారా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మించనుంది. అందులో అగ్రిస్టాక్ ద్వారా రైతుల పట్టిక, జియో రెఫరెన్సుతో కూడిన గ్రామా చిత్రాన్ని, పంటల విత్తిన పట్టిక రూపొందించి ప్రతి రైతుకు ఒక గుర్తింపు కార్డును ఇవ్వనున్నారు. కేబినెట్ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌కు అనుగుణంగా మన రాష్ట్రంలో గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ భూములను డిజిటలీకరణం చేయడానికి పూనుకున్నాయి. దీని ద్వారా రైతులకు ఉపయోగపడే అనేక రకాల సేవలను అందించడం సులువడంతో పాటు కౌలు రైతులు యజమానులు, ప్రభుత్వాల మధ్య కౌలుకు సంబంధిత సేవలు అందించడంలో సహాయపడవచ్చు.కౌలు రైతులను ఆదుకోవడంలో భూయజమాన్యులు కీలక పాత్ర పోషించనున్నారు. భూయజమానులు తమ భూములను కాపాడుకుంటూ కౌలు రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను అందించడంలో అన్ని విధాలా సహకరించినట్లైతే కష్టపడి పండించే కౌలు రైతును ఆదుకొని వారి సంక్షేమంలో సహాయపడినవాళ్లవుతారు.

# మన సాయం మరచి.. పాకిస్తాన్‌కు మద్దతిచ్చిన అజర్‌బైజాన్, టర్కీదేశాలను బహిష్కరించాలని భారతీయులు పిలుపు..

పహల్గామ్ దాడి తరవాత పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత దేశం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్తాన్ తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని దాదాపు 9 ఉగ్రవాద సంస్థలపై నేరుగా గురిచూసి దాడి చేసింది. భారతదేశం ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన తర్వాత.. భారత దేశం వైపు ప్రపంచ దేశాలు ఉండగా... దయాది దేశం పాకిస్తాన్‌కు మద్దతుగా టర్కీ, అజర్‌బైజాన్ దేశాలు సపోర్ట్ గా నిలిచాయి. ఈ రెండు దేశాలు వేర్వేరు ప్రకటనలు జారీ చేశాయి. దీంతో మేలు మరచిపోయిన టర్కీతో పాటు అజర్‌బైజాన్ దేశాలను బాయ్ కట్ చేయమంటూ భారతీయులు స్వచ్ఛందంగా పిలుపునిస్తున్నారు.%ఏప్రిల్ 22 వ తేదీ జమ్మూ కశ్మీర్ లో పహల్గామ్ లో ఉగ్రవాదులు నర మేథం చేశారు. అమాయకులైన పర్యాటకులను మతం అడిగి హిందువులు అని తెలుసుకున్న తర్వత అతి దారుణంగా చంపేశారు. ఈ దారుణ ఘటనపై దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా నిరసన వ్యక్తం అయింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులపై చర్యలు తప్పవని బహిరంగంగా ప్రధాని మోడీ ప్రపంచానికి చాటి చెప్పారు. చెప్పిన విధంగానే భారత వాయుసేన పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లో ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. ఏకకాలంలో తొమ్మిది చోట ఉగ్ర స్థావరాలపై దాడి చేసింది. భారత్ తీసుకున్న చర్యలపై ప్రపంచం వ్యాప్తంగా సపోర్ట్ లభించగా%శా% భారత్ చేపట్టిన ఆపరేషన్‌ను ఖండిస్తూ టర్కీ, అజర్‌బైజాన్ వంటి దేశాలు పాకిస్తాన్ కు సపోర్ట్ గా నిలిచాయి. తాజాగా అజర్‌బైజాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ" పాకిస్తాన్ ప్రజలకు సంఘీభావం " తెలియజేస్తుందని ఒక ప్రకటన చేసింది.

"భారత, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తత మరింత పెరగడంపై తమ దేశం ఆందోళనను వ్యక్తం చేస్తోంది" అని అజర్‌బైజాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అంతేకాదు పాకిస్తాన్ పై జరిగిన సైనిక దాడులను ఖండిస్తున్నామని వెల్లడించింది. అంతేకాదు ఈ దాడిలో అనేక పాకిస్తాన్ మంది పౌరులు మరణించారు, గాయపడ్డారని.. ప్రజలకు సంఘీభావంగా తాము ఉంటామని చెప్పింది. అమాయక బాధితుల కుటుంబాలకు తాము సంతాపం తెలియజేస్తున్నామని %శా% క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.

అజర్‌బైజాన్ ప్రభుత్వం పాక్ కి సంఘీభావం చెప్పడంతో భారతీయులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. అనేక మంది అజర్‌బైజాన్‌పై విరుచుకుపడుతున్నారు. గత కొన్ని ఏళ్లుగా భారతీయులు ఎక్కువగా వెళు_న్న దేశాల్లో అజర్‌బైజాన్ ఒకటి. దీంతో ఇప్పుడు భారతీయ పర్యాటకులు ఆ దేశాన్ని బహిష్కరించాలని పిలుపునిస్తున్నారు. ఈ సెలవుల్లో ఈ దేశంలో పర్యటించాలని ఆలోచిస్తుంటే ఆ ఆలోచన విరమించుకోండి అంటూ సోషల్ మీడియా వేదికాగా కోరుతున్నారు.

దయచేసి ఇకపై బాకుని సందర్శించ వద్దు. 2024 లో అజర్‌బైజాన్‌కి వెళ్ళే భారతీయ పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే ఇప్పుడు భారతీయ పర్యాటకులు తమ శక్తిని దేశ భక్తిని చూపించండి!" అని మరొకరు పిలుపునిచ్చారు. ఏ దేశభక్తి గల భారతీయుడైనా తన డబ్బును అజర్‌బైజాన్, టర్కీ దేశాల బాగు కోసం ఖర్చు చేయడానికి ఎటువంటి కారణం కనిపించడం లేదని చెబుతూనే.. ఈ దేశాలకు బదులుగా ఈ దేశాల ప్రాంతీయ ప్రత్యర్థులైన అర్మేనియా, గ్రీస్ దేశాలను సందర్శించడానికి ఎంపిక





చేసుకోండి అని చెబుతున్నారు."భారతదేశం, పాకిస్తాన్‌లకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిలో టర్కీ పాకిస్తాన్ కు సపోర్ట్ గా నిలవడంపై భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టర్కీ భూకంపంలో చిక్కుకుని విల్లాడుతున్నప్పుడు భారత్ చేసిన సాయం మరచింది.. కనుక గోవాలో టర్కిష్ పౌరులకు ఎటువంటి వసతి సేవలను అందించకూడదని తాము నిర్ణయించుకున్నామని గోవా విల్లాస్ యాజమాన్యం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మేము మా దేశం కోసం బలంగా ,దృఢంగా నిలబడతాము" అని పేర్కొంది.బుధవారం తెల్లవారుజామున, భారత సాయుధ దళాలు పాకిస్తాన్ మరియు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు చేశాయి. వీటిలో జైష్-ఎ-మొహమ్మద్ బలమైన బహవల్పూర్ , లష్కరే-ఎ-తోయిబా స్థావరం మురిద్కే ఉన్నాయి.

# పాకిస్థాన్ ప్రధాని షాబాజ్ షరీఫ్ షాక్.. ఫోన్ చేసి తిట్టిన అమెరికా!

భారతదేశం - పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, అమెరికా.. పాకిస్తాన్‌ను గట్టిగా మందలించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్‌కు ఫోన్ చేసి ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. అలాగే భారత్‌తో ఉద్రిక్తతను తగ్గించుకోవాలని సూచించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అమెరికా స్పందన పాకిస్తాన్ కు దౌత్యపరంగా దెబ్బగా పరిగణిస్తున్నారు.

భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న సైనిక ఉద్రిక్తత మధ్య, పాకిస్తాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ కు అమెరికా నుండి బలమైన సందేశం వచ్చింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో నేరుగా ఫోన్‌లో షాబాజ్‌ను మందలించి, ఉగ్రవాదంలో పాకిస్తాన్ పాత్రపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అదే సమయంలో, ఆపరేషన్ సిందూర్ తర్వాత అమెరికా స్పందన పాకిస్తాన్‌కు మరో దౌత్యపరమైన ఎదురుదెబ్బ.అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. భారతదేశంతో ఉద్రిక్తతలను తగ్గించడానికి పాకిస్తాన్ తీవ్రమైన ప్రయత్నాలు చేయాల్సి ఉంటుందని నిర్మొహమాటంగా చెప్పారు. ప్రధానమంత్రి మోదీని కలవడం ద్వారా పరస్పర సంభాషణను ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఆసియాలో యుద్ధ పరిస్థితి తలెత్తాలని అమెరికా కోరుకోవడం లేదని, కానీ ఉగ్రవాద అంశంపై ఎటువంటి దయ చూపబోమని రూబియో స్పష్టం చేశారు.అదే సమయంలో, రూబియో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు ఫోన్ చేశారు. అలాగే జైశంకర్ తో మాట్లాడి పహల్గామ్ ఉగ్రవాద దాడిపై అమెరికా ఆయనకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. భారతదేశం ఆత్మరక్షణ హక్కును సమర్థిస్తూ, ఉగ్రవాదంపై పోరాటంలో అమెరికా భారతదేశంతో దృఢంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఉగ్రవాదంపై భారతదేశం తీసుకున్న సైనిక చర్యను వాషింగ్టన్ సమర్థించుకుంటుందని అమెరికా వైఖరి స్పష్టం చేస్తోంది.ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై భారతదేశం సర్జికల్ స్ట్రైక్ చేసిన తర్వాత మొత్తం ప్రాంతంలో ఉద్రిక్తత స్థాయి పెరిగింది. జమ్మూ, పఠాన్‌కోట్‌లపై పాకిస్తాన్ క్షిపణి, డ్రోన్ దాడుల ప్రయత్నం విఫలమైన తర్వాత భారతదేశం సరిహద్దు ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించింది. ఇంతలో, అమెరికా నుండి వచ్చిన ఈ మందలింపు పాకిస్తాన్ పై అంతర్జాతీయ ఒత్తిలో భాగంగా కనిపిస్తోంది.

ఇదిలావుంటే అమెరికా ఉపాధ్యక్షులు జెడి వాన్స్ స్పందించారు. ప్రస్తుతం జరుగుతున్న భారత్-పాకిస్తాన్ వివాదం ప్రాథమికంగా మాకు సంబంధించినది కాదు అని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ అన్నారు. ఈ పరిస్థితిపై అమెరికాకు పరిమిత నియంత్రణ మాత్రమే ఉందని అన్నారు. "మనం చేయగలిగేది ఏమిటంటే, ఇద్దరిని సంయమనం పాటించాలని సూచించడమే అన్నారు. కానీ ప్రాథమికంగా అమెరికాకు సంబంధం లేనిదన్నారు. అమెరికా నియంత్రించే సామర్థ్యంతో సంబంధం లేని యుద్ధం మధ్యలో మేము పాల్గొనబోమని వాన్స్ స్పష్టం చేశారు.ఈ సమయంలో భారతీయులను ఆయుధాలు వదులుకోమని అమెరికా చెప్పలేదు. పాకిస్తానీలను ఆయుధాలు వదులుకోమని మేము చెప్పలేం. కాబట్టి, దౌత్య మార్గాల ద్వారా ఈ విషయాన్ని కొనసాగిస్తామన్నారు జేడీ వాన్స్. ఇది విస్తృత ప్రాంతీయ యుద్ధంగా, అణు



సంఘర్షణగా మారకూడదని మా ఆశ. ప్రస్తుతానికి, అది జరగబోదని అనుకుంటున్నామని అమెరికా ఉపాధ్యాక్షులు జేడీ వాన్స్ అన్నారు.అమెరికా నుండి వచ్చిన ఈ కఠినమైన హెచ్చరిక తర్వాత, షాబాజ్ షరీఫ్ కష్టాలు మరింత పెరిగాయి. ఒకవైపు, భారతదేశం ప్రతీకార సైనిక చర్యకు భయపడుతుంటే, మరోవైపు, అమెరికా వంటి సాంప్రదాయ మిత్రదేశాల అసంతృప్తిని వ్యక్తం చేయడంతో పాకిస్థాన్ దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. భద్రతా వైఫల్యాలపై పాకిస్తాన్‌లోని ప్రతిపక్షం ఇప్పటికే షాబాజ్ ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతోంది. అటువంటి పరిస్థితిలో, షాబాజ్ షరీఫ్ భారతదేశంతో ఉద్రిక్తతను తగ్గించడానికి చర్యలు తీసుకుంటారా లేదా పరిస్థితి మరింత దిగజారిపోతుందా అనేది ఇప్పుడు ప్రశ్న..!

# ఒక వైపు ఇండియా, మరో వైపు బలుచిస్తాన్.. పాపం పాకిస్థాన్!

ఒక వైపు ఇండియా, మరో వైపు బలుచిస్తాన్.. పాపం పాకిస్థాన్! వాయించి వదిలిపెడుతున్నారుగా..

భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తరువాత, బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (%దీూా%) పాకిస్తాన్ సైన్యంపై దాడులు చేసింది. బోలాన్, కెచ్ ప్రాంతాల్లో జరిగిన ఈ దాడుల్లో 14 మంది పాకిస్థాన్ సైనికులు మరణించారు. %దీూా% రిమోట్ కంట్రోల్డ్ %×జుణ% లను ఉపయోగించి ఈ దాడులు చేసింది.%ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌ను ఇండియా చావు దెబ్బకొట్టింది. ఊహించని ఈ దాడితో ఇప్పటికే పాకిస్థాన్ కన్నీళ్లు పెట్టుకుంటోంది. ఈ క్రమంలోనే గాయంపై కారు చల్లినట్లు, మూలిగే నక్కపై తాటిగాయ పడ్డట్టు.. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్‌కు పక్కలో బల్లెంలా మారింది. గురువారం బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని బోలాన్, కెచ్ ప్రాంతంలో జరిగిన రెండు వేర్వేరు దాడులకు బలూచ్ లిబరేషన్ ఆర్మీ (%దీూా%) బాధ్యత వహించింది. ఈ దాడిలో 14 మంది పాకిస్తాన్ ఆర్మీ సిబ్బంది మరణించారు. మొదటి దాడిలో బలూచ్ లిబరేషన్ ఆర్మీకి చెందిన స్పెషల్ టాక్టికల్ ఆపరేషన్స్ స్క్వాడ్ (%ుూూ%) బోలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాక్ సైనిక కాన్వాయ్‌పై రిమోట్-కంట్రోల్డ్ ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (%×జుణ%) దాడి చేసింది.శక్తివంతమైన పేలుళ్లలో వాహనంలో ప్రయాణిస్తున్న 12 మంది సైనికులు మరణించారు. వీరిలో స్పెషల్ ఆపరేషన్స్ కమాండర్ తారిఖ్ ఇమ్రాన్, సుబేదార్ ఉమర్ ఫరూక్ ఉన్నారు. ఈ పేలుడులో సైనిక వాహనం పూర్తిగా ధ్వంసమైంది. రెండవ సంఘటనలో బలూచ్ కార్యకర్తలు కెచ్‌లోని కులగ్ టిగ్రాన్ ప్రాంతంలో పాకిస్తాన్ ఆర్మీకి చెందిన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. మధ్యాహ్నం 2:40 గంటలకు రిమోట్ కంట్రోల్డ్ ఇంప్రూవైజ్డ్ పేలుడు పరికరాన్ని పేల్చారు. ఈ దాడిలో ఇద్దరు పాక్ ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.కాగా పాకిస్థాన్‌లోని ఒక ప్రావిన్స్ అయిన బలూచిస్థాన్‌లో కొంతమంది వేర్పాటు వాదులు ఎప్పటి నుంచో బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలని పోరాటం చేస్తున్నారు. కానీ, పాకిస్థాన్ ఎప్పటికప్పుడు వారిని అణచివేస్తూ వస్తోంది. అయితే.. ఇప్పుడు పాకిస్థాన్ ఉగ్రవాదులు పెంచి పోషిస్తూ.. ఇండియాలో దాడులకు పాల్పడుతోంది. ఇటీవలె పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఏకంగా 26 మంది మరణించారు. దీంతో ఈ దాడిని సీరియస్‌గా తీసుకున్న భారత ప్రభుత్వం పాక్‌పై ప్రతీకారం తప్పదంటూ హెచ్చరించి.. తాజాగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్ర స్థావరాలను కుప్పకూల్చింది.ఈ దాడితో పాకిస్థాన్ అతలాకుతలమైంది. పాకిస్థాన్ ఆర్మీ ఫోకస్ మొత్తం ఇండియాపైనే పెట్టింది. ఇక ఇదే సందు అనుకొని.. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైనికులపై దాడులకు పాల్పడుతూ.. పాకిస్థాన్‌ను మరింత ఇబ్బంది పెడుతోంది. ఇలా ఒక వైపు ఇండియా, మరోవైపు బలూచిస్థాన్ దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ఈ దాడుల నుంచి పాక్ రక్షణ పొంది శాంతి కావాలంటే.. ఉగ్రవాదులకు మద్దతు ఇవ్వడం, ఆశ్రయం కల్పించడం మానేయాలి, అలాగే లూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా ప్రకటించాలి.

